# ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు (కడవరి వర్షము) 1 వ అధ్యాయము

E.O.D.H. BOOKLET NO: 4

## ముందుమాట

సహో॥ విలియం మారియన్ బ్రాన్‌హాం గారు, 1963వ సం॥ సెప్టెంబరు మాసం, ఆదివారం, 1వ తారీఖున, ఉదయవేళలో "గురుతు (లేక) ఆనవాలు" అను వర్తమానమును ప్రసంగించిరి. ఈ వర్తమానమే తన మొత్తం పరిచర్య అంతటిలోనూ "ఉన్నతమైన వర్తమానం"గా పేర్కొనిరి. మరియు ఈ వర్తమానం ఆ ఏడు ముద్రలను వెంబడించుటకు అవశ్యముగానున్నది. (నిరాశ (లేక) నిస్పృహ, సెప్టెంబరు 1, 1963, సా॥ -పేరా 9&28).

సహో॥ బ్రానహాం గారు 1965, డిశంబరు, 24న ప్రభువుతోనుండుటకు కొనిపోబడియున్నారు. బైబిలు చూపిస్తున్న ప్రవచనం "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినమునకు" ముందుగా మరలా రావలసిన ప్రవక్త ఏలియాగా, ఈ మనుష్యుడు ప్రపంచవ్యాప్తంగా అనేక లక్షలాది మంది ప్రజలతో నమ్మబడుచున్నాడు. మిగతా లేఖనాలైనటువంటి ప్రకటన 3:14 మరియు ప్రకటన 10:7, ఈయనకు లవొదికయ (ఏడవ) సంఘకాలపు వర్తమానికునిగా మరియు ఏడవ దూతగా ఆయన యొక్క పరిచర్యను గూర్చి వివరించుచున్నవి. ఈయన యొక్క 33 సం॥ల పరిచర్య అనేక వేల స్వస్థతలతోనూ మరియు అద్భుతాలతోనూ, అమెరికా సంయుక్త రాష్ట్రములలోనూ, కెనడా, మెక్సికో, ద॥ ఆఫ్రికా, ఇండియా, ఫిన్లాండ్, జర్మనీ మరియు స్విట్జర్‌లాండ్‌లలో ఉన్నతముగా పేరుగాంచెను. ద॥ ఆఫ్రికాలో జరిగిన ఒకే ఒక ప్రార్ధనా కూడికలో 30,000కు పైగా జనులు వివిధ తెగల నుండి క్రైస్తవ్యంలోనికి మార్చబడిరి.

గురుతు (లేక) ఆనవాలు అనే వర్తమానమును ప్రసంగించుచుండగా సహో॥ బ్రానహాం గారు అనేక విషయములను వ్యక్తపరిచిరి (వివరించిరి): "అది ఘడియ యొక్క వర్తమానమైయున్నది. అది ఈ దినము యొక్క వర్తమానమైయున్నది. అది ఈ కాలం యొక్క వర్తమానముగా వున్నది. యేసుక్రీస్తు నామంలో దీనిని నీవు పొందుకో" (పేరా 37-3).

తదుపరి ఆయన బ్రానం గుడారంలోనున్న వారిని ప్రోత్సాహపరచెను, "మీరు అది తప్పక చేయవలెను, పాస్టర్ నెవిల్ గారికి, ఈ జనులు, ట్రస్టీలు, పెద్దలు, సోదరులు గమనించవలెను. లోకము యొక్క బుద్ధిహీనతనంతటినీ ప్రక్కకు నెట్టి ముందుకు రావలసిన సమయమిది. అన్నీ ప్రక్కకు పెట్టండి. ఇంత వరకూ చాలా చూచాము. మనము నిశ్చయతను పొందియున్నాము. గురుతును తప్పక అన్వయించవలెను. అది లేనియెడల నీవు నశించెదవు. అది లేనిచో నీవు తప్పక నశించెదవు. దానిని నమ్ముచున్నానని చెప్పితే చాలదు. దాని వద్దకు రావలెను. దానిలోనికి రమ్ము. దానిని ఎలా చేయవలసివున్నది? ఒకే ఆత్మ ద్వారా యేసుక్రీస్తు శరీరములోనికి మనమందరమూ బాప్తిస్మము పొందియున్నాము".

సహో॥ బ్రానహాం గారి వర్తమానాన్ని అంగీకరించి, ఆయన యొక్క కూడికలకు హాజరయిన ఒక వ్యక్తి గలరు, ఈయన అంత్యకాల సంఘముపైకి పరిశుద్ధ ప్రజలను ఒక స్థితిలో పెట్టి, శక్తితోనూ, ప్రదర్శనతోనూ సువార్తను అంగీకరించేలా చేస్తుందనే ఆవశ్యకతను గుర్తించాడు. ఈ పరిచర్య రెండవ పెంతుకోస్తు ద్వారా వచ్చి, అది పరిచర్యను సూచనలతోనూ మరియు అద్భుతాలతోనూ క్రమంలో పెట్టడమే కాకుండా యేసుక్రీస్తు యొక్క పునరుత్థాన శక్తి మరియు ఆయన నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్నాడని నిరూపించును. ఈ వ్యక్తే ఉజ్జీవపు మనిషిగా పిలువబడుచున్న **రాబర్ట్ లీ లాంబర్ట్** గారు, ఈయన యొక్క జీవిత చరిత్ర "మలాకీ 4:5-6, వర్తమానం కొరకు మొదటి హతసాక్షి "అను పుస్తకంలో సంగ్రహంగా వ్రాయబడినది. (ఈ పుస్తకం ప్రస్తుతం ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో, బేతేలు (దేవుని గృహం) నుండి లభ్యమగుచున్నది, చిరునామాను ఈ పుస్తకం చివరలో కనుగొనగలరు).

ఈ మనిషిని మేము"బాబ్ "గా పిలుస్తున్నాము, సహో॥ బ్రాన్‌హాం గారు కొలరెడోలో వేటకు వెళ్లినప్పుడు ఆ వేట గుంపులో బాబ్ కూడా ఒకరు, ఆ సమయంలోనే బ్రాన్‌హాం గారు అతి పెద్ద తుఫానును అధికార పూర్వకంగా ఆగుటకు

ఆజ్ఞాపించిరి. సహో॥ బాబ్ గారు (రాబర్ట్ లాంబర్ట్) తెలుసుకొనినది ఏమనగా అట్టి కార్యములు చేయుటకు అది ఒక మానవుని శక్తి మాత్రము కాదు గాని గురుతు లేక ఆనవాలును ప్రదర్శించుటయే. ఈయన మరణ పర్యాంతము వరకు తన యొక్క పరిచర్యలో ఈ గురుతును గురించి మాట్లాడిరి. ఈయన బలిపీఠము మీదకు వచ్చినప్పుడెల్లా గురుతు అనే వర్తమానమును ఇంకొకసారి నిరూపిస్తూ, ప్రతిసారీ మాటలాడసాగిరి.

లాంబర్ట్ అను ఈయన 1959లో పరిచర్య కొరకు పిలువబడిరి. సేవ కొరకు ఈయన యొక్క తర్ఫీదు కాలము విలియం బ్రాన్‌హాం యొక్క బోధనలు వింటూ ఆయన యొక్క వర్తమానములను రోజుకు 12 నుండి 14 గంటలు నోట్సు తీసుకొనుట మాత్రమే కాకుండా తరచూ కొన్ని అసాధారణ సంభాషణలు చేసిరి. ఈయన 1967 మార్చి మాసములో కనెక్టికట్‌లో U.S.Aలో గల చిన్న వర్తమాన సంఘమునకు సంఘకాపరిగా తన యొక్క బాధ్యతలను స్వీకరిస్తూ ఉన్నత స్థాయికి వెళ్లిరి. ఈ సంఘంలో ఈయన ప్రవక్త గారు బోధించునటువంటి పరిశుద్ధ వర్తమానము యొక్క ఆవశ్యకతను బోధించుట ప్రారంభించిరి అయితే ఈయనను వెంబడించే అనేక మందిలో కొద్ది మంది మాత్రమే వాటిని అంటిపెట్టుకొని యుండిరి. మరియు ఈయన క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె యొక్క ఉజ్జీవం, మరియొక కుమ్మరింపు శక్తి, మరియొక పెంతుకోస్తు లేకుండా సంఘము ఎత్తబాటులోనికి వెల్లజాలదని బోధించిరి. ఈయన యొక్క ప్రసంగాలను బైబిలులో ఉన్నటువంటి ఛాయలను మరియు మాదిరిలను, యేసు ప్రసంగించినటువంటి ఉపమానముల ద్వారా మరియు విలియం బ్రాన్‌హాం గారి వర్తమానముల నుండి అనేక వందల వివరణల ( Quotations ) ద్వారా నిరూపించిరి, ఈ ప్రసంగములు "వర్తమానపు" విశ్వాసుల మధ్య ఉన్నటువంటి అనేకమైన భిన్న బోధనలకు ( Heresies ) వ్యతిరేకముగా నిలిచినవి. ఈయన యొక్క కూడికలలోకి ప్రభువు యొక్క సన్నిధి తోడుగా ఉండేది.

సహో॥ బాబ్ గారి సంఘము అతి పెద్దదికానప్పటికీ ఈయన దేవుని యొక్క వాక్యంతో నిలబడుట ప్రజలు నేర్చుకొని వృద్ధి పొందసాగిరి. మరియు వారు టెన్నిస్సీ నుండి కనెక్టికట్‌కూ, న్యూహేంప్‌షైర్‌కూ, ఫ్లోరిడాకు, న్యూయార్క్‌కు, పెన్సిల్వేనియాకు ఆర్కన్‌సాస్‌కు కదిలిపోవుట ప్రారంభించిరి. అభివృద్ధిలో ఉన్నటువంటి ఉజ్జీవం యొక్క రిపోర్టులను పరిశీలించుటకు గాను ఈయన 1970వ సం॥ లో పశ్చిమ దీవుల (WestIndies) లో గల ట్రినిడాడ్‌కు ప్రయాణించిరి. అక్కడ ఉన్న రిపోర్టులను కనుగొని, అధికముగా అభినందించి అనేక మంది వర్తమానములో ఉన్న పరిచారకులను కలుసుకొనిరి. మరియు వెనువెంటనే సహో॥ డాల్టన్ బ్రూస్ గారితో ఒక సంబంధ బాంధవ్యాన్ని ఏర్పర్చిరి, అప్పటికి సహో॥ బ్రూస్ గారు సంఘకాపరి కాదు గాని ఒక యవ్వన పరిచారకుడు అయితే బాబ్ గారు మలాకీ 4:5-6 యొక్క వర్తమానంను అనేక సంఘములకు ప్రసంగించుటచేత బ్రూస్ గారు ప్రభావితమయ్యిరి. తరువాతగా సహో॥ బాబ్ గారు నిజమైన పెంతుకోస్తుతో మరలా రాబోవుచున్నటువంటి పెండ్లి కుమార్తె యొక్క ఉజ్జీవంను గూర్చియు ప్రసంగించిరి (నేటికినీ ప్రసంగించుచున్నారు).

సహో॥ బాబ్ గారు పరిశుద్ధ వర్తమానము విషయంలో ఎన్నడూ విశ్రాంతి తీసుకోలేదు (రాజీపడలేదు) లేక 1973లో ఒక హతసాక్షిగా, బలిగా చనిపోయినంత వరకు కూడా **శక్తితో రాబోవుచున్నటువంటి దేవుని యొక్క కదలికను గూర్చి ప్రసంగించెను.**

1979వ సం॥ గుర్తుగా నిలచినదేమనగా అనేకమంది సంఘసభ్యులు సంఘమును ప్రోత్సహించుటకు మరియు క్షేమాభివృద్ధి కలుగజేయుటకు ట్రినిడాడ్‌ను ప్రతీ సం॥ దర్శించుచు వచ్చుచున్నారు. కనెక్టికట్ సమాజంలో ఉన్న అనేక మంది ప్రజలు ఏడు ముద్రలు విప్పబడుటను గూర్చి-విప్పబడిన పుస్తక జ్ఞాపకార్థ కూటముల (Open Book Memorial Meting) కొరకు ప్రతీ సం॥ మార్చి మాసంలో ట్రినిడాడ్‌ను దర్శించుచున్నారు, ఇదే సమయంలో సహో॥ బ్రానహాం గారు ముద్రల వర్తమానములను ప్రసంగించిరి.

ట్రినిడాడ్‌లో గల బేతేలు (దేవుని గృహము) లో ఆరాధన మరియు ప్రసంగ కూడికలు దేవుని యొక్క నడిపింపుతో జరుగుతూ ఉన్నవి. అనేక మంది యువకులను సంగీతం వాయించేవారిగా, కీర్తనలు పాడేవారిగా, డీకన్‌లుగా మరియు పరిచారకులుగా క్రీస్తు యొక్క సిద్ధాంతమును గూర్చిన సూచనలలో బోధన మరియు తర్ఫీదు నిచ్చుట జరిగినది. కావున వారు ప్రతీ తప్పుకూ, అసత్య సిద్ధాంతానికి, తప్పుడు తర్జుమాకూ, తప్పుడు అభిప్రాయంకూ వ్యతిరేకంగా నిలబడగలరు. మరియు వీరు విలియం బ్రానహాం గారి వర్తమానపు అనుచరుల మధ్య పెరిగిపోయిన భిన్నమైన బోధకు వ్యతిరేకంగా నిలువగలరు.

2000సం॥లో ట్రినిడాడ్‌లో అనేకమంది పరిచారకులు ప్రసంగించిన ప్రసంగముల నుండి ఒక పుస్తకంను తయారుచేయుట జరిగినది, దీనిని అమెరికా సంయుక్త రాష్ట్రములు, కరేబియన్ మరియు సహో॥ బ్రానం గారి వర్తమానంను వెంబడించే పరిచారకులకు ప్రపంచమంతటా పంపించుట జరిగినది. ఈ పుస్తకం పేరు **"నాశనకరమైన భిన్నబోధనల యొక్క బయలుపాటు-అనువాదపు అడ్డుగజాలు"**, ఇది వెనువెంటనే కలవరమును సృష్టించినది. ప్రతిస్పందన చాలా బలము కలిగినదై అభినందించదగినది. ఆఫ్రికాలోను, భారతదేశంలోను మరియు పిలిప్పీన్స్‌లోను ఉన్న అనేక మంది పరిచారకులు ఈ పుస్తకములను ఆహ్వానించటమే గాక వీటిని వారియొక్క సొంత పరిచర్యలో సహకారిగా, చేతి పుస్తకములుగా ఉపయోగించుకొంటున్నారు. 2000వ సం॥ నుండి "మొదటి హతసాక్షి" అను పుస్తకమే కాకుండా మరియొక 19 E.O.D.H పుస్తకములు ప్రచురణమాయెను. ఈ పుస్తకములను ప్రసంగించిన ప్రసంగీకులు బ్రాన్‌హాం గారి అనుచరుల మధ్యలో ఉన్న ప్రతీ పెద్ద భిన్న బోధనలను మరియు అనేకమైన చిన్న చిన్న తప్పుడు బోధనలను పరిశీలించసాగిరి, ఇవి ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి "వర్తమానపు" అనుచరుల నుండి గత కాలంగా వెళ్లిన విషయాలు. వీటిని పరిశుద్ధ గ్రంథ లేఖనములతో సహో॥ విలియం బ్రాన్‌హాం గారి ప్రసంగములతో ఎన్నిక చేయబడి బయలుపరుచుట జరిగెను.

2005 జూలై మాసంలో, కనెక్టికట్‌లో గల గ్రేస్ కవనెంట్ చర్చ్ (G.C.C) నందు అనేకమైన ఆశీర్వాదాలతో మరియు ఆత్మ యొక్క సన్నిధితో ఒక సమావేశము జరిగెను. విదేశీ పరిచారకులు వారి యొక్క స్థానిక సంఘముల పరిచారకులతో సహా అనేక శీర్షిక వర్తమానములను ప్రసంగించిరి. కూటములకు హాజరైన ప్రతీ ఒక్కరూ, సంఘమును క్రమములో పెట్టగలిగే పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు శక్తి కొరకు ఆత్రుతతో నిరీక్షించిరి. సువార్త సాక్షులు శక్తితో వెళ్లవలసియున్నారు (పరి॥ పౌలు వెళ్లినట్లుగా), మరియు పరిశుద్ధుల యొక్క ఎత్తబడుటలో ప్రతీ విశ్వాసిలో విశ్వాసపు స్థానం అవసరమైయున్నదని వీరు గ్రహించిరి. ఈ ప్రసంగములన్నియు లేఖనాల వివరణలతో మరియు విలియం బ్రాన్‌హాం గారి యొక్క వివిధ కాలాలలో జరిగిన మొత్తము జీవిత చరిత్ర నుండి వివరించుట జరిగినది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వాసులు ఈ వర్తమానముల ద్వారా ప్రోత్సాహింపబడుతూ మరియు బలపరచబడుతూ ఉన్నట్లుగా తెలుసుకొంటున్నాము. స్థానిక సంఘకాపరి సహో॥ కెన్నిత్ మఫీ గారు, స్థానిక సంఘము మరియు సహాయకులు, పరిచారకుల సహాయంతో ఈ ప్రసంగములను, తరువాత శీర్షిక ప్రసంగములైన **"నాశనకరమైన భిన్న బోధనల యొక్క బయలుపాటు పుస్తకం 14"**గా ప్రచురణ చేయుటకు నిర్ణయించిరి. సంఘకాపరి డాల్టన్ బ్రూస్ గారు వివిధ రకములైన ప్రసంగములను అదే విషయంపైన ఒకే రకమైన ఆత్మావేశముతో ట్రినిడాడ్‌లో ప్రసంగించిరి. అవన్నియూ ఈ పుస్తకంలో పొందుపరచబడినవి.

ఈ పుస్తకం చదివేవారందరికి మా యొక్క వాస్తవమైన వాంఛ ఏమనగా, ఈ వర్తమానముల సహకారంతో, సంతోషంతో మరియు ముందు చూపుతో మీరంతా గ్రహించవలెనని. అంత్యకాల సంఘము యొక్క ఉజ్జీవము మరియు రాబోవుచున్నటువంటి శక్తిని గూర్చి మీలో ఎవరైనా ముందుగా తప్పులో నడిపించబడినట్లయితే, మేము నిరీక్షిస్తున్నదేమనగా మీరు జాగ్రత్తగా మరియు ప్రార్థనాపూర్వకంగా ఇక్కడ చెప్పబడిన విషయములను ఆలోచించి మరియు సహో॥ బ్రానం గారి వర్తమానములతో ఇవి ఖచ్చితముగానున్నవో లేవో సరిచూసుకొనుడి. మీలో ఎవరైనా మీ యొక్క ప్రతిస్పందనను మాతో, పంచుకోవాలని లేక ఏవైననూ ప్రశ్నలు అడగవలెనని ఉన్నచో మేము చాలా సంతోషిస్తున్నాము. మా చిరునామాలు ఈ పుస్తకం యొక్క చివరన కనుగొనవచ్చు. గ్రేస్ కవనెంట్ సంఘము (USA) యొక్క పరిచారకులు.

**--క్రీస్తు నిమిత్తము మీ యొక్క దీన దాసులు**

ఈ పుస్తకం 3వ ప్రపంచ దేశాలకు మరియు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న విశ్వాసులకు ఉచితం. ఐరోపా వాసులు, అ॥సం॥ రాష్ట్రములు మరియు కెనడా పౌరులు మా యొక్క వెబ్‌సైట్ ద్వారా మా యొక్క కాపీలను పొందుకోగలరు. ఈ పుస్తకంను మరలా ప్రచురణ లేదా తర్జుమా చేసుకొనవచ్చును. అయితే E.O.D.H మరియు రచయిత వద్ద నుండి వ్రాత పూర్వక అనుమతిని పొందవలసి ఉన్నది.

2006 జనవరి నెలలో ఈ పుస్తకంను సంఘకాపరి కెన్నిత్ మఫీ గారు మరియు సహ కాపరి రెన్నర్ గారు వ్రాసి ప్రచురించిరి, ఇందులో విషయాలు 2005 జూలైలో సహో॥ డాల్టన్ బ్రూస్ గారు ప్రసంగించిన వర్తమానములు మరియు

అమెరికా సంయుక్త రాష్ట్రమునందు కనెక్టికట్‌లో గల గ్రేస్ కవనెంట్ చర్చ్ యొక్క పరిచారకుల సందేశముల ఆధారముగా వ్రాయబడినది.

# పరిచయం (INTRODUCTION)

ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు సంఘమునకు (పెండ్లి కుమార్తెకు) ఆవశ్యకమని, అది అస్పష్టమైన పదజాలం మాత్రం కాదని ప్రవక్త మలాకీ 4:5-6, యొక్క మాటల ద్వారా మరియు వ్రాయబడిన వాక్యం ద్వారా E.O.D.H (నాశనకరమైన భిన్న బోధనల యొక్క బయలుపాటు) పుస్తకం-14. అద్భుతముగా నిరూపిస్తున్నది.

దేవుని వాగ్దానం యొక్క నెరవేర్పు కొరకు కాలం మరియు ఋతువు క్రైస్తవ సంఘం పైన కనిపించెను మరియు **ఎత్తబాటుకు ముందుగా మరియొక పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు అవసరమని** అనేక మంది వర్తమానంలోనున్న పరిచారకులు మరియు విశ్వాసులు ప్రస్తుతం వెలిగించబడి వాస్తవాన్ని గ్రహించిరి.

ఈ మా యొక్క పని ఆశిస్తున్నదేమనగా, యధార్ధమైన దేవుని యొక్క పిల్లల మనస్సులలో గూడుకట్టుకొని ఉన్నటువంటి భయాలను, సందేహాలను మరియు ఛాయలను బ్రద్దలు చేయటమే, అయితే ఈ సిద్ధాంతం విషయంలో కొంతమంది నిశ్చయత కలిగిలేరు మరియు కొంత మంది రెండు అభిప్రాయములలో నిలుచొని ఉండిపోయారు. అయితే ఈ మా ( E.O.D.H ) పుస్తకములు చదివిన తనువాత ప్రపంచ వ్యాప్తముగా దేవుని యొక్క వాగ్దానమైన పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు అనే విషయమును ఉన్నతముగా హెచ్చించటం జరుగుతూ ఉన్నది మరియు పెండ్లికుమార్తె యొక్క సంఘమునకు రూపాంతరపు శక్తి సంపూర్ణముగా ఆవశ్యకమని అనేక సంవత్సరముల నుండి చెప్పడం జరుగుచున్నది.

ప్రవక్త యొక్క బోధనలను అంగీకరించిన తదితరులు దేవుని యొక్క ప్రణాళిక మరియు కార్యక్రమము, సంఘమునకు దానియొక్క నెరవేర్పు విషయంలో అంధకారములోవున్నారు. చాలా మంది ఆ విషయంలో నిమగ్నమైనారు. కొంత మంది అవిశ్వాసులు "ప్రవక్త వెళ్లిపోయిన తర్వాత అంతా అయిపోయింది" అని బోధిస్తూ, వాగ్దానం చేయబడిన పరిశుద్ధాత్మ యొక్క క్రుమ్మరింపును నిర్ధాక్షిణ్యంగా తృణీకరిస్తున్నారు. మరియు ఆత్మ యొక్క భవిష్యత్ ప్రత్యక్షతలు, పెండ్లికుమార్తె యొక్క ఉజ్జీవము ప్రవక్త గారి బోధనలు తప్పు అని వారు నమ్ముచున్నారు.

వాగ్దానం చేయబడిన ఆత్మ యొక్క కుమ్మరింపును గురించి ప్రత్యక్షత లేకుండగానే కొంతమంది నమ్ముతూ, మరియు బోధిస్తున్నదేమనగా పెండ్లి కుమార్తె పైకి ఆత్మ యొక్క గొప్ప కుమ్మరింపు ఉన్నదని, ఎత్తబడుట మరియు రూపాంతరపు యొక్క అవసరతను నమ్ముతున్నారు. ఈ తప్పుడు అభిప్రాయం మూలముగా ఎత్తబాటుకు సంబంధించిన ఏ రకమైన సహజాతీతమైన ప్రత్యక్షతను మరియు దేవుని శక్తిని వారు తృణీకరిస్తున్నారు.

ఈ పని నిరూపిస్తున్నదేమనగా కుమ్మరింపు ఎత్తబడుట మరియు రూపాంతరము యొక్క అవసరత మాత్రమే కాదు గానీ క్రీస్తు ఎత్తబాటుకు ముందుగా తీర్పు పరిచర్య ద్వారా భూమి మీదనున్న తన యొక్క పెండ్లి కుమార్తెలోనికి మొదటగా, మహిమపరచబడటానికి వస్తూ ఉన్నారు.

మరియొక కుమ్మరింపు లేదు అనే ఈ యొక్క తప్పుడు అభిప్రాయము అనేది భిన్నమైన బోధ సాతాను ద్వారా రూపించబడినది మరియు వాడి యొక్క సేవకుల ద్వారా, అబద్ధపు అభిషక్తుల ద్వారా ప్రచారం చేయబడుతూ సంఘమును శక్తి లేనిదిగా చేయాలని చూస్తున్నది. అయితే వాడు దానిని చేయలేడు.

వాగ్దానము చేయబడిన దేవుని యొక్క కుమ్మరింపును గూర్చిన వ్యతిరేకులు మరియు విమర్శకుల యొక్క నోటిని మూయటానికి, అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వబడినవి.

2వ థెస్స 1:7-9 <ప్రభువైన యేసు తన ప్రభావమును కనపరచు దూతలతో కూడా పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగనివారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమ పొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. <u>ఆ దినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును ప్రభువు వచ్చినపుడు</u> అట్టివారు ఆయన సముఖము

నుండియు ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారద్రోలబడి నిత్యనాశనమను దండన పొందుదురు. ఏలయనగా మేము మీకిచ్చిన సాక్ష్యము మీరు నమ్మితిరి.>

★ **ప్రవక్తమాట** :- 324-2, యోహాను పరిచర్యలో "తండ్రుల యొక్క హృదయాలు పిల్లల వైపు తిరిగెను"....అయితే పిల్లల హృదయాలు తండ్రుల వైపు తిరిగినట్లు చెప్పబడలేదు. అది ఇంకా జరగవలసి ఉంది. చివర దినపు పిల్లల యొక్క హృదయాలు పెంతుకోస్తు తండ్రుల వైపు తిరుగును.... అప్పుడు దేవుడు ఆయనకు అనుగ్రహించిన వర్తమానము వచ్చును, వాక్యములో ఉన్నటువంటి ప్రజలను తిరిగి సత్యము వైపునకును, మరియు దేవుని యొక్క నిజ శక్తి వైపునకును తిరుగును. (లవొదికయ సంఘకాలము-సంఘకాలముల వివరణ -అధ్యా॥ 9).

★ **ప్రవక్త మాట** :- E-20. అవును ఇది ఒక వ్యక్తి కాకపోవచ్చు అయితే ఇది సంఘములో ఒక వర్తమానము అయి ఉంటుంది. సంఘములో పరిశుద్ధాత్మ ఆ యొక్క ఆది విశ్వాసమునకు తిరిగి వెళ్లును. అది నిజము. అతడు పిల్లల హృదయము తండ్రుల వైపు త్రిప్పును. మొదటసారిగా అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, ఈ సారి పిల్లల హృదయములను తండ్రుల వైపునకు. చూచారా? తీసుకొనబడిన విశ్వాసము ఆది తండ్రులు కలిగియున్నారు. మరియు దానిని పిల్లలపై ఉంచియున్నారు, అప్పుడు అది వస్తూ ఉన్నది. మరియు ఈసారి అతడు అదే విశ్వాసమును తీసుకొనవలసి యున్నది. ఏలయనగా వారు ప్రారంభపు విశ్వాసము నుండి దూరంగా పోయిరి. మరియు అతడు పిల్లల యొక్క విశ్వాసమును తండ్రుల వైపునకు, పెంతుకోస్తు తండ్రుల వైపు త్రిప్పుచూ ఉన్నాడు. మరియొక అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము, అది ఖచ్చితము. (అబ్రహాము యొక్క నిబంధన స్థిరపరచబడినది 61-0210).

ఈ యొక్క పనిలో గ్రేస్ కవనెంట్ చర్చ్ ( U.S.A )నుండి సేవకుల యొక్క వర్తమానములు పొందుపరచబడినవి, వీరు ఉజ్జీవపు మనిషి మరియు హతసాక్షియైన రాబర్ట్ లీ లాంబర్ట్ గారి ఆత్మావేశము క్రింద, పుట్టి పెరిగిన వారు. అట్టి రకమైన అద్భుతమైన వర్తమానములు, ఇవి ఎత్తబడే విశ్వాసము కొరకు ఆత్మ యొక్క కడవరి కుమ్మరింపు రావటం గూర్చి నిర్ధారిస్తున్నవి. 1970వ సం॥ లో పాస్టర్ రాబర్ట్ లీ లంబర్ట్ గారి ద్వారా ప్రసంగించబడిన అద్భుతమైన వర్తమానము మహోన్నతమైన మరియొక కుమ్మరింపును గూర్చిన సిద్ధాంతము. ఇది డాల్టన్ బ్రూస్ మరియు కరేబియన్ యొక్క దైవజనులు ద్వారా చేయబడుట మాత్రం కాదు. అయితే ఇది లేఖనాలలో లోతుగా ఉండటమే కాకుండా మలాకీ 4:5-6 యొక్క వర్తమానములోనూ మరియు మొదటి హతసాక్షి ద్వారా నిర్ధారించబడినది మరియు ఆయన ప్రసంగాలను వినిన వారితోనూ, ఆమేన్!

# ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు

## < అధ్యాయం-1 >

ఎత్తబాటులో చలింపచేయు శక్తి కొరకు అన్య పెండ్లి కుమార్తె పైకి పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు రావలెనని లేఖనాలు ప్రకటించుచున్నవి. ఇది తిరస్కరించలేని సైద్ధాంతిక సత్యం. ప్రవక్త విలియం బ్రాన్‌హాం (మలాకీ 4:5-6, ప్రకటన 10:7 ) క్రైస్తవ సంఘమునకు తన యొక్క వర్తమానంలో దీనిని స్థాపించిరి. సంఘమునకు దేవుడు తనకు ఇచ్చిన పని విషయంలో ప్రవక్త పట్టుదలను లేక నిశ్చయతను కలిగియుండెను. మరియు ఆయన ఒక సత్యవర్తమానంతో సమస్తమును చక్కపెట్టుటకు లేక పునరుద్ధరించుటకు పంపబడెనని తెలుసుకొనెను. ఆయన తన బోధనలను పరిశుద్ధ గ్రంథం యొక్క మూడు పెద్ద ప్రవచనములను ఆధారము చేసుకొనెను, అవి పునరుద్ధరణకు సంబంధించినవి అవి:

1) మత్తయి 17:11-12: < ఏలియా వచ్చి సమస్తమును చక్కపెట్టును అను మాట నిజమే >

2) యోవేలు 2:23-35 < సీయోను జనులారా, ఉత్సాహించి మీ దేవుడైన యెహోవా యందు సంతోషించుడి; తన నీతిని బట్టి ఆయన తొలకరి వర్షమును **కడవరి వర్షమును** మీకు అనుగ్రహించును. కొట్లు ధాన్యంతో నిండును, క్రొత్త ద్రాక్షారసమును క్రొత్త తైలంను గానుగలకు పైగా పొర్లిపారును. మీరు కడుపార తిని తృప్తిపొంది మీ కొరకు వింత కార్యములను జరిగించిన మీ దేవుడైన యెహోవా నామంను స్తుతించునట్లు నేను పంపిన మిడుతలను , గొంగళి పురుగులను, పసరు పురుగులను మరియు చీడ పురుగులను అను నా మహాసైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరలానిత్తును>

3) మలాకీ 4:5-6: < ....అతడు పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును. >

అపొ॥ కా॥ 3:19-21 : < ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అన్నిటికీ కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. >

వర్తమానము ద్వారా నిరూపించబడినదేమనగా వాక్యము పునరుద్ధరించబడెను అయితే పెంతుకోస్తు యొక్క సంపూర్ణత అనేది పునరుద్ధరించబడలేదు. ప్రత్యక్షపరచబడిన వాక్యం ద్వారా పునాది స్థాపించబడెను మరియు దేవుని ఎన్నికలో ఉన్నవారు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు కొరకు సిద్ధమౌతున్నారు. ప్రవక్త గారు తాను ఏమి చెప్పియున్నారో సంపూర్ణముగా ఎరిగి చెప్పెను మరియు అనేకమైన ఆయన యొక్క వర్తమానములలో దీనిని గూర్చి బయలుపరిచెను. **1906, అజూసా వీధిలో వచ్చిన పెంతుకోస్తు కుమ్మరింపు అనేది వాస్తవమైన కుమ్మరింపు మరియు పెంతుకోస్తు యొక్క సంపూర్ణత కాదని ఆయన బోధించెను.** అంత్యకాల పెండ్లికుమార్తె కొరకు రూపాంతరపు లేక ఎత్తబడే శక్తి కొరకు మరియొక కుమ్మరింపు ఆవశ్యకతను గూర్చి ఆయన నొక్కివొక్కానించెను. ఇది నిద్రిస్తున్న పరిశుద్ధుల యొక్క మొదటి పునరుత్థానం కొరకును, పెండ్లికుమార్తె యొక్క ఉజ్జీవం కొరకును, మూడవ లాగుడు యొక్క అస్వభావికమైన ప్రత్యక్షతలు మరియు దేవుని యొక్క ప్రత్యక్షపరచబడిన కుమారుల ద్వారా పలుకబడేమాట యొక్క శక్తి (రోమా : 8:19-23 ) కొరకును అవసరమని చెప్పెను.

**సంఘమునకు ఎత్తబాటులో ఆమెకు చలింపచేయు శక్తినిచ్చుటకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు అవసరమని ప్రవక్త తన బోధనలనుండి నిరూపించెను.** ఈ యొక్క కృపానిధి లేనిచో పెండ్లికుమార్తె భూమి మీదనే బంధించబడి మిగిలిపోవును.

# కుమ్మరింపునకు సంబంధించిన పదకోశము:

ప్రభువైన యేసుక్రీస్తు మరియు అపొస్తలులు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి బోధించినప్పుడు వివిధ రకాలైన పదజాలమును ఉపయోగించిరి. యేసు పెంతుకోస్తు **దినమునకు ముందుగా: తండ్రి యొక్క వాగ్ధానము; దేవుని రాజ్యము; ఆదరణకర్త; సత్యపు ఆత్మ; జీవజలపునదులు; దేవుని వరము; విశ్రాంతి; పరిశుద్ధాత్మ; అభిషేకము; మూలరాయి లేక మూల యొక్క తల; జీవజలపు ఊటలు అను పదములను ఉపయోగించెను.**

**మరియు అపొస్తలులు పెంతుకోస్తు దినము తరువాత: పరిశుద్ధాత్మతో నింపబడుట, దేవుని ముద్ర, వాగ్ధానముద్ర, విశ్రాంతి, ఆత్మీయ సున్నతి, అభిషేకము అను పదములను ఉపయోగించిరి.**

అదే విధముగా ప్రవక్త తన యొక్క వర్తమానములలో, వాగ్ధానం చేయబడిన ఆత్మ యొక్క కుమ్మరింపును ఉపయోగించెను. అతడు ఆశక్తితో, నిరాశతో మరియు ఆతురతతో దీని నెరవేర్పు ఆ భూమిలోనికి వెళ్లుటకు అవకాశం దొరకలేదు. ఇది పరిశుద్ధాత్మకు మాదిరిగా ఉన్నది.

అట్టి పదజాలమును పరీక్షించుట ద్వారా అర్థము చేసుకొనవలసినదేమనగా ప్రతీ పెద్ద పదము పెంతుకోస్తు యొక్క పరిపూర్ణతను సూచించుచున్నది. ఇవి మనుషుల యొక్క ఆత్మ మరియు శరీరులపై ఆత్మ యొక్క అభిషేకముగా వివరించబడే పదాలతో మేధావులు వేరే అభిప్రాయములను ప్రతిష్టించుటకు అట్టి పదజాలమును వేరు చేయుట వలన అనేక భిన్నమైన బోధనలు పుట్టుకొచ్చెను. మరియు పెంతుకోస్తు యొక్క సంపూర్ణత లేక ఆత్మ యొక్క మరియొక దినపు కుమ్మరింపు లేదని చెప్పిరి. ఈ సత్యమును నిరూపించుటకు ప్రవక్త యొక్క సంపూర్ణ వర్తమానముల నుండి వివరణలు (Quotations)ఇవ్వబడినవి.

"ప్రతీ సంఘకాలంలోను మనం అదే పద్ధతిని కలిగియున్నాము అందు నిమిత్తమే వెలుగు అనేది దేవుడు పంపిన ఒక వర్తమానికుని ద్వారా ఒక కొంత ప్రదేశంలోనే వచ్చుచున్నది మరియు ఆ వర్తమానికుని నుండి మిగతా వారికి అనగా ఎవరైతే నమ్మకముగా బోధించబడియున్నారో వారికి ఆ వెలుగు వ్యాపించుచున్నది. అయితే వర్తమానికుడు ఏమి మాట్లాడియున్నాడో కేవలము దానినే ఏ విధముగా మాట్లాడవలెనో అనే అవసరతను బయటకు వెళ్లేవారందరూ నేర్చుకొనలేరు. గుర్తించండి, పౌలు తాను ఏమి చెప్పియున్నాడో దానినే చెప్పవలెనని ప్రజలను హెచ్చరించి యున్నాడు. 1 కొరింధీ 14:37."
(156-2. సృర్ణ సంఘకాలము-సంఘకాలముల వివరణ అధ్యాయము 4 ).

సంఘకాలముల నుండి వివరణలు వెనువెంటనే వెంబడించుచున్నవి, క్రింద ఇవ్వబడిన పదజాలముతో కలుపుకొని: పునరుద్ధరణ-కడవరి చలనము-ఎత్తబడే విశ్వాసము. ప్రస్తుతం నేను ఎత్తబాటు కొరకు చివరి చలనమునకు సంబంధించి ప్రవక్త యొక్క బోధనలను మీ మధ్య ఆయన మాటలలోనే ఉంచుచున్నాను. అవిశ్వాసపడుట అనునది పాపము. ఈ వివరణలను అవిశ్వాసించుట అనగా వాక్యంను మరియు మలాకీ 4:5-6 ను అవిశ్వసించుటయే.

## పరిశుద్ధాత్మ కుమ్మరింపుపై మలాకీ 4:5-6 యొక్క స్థాపించబడిన సిద్ధాంతములు:

## పరిశుద్ధాత్మను సరిగా బోధించలేదు:

⋆ **ప్రవక్త మాట** : W.M.బ్రాన్‌హాం: 15-1, "ఇప్పుడు నేను నమ్ముచున్నదేమనగా, పరిశుద్ధాత్మను గూర్చి చాలా గందరగోళమునకు గల కారణమేమనగా దానిని గూర్చి వారు సరిగా బోధించలేదు. నేను నమ్ముచున్నదేమనగా, ఆ బాప్తిస్మమును వారు కేవలం "బాప్తిస్మం" గానే పిలుస్తున్నారు. అయితే అప్పుడు...అది మీరు "ఆటోమొబైల్ " అని మీరు చెప్పినట్లుగానే వున్నది. అయితే ఇప్పుడు నేను సంఘంలో అనేకమైన, యంత్ర పనిలో సమర్ధులను ( Mechanics) కలిగి యున్నాను. మరియు నేను ఏదైనా తప్పుచేసినచో, దానిని గూర్చి ఇప్పుడు నాకు ఏమియునూ తెలియదు. సహోదరులారా, గుర్తుంచుకొనండి, నేను, నేను...ఒక మెకానిక్‌ను కాను. ఒక ఆటోమొబైల్ ( మోటారు కారు ) ఏర్పడుటకు కొన్ని తీగచుట్టలు, ప్లగ్‌లు, పాయింట్లు మరియు కొన్ని కవాటములు వుండవలసియున్నవి. మరియు మీరు పరిశుద్ధాత్మ బాప్తిస్మంను గూర్చి మాట్లాడునప్పుడు చాలా విషయములు దానితో వెళ్లను. మరియు ఇచ్చట నేను ఆలోచిస్తున్నదేమనగా, దేవుడు పరిశుద్ధాత్మను ఇచ్చట నిరూపిస్తున్నారు. చూచారా? (దేవదూషణకరమగు నామములు - 62 - 1104.ఉ॥)

#### యోవేలు-పెంతుకోస్తు వద్ద కలిగివున్న అదే సంఘమును నేను మరలా పునరుద్ధరించెదను:

⋆ **ప్రవక్త మాట** : E-55 : "నేను పునరుద్ధరించెదనని ప్రభువు చెప్పుచున్నాడు. ఏమిటి పునరుద్ధరణ?, గతములో ఆమె కలిగియున్న సౌందర్యమంతా. పెంతుకోస్తు వద్ద కలిగివున్న అదే సంఘము వలెను నేను పునరుద్ధరించెదను. సూచనలను మరియు అద్భుతాలను నేను పునరుద్ధరించెదను. నేను పునరుద్ధరించెదనని యెహోవా చెప్పుచున్నాడు. మరియు ఆమె ఇప్పుడు ఒక చిన్న వృక్షము వలే పైకి వచ్చుచున్నది, జీవము గల దేవుని రాజ్యములోనికి ఇప్పుడు ఎదుగుచున్నది." (నేను పునరుద్ధరించెదను -0809 మ॥ ).

#### చలనశక్తి తిరిగి వచ్చుట - నూతనమైన కుమ్మరింపు:

⋆ **ప్రవక్త మాట** :-377-2. "ఈ యుగము ఖచ్చితముగా 20వ శతాబ్దపు మలుపులో ప్రారంభమయ్యెను. ఇది ఒక వధువుగా ఉన్న రీతిగా మరలా అదే కాలముగా ఉండుటకొరకు చలనశక్తి మరలా వచ్చే అవసరత ఉన్నది. విశ్వాసులు దీనిని వారి ఆత్మలలో స్పర్శించిరి మరియు మొదటి శతాబ్ధములో ఉన్నట్లుగానే ఒక నూతన సరయిన కుమ్మరింపు కొరకు వారు దేవునిని రోధించుటకు ప్రారంభించిరి. (కాలము యొక్క సంగ్రహము-సంఘకాలముల గ్రంధము,అధ్యా॥ 10.).

#### 1906 అనేది పునరుద్ధరణ కాదు-కడవరి వర్షముకాదు-నిజకుమ్మరింపు కాదు.

⋆ **ప్రవక్త మాట** : 377-2:- అనేక మంది భాషలతో మాట్లాడుట మరియు ఆత్మ యొక్క వరములను బయలుపరుచుట అనునది ఒక సమాధానము వచ్చినట్లుగా కనబడెను. ఇది వాస్తవముగా చాలా కాలముగా ఎదురుచూచిన పునరుద్ధరణ అని అప్పుడు వారు నమ్మిరి. అయితే అది కాదు, ఎందుచేతననగా కడవరి వర్షము అనునది బోధన వర్షము లేక వసంతకాలము అను తొలకరి వర్షము తరువాతనే వచ్చును. పిమ్మట కడవరి వర్షము అనునది కోత లేక పంట (Harvest ) వర్షము. ఉపదేశపు వాన లేక బోధన వర్షము (Teaching) అనునది రాకున్నా ఇది వాస్తవమైన విషయముగా ఎలా ఉండగలదు? ఒక ప్రవక్త లేక వర్తమానికుడు, అతడు ఇంకను అప్పటికి (అనగా 1906 కుమ్మరింపు నాటికి-తెలుగు, సంపా॥ ) పిల్లల యొక్క హృదయములను వారి యొక్క పెంతుకోస్తు తండ్రుల యొద్దకు బోధించుటకు పంపబడలేదు. (కాలముల సంగ్రహము-సంఘకాలముల పుస్తకము నుండి. 10వ అధ్యా॥ ).

**1906: కుమ్మరింపు అనేది ఎత్తబాటు కొరకు చలింపచేయునది కాదు; అది వాస్తవమైన కుమ్మరింపు కాదు.**

✶ **ప్రవక్త మాట** : 377-2. పునరుద్ధరణకుగానూ మరియు ఎత్తబాటు కొరకు కడవరి చలనశక్తికి గానూ వచ్చినదని వారు తలంచే ఆ భావన ఇంకనూ రాలేదు. దానిలో దుష్టులు కూడా కలిసికట్టుగా మేము మిమ్ములను సూచించుచున్న రీతిగానే పరిశుద్ధాత్మలో ప్రత్యక్షపరచబడిరి. దీనిలో కూడా దెయ్యపు శక్తి ఉన్నది, అది మనుష్యులు దెయ్యములు యొక్క నియంత్రణలో ఉన్నట్లే ఉన్నది, అయినప్పటికీ దీనిని ఎవరూ గ్రహించే స్థితిలోలేరు. అటు తరువాత ఇది వాస్తవము కాదని నిరూపించుటకు, ఈ ప్రజలు (రెండవ తరము వచ్చుటకు ముందుగా కూడా) సంస్థాగతమయ్యిరి మరియు వారియొక్క లేఖన రహితమైన సిద్ధాంతాలను వ్రాసిరి మరియు వారియొక్క స్వంత కంచెను వారు వేసుకొనిరి. అది ప్రతీ గుంపు వారికి ముందుగా వేసికొన్నట్లుగానే ఉన్నది. (కాలముల సంగ్రహము-7 సంఘకాలముల వివరణ 10వ అధ్యా॥ ).

## పెంతుకోస్తు యొక్క పరిపూర్ణత కొరకు ప్రజలు సిద్ధపడుచున్నారు:

✶ **ప్రవక్త మాట** : 379,1-2.అయితే నిజవిత్తనము గూర్చి ఏమిటి? మనము చెప్పినరీతిగానే అది జరుగును. దేవుని ప్రజలు ఈ కాలమునకు, వర్తమానికుని నుండి సత్యవాక్యము ద్వారా సిద్ధమగుచూ ఉన్నారు. ఆమెలో పెంతుకోస్తు యొక్క పరిపూర్ణత ఉండబోవును, అయితే ఆత్మ ప్రజలను వారు ఆరంభములో ఎక్కడయితే దానిని కోల్పోయారో అక్కడికే తీసుకువచ్చును. అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుగా ఉండును". "ఇది ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు అనునది". అవియే యోవేలు 2:23-26 లో చెప్పబడుచున్నది, "ఆయన మీ కొరకు దిగివచ్చును, వర్షము, తొలకరి వర్షము, మరియు కడవరి వర్షము...నేను పునరుద్ధరించెదను". (సంఘకాలముల యొక్క వివరణ గ్రంథము నుండి-కాలముల యొక్క సంగ్రహము 10వ అధ్యా॥ ).

## పునరుద్ధరణ-పెంతుకోస్తుకు వెళ్లుట

✶ **ప్రవక్త మాట** : 379-2, ఇప్పుడు ఇలా చెప్పబడుచున్నది, దేవుడు "పునరుద్ధరించెదనని" చెప్పుచున్నాడు. లూథర్ యొక్క సంఘకాలము సంఘమును పునరుద్ధరించలేదు; అయితే దేవుడు పునరుద్ధరించవలసి యున్నాడు మరియు తన యొక్క వాక్యమును తృణీకరించలేదు. ఇది సంఘము యొక్క పునరుత్థానము; ఇది "పునరుద్ధరణ". దేవుడు ఆదిలో ఉన్నట్లుగానే సంఘమును మరలా ఖచ్చితముగా పెంతుకోస్తు వద్దకి తీసుకువచ్చును. (సంఘకాలముల యొక్క వివరణ గ్రంథము-కాలముల యొక్క సంగ్రహము 10 అధ్యా॥ ).

## తరువాత కోత వర్షము వచ్చును - ఎత్తబడే విశ్వాసము:

✶ **ప్రవక్త మాట** : 379-2, దేవుడు ఒక నూతన సంఘమును నాటుట లేదు అయితే తన యొక్క ప్రారంభమునే నాటుచూ ప్రారంభపు విత్తనము వద్దకు తీసుకువచ్చుచున్నారు. 23వ వచనములో ఉన్నట్టుగానే ఆయన దానిని చేయుచున్నాడు, బోధన లేక "తొలకరి" వర్షము ద్వారా. తరువాత పంటవర్షము లేక ఎత్తబడు విశ్వాసము వచ్చును. (సంఘకాలముల యొక్క వివరణ గ్రంథము-కాలముల యొక్క సంగ్రహము 10వ అధ్యా॥ ).

### ప్రజలు పరిశుద్ధాత్మను కలిగిఉన్నారు, కాని కుమ్మరింపును కలిగిలేరు

✶ **ప్రవక్త మాట** : 80-2, ఇప్పుడు మనము ముగించు ముందుగా, నేను ఈ ఆలోచనను తేవలెనని తలస్తున్నాను. మనము మృతి చెందిన గోధుమ విత్తనము గూర్చి మాట్లాడుచూ ఉన్నాము; అటుపిమ్మట అది రెండు చిన్న కొమ్మలను లేక చిగురును బయటకు తెచ్చును, పిమ్మట కుచ్చు బయటకు వచ్చును, ఆ తరువాత కంకి బయటకు వచ్చును, లూథరన్‌లు పరిశుద్ధాత్మను కలిగిలేరు ఎందుచేతననగా వారు నీతీకరణమునే ఆధారము చేసుకొనివచ్చిరి అని మనము చెప్పినచో అది ఒక ఆశ్చర్యము గొల్పవచ్చు. మెథడిస్టులు మరియు మొ॥ వారిని గూర్చి ఇది కొంత ఆశ్చర్యమును గొల్పవచ్చును. లేదండీ, మేము దానిని చెప్పుటలేదు మేము వ్యక్తులను గూర్చి లేక ప్రజల గూర్చి మాట్లాడుటలేదు గాని కాలము ( AGE )ను గూర్చియే మాట్లాడుచున్నాము. లూథరు గారు దేవుని యొక్క ఆత్మను కలిగిరి అయితే అతని కాలము ఆరంభములో ఉన్నరీతిగా

మరియొక కుమ్మరింపు ద్వారా వచ్చే సంపూర్ణ పునరుద్ధరణ కానేకాదు. ఇది వెస్లీ కాలములో కూడా అంతే. (కాలముల యొక్క వివరణ గ్రంథము / కాలము యొక్క సంగ్రహము 10వ అధ్యా॥ )

## పెంతుకోస్తు మరలా వచ్చుట - కడవరి వర్షము

★ **ప్రవక్త మాట**: 101...ఆయన చివరి దినములలో, దేవుని యొక్క కడవరి వర్షపు జల్లులలో వచ్చునపుడు తొలకరి మరియు కడవరి అను రెండు వర్షములు కూడా వచ్చును. ఆయనను గూర్చి ప్రవచింపబడిన మార్గములోనే ఖచ్చితముగా ఆయన వచ్చును: "సాయంకాలమున వెలుగు కలుగును" ఏమి జరుగును? ఇమ్మానుయేలు, అదే కుమారుడు, అదే వెలుగు, పెంతుకోస్తు దినమున తన యొక్క ప్రజల శరీరములోనికి నివశించుటకు వచ్చిన అదే దేవుడు ఈ కడవరి దినములలో ఆ రీతిగానే వచ్చును. అది ఒక సాయంకాలపు వెలుగు. అది ఏమిటి? అచ్చట ఒక నిశ్చయమయిన గురుతు ఉండెను: దేవుడు మనతో కూడా, మన ద్వారా కూడా, మనిషి మరియు దేవుడు ఒక్కటగుచున్నారు. (అతీతమైన సూచన 59-1227.సా॥).

### పరలోకము నుండి ధ్వని, దేవుడు వాగ్దానము చేసెను: బాప్తిస్మము-ఎత్తబడే కృప:

★ **ప్రవక్త మాట** : 15-1, ఆ కారణముచేతనే నేను నమ్ముచున్నదేమనగా, వధువు బయటకు పిలువబడి, ఎన్నుకొనబడి మరియు జీవగ్రంథములో ఉంచబడినప్పుడు, పరలోకము నుండి ఒక శబ్దము వచ్చును అది ఒక పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును వధువులోనికి తీసుకువచ్చును మరియు అది ఎత్తబడే కృపలో వధువును భూమి మీద నుండి తీసుకొనిపోవును. దేవుడు దానిని వాగ్దానము చేసెను. (3 రకముల విశ్వాసులు 63-1124 సా॥ ).

### ఆయన పరిశుద్ధాత్మను కుమ్మరించును, అగ్నిపడును ఎన్నడూ చూడని సూచనలు మరియు అద్భుతములు:

★ **ప్రవక్త మాట** : 1123, ఆయన ఆ సంఘముపైన పరిశుద్ధాత్మ యొక్క బంగారు నూనెను కుమ్మరింపబోవుచున్నాడు. సహోదరుడా, ఆకాశము నుండి అగ్ని దిగివచ్చును; మీరు ఇదివరకు కని, విని మరియు చూడని సూచనలు మరియు అద్భుతములు జరగబోవును. "చిన్న మందా భయపడకుడి, దేవుని రాజ్యమును మీకు అనుగ్రహించుటకు మీ యొక్క తండ్రి చిత్తమై యున్నది. (మనము ఎందుకని ఒక సంఘశాఖ కాదు? 58-0927).

### సంఘు నిబంధన -కృప ద్వారా ప్రజలు కుమ్మరింపును పొందుకొనగలరు

★ **ప్రవక్త మాట** : E-29, ఐగుప్తులో నిబంధన ప్రజలతో ఉన్న అదే దేవుడు ఖచ్చితముగా ఒక మొత్తము జనాంగము క్రింద మరియు అలక్ష్యము క్రింద ఈ రాత్రిలో ఉన్న సంఘమును ఆయన తన స్వంత కృపద్వారా ఒక విమోచకుని పంపును. మనము ఈ కడవరి దినములలో పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును పొందుకొనుటకు నిర్ణయించబడ్డాము. ఆరీతిగా మనము ఈ రాత్రి ఈ సంఘములో కూడుకొనియున్నాము. దేవుడు వారియొక్క ప్రయత్నము లేకుండగానే తన యొక్క నిబంధన ప్రజలకు పరలోకము నుండి ఉచితముగా తన యొక్క వాగ్దానపు సార్వభౌమాధికారం ద్వారా కృపను పంపించెను. ఆయన మోషేను పంపించెను. మరియు అట్టి క్లిష్టపరిస్థితులలో ఆ ప్రజలు బందీలుగా ఉన్నప్పుడు...ప్రతీదాని క్రింద, పరుపుకాడ మరియు రోగము మరియు నేటి సమస్యలు ఉన్నప్పుడు, ప్రభువైన యేసుక్రీస్తును ఆయన మరలా పంపియున్నారు; అది మొదటిసారి మోషేను పంపినట్లుగానే యున్నది. క్లిష్టపరిస్థితి వచ్చినపుడు, దేవుడు సార్వభౌమ కృపను చూపించెను. ఆయన మరలా అదే విషయమును మరియు అదే కార్యక్రమమును చేసెను లేక ఆయన వెనుక అచ్చట పనిచేసినప్పుడు అదే తప్పిదమును చేసెను. మీరు చూచారా? (కాదేషుబర్నేయా వద్ద 56-0527 ).

### కొలతలేకున్నా ఆత్మ కుమ్మరింపబడుట; ఒక గుంపు:

★ **ప్రవక్త మాట** :- E-81, మనము ఏదో ఒక దానిని సమీపించుచున్నాము. మీరు వర్షము యొక్క గొప్ప ధ్వనులు శబ్దమును విందురు. ఆ దినములలో ఏదో ఒక దినమున పరలోకపు వాకిళ్లు తెరచుకొని దేవుడు తన యొక్క ఆత్మను పంపును. అది కొలతలేకున్న ఎవరైతే రక్తపు సముద్రాల గుండా బహుమానము పొందుకొనుటకు పోరాడుదురో ఆ ప్రజల పైకి మరియు మనము ఎట్టిరకమైన ఒక సభను కలిగి ఉంటాము, అవునండీ. (గెదరేనీయుల యొక్క పిచ్చివాడు 54-0720. మ॥)

**గొప్ప శక్తిని, ఉజ్జీవమును మూడవలాగుడును దేవుడు వాగ్దానము చేసెను:**

★ **ప్రవక్త మాట** : 61-6, ప్రభువా, నీవు ప్రతి ఒక్కరిని రక్షించెదవని నేను ప్రార్థించుచున్నాను. ఖచ్చితముగా ఒక ఉజ్జీవము మరియు సంఘము మధ్య గొప్ప శక్తి రాబోతూ ఉన్నది, అది వెళ్లేముందుగా. దానిని గూర్చి ప్రార్థించుట కష్టతరమేమీ కాదు ఏలయనగా మీరు దానిని వాగ్దానము చేసిరి. మరియు ప్రభువా మేము ఆ యొక్క మూడవ లాగుడు కొరకు ఎదురుచూచుచున్నాము మరియు మా మధ్యలో అది గొప్ప కార్యములు చేయునని మాకు తెలియును. (నేరారోపణ 63-0707).

## పుత్ర స్వీకారమునకు, పెంతుకోస్తు ఆవలివైపునకు-ఎత్తబడే కృప:

★ **ప్రవక్త మాట** : 155. పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? దేవుడు నీలో ఉండుట. అది ఎందుకొరకు? తన యొక్క ప్రజల మధ్య, ఆయన యొక్క పనిని కొనసాగించుటకు; ఆయన యొక్క సంఘమును కలుపుటకు, లూథరన్‌లకు, మెథడిస్టులకు మరియు పెంతుకోస్తులకు ఆవలిదూరముగా, పుత్రస్వీకారమునకు మరియు సంఘము యొక్క ఈ సంఘములోనికి ఆత్మ కదులునపుడు, అది పైకి లేచును. మరియు ఇది విమోచింపబడిన వీరినందరిని అనగా ఆ ఆత్మ ముట్టిన వారందరిని తీసుకొనివచ్చును. (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది 59-1217 ).

**ఎత్తబాటు కొరకు పరిశుద్ధాత్మతో ప్రతీ భాగము నింపబడేవరకు, ఎత్తబాటు కొరకు సిద్ధమగుచుండుట:**

★ **ప్రవక్త మాట**: 209, మనము ఏమి చేయుచున్నాము? ఎత్తబాటుకొరకు సిద్ధమగుచున్నాము.... సిద్ధమగుచుండుట...పరిశుద్ధాత్మ చేత శరీరములోనున్న ప్రతీ పీచు నింపబడేవరకు కొద్ది నిముషముల వరకూ మనకు మనము నిదానముగా ఉండెదము. అప్పుడు ఆమె పైకి వెళ్లును. ఓ, మై. ఆయనతో నిజయాజకత్వములో ఉండుటకు ఆయన యొద్దకు తన ప్రజలను పిలుచుచున్నాడు ఎందుచేతననగా ఇది ఆయన యొక్క ఒకే పరిశుద్ధాత్మ. మనమందరము వ్యక్తిగతముగా ఒకే ఆత్మ ద్వారా ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నాము, సమూహముగా, యేసుక్రీస్తు యొక్క శరీరము". మరియు యేసుక్రీస్తు మన యొక్క శరీరములలో ఆయన యొక్క ఆత్మతో జీవిస్తున్నారు మరియు సంఘమునకు సేవచేయుచూ అలాగే ప్రపంచమునకు ఒక చిహ్నముగా, గురుతుగా ఆయన చేసిన రీతిగానే; ఈ చివర దినములలో ఎత్తబాటుకు కూడా సిద్ధమగుచున్నది. ( ఏకత్వము 62-0211 ).

**హింసకాలమున పరిశుద్ధాత్మ పడును, సూచనలు అద్భుతాలు వచ్చును, ఎన్నికలోనున్నవారు పైకి వెళ్లిపోవుదురు:**

★ **ప్రవక్త మాట** : 55-271 మరియు ఆ సమయము వచ్చునపుడు హింస లేక శ్రమలు ప్రారంభమగును అప్పుడు పరిశుద్ధాత్మ దిగివచ్చి మరియు మెథడిస్టులు అలాగే బాప్తిస్టులు అందరూ భాషలతో మాట్లాడుదురు, దేవుని స్తుతించుదురు రోగులను స్వస్థపరిచెదరు, ప్రవచించెదరు మరియు ఈ సూచనలు అన్నీ అలాగే అద్భుతములన్నీ వచ్చును. ఎన్నికలోనున్న వారు పైకి వెళ్లిపోదురు అటుపిమ్మట మరియు శేషిత జనాంగం ఇచ్చట విడిచి పెట్టబడి శ్రమలకాలము గుండా వెళ్లుదురు (ఆదికాండము పైన ప్రశ్నలు మరియు జవాబు 53-0729).

**అబద్ధము ఆడకన్నా, దొంగతనము చేయకన్నా చాలినంత పరిశుద్ధాత్మ ఇయ్యబడినది అయితే దేవుడు ప్రతి ఒక్క శరీర భాగమును నింపవలెనని కోరుచున్నాడు:**

★ **ప్రవక్త మాట:** 189, ఇది ఏమిటి వాక్యమును మీరు పొందుకొనవలసియున్నారు , మీకు మీరుగా చంపబడవలసియున్నారు, మనలో చాలా మందిని నేను ఒప్పింపజేశాను. స్నేహితులారా మీరు పరిశుద్ధాత్మను పొందుకొని ఉన్నారు అయితే అది మనము అబద్ధము చెప్పకన్నా, దొంగతనము చేయకన్నా మరియు ఏ రకమయినది చేయకన్నా ఉండుట కొరకు మనకు చాలినంత పరిశుద్ధాత్మ ఇవ్వబడినది. అయితే దేవుడు ఆయన సంఘము యొక్క ప్రతి అణువును నింపవలెయునని ఆశిస్తున్నాడు. (ఏకత్వము 62-0211 ).

**జన్మించుట, నింపబడుట, స్థానములో ఉంచబడిన కుమారులు, మాటను పలుకుట, రోగములు ఆగిపోవును:**

★ **ప్రవక్త మాట** : 80, ఇప్పుడు, ప్రపంచము మరియు ప్రకృతి మూలుగుచూ, రోధిస్తున్నది; సమస్తమును దేనికొరకు

కదులుచున్నది? దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు నిజమైన, జన్మించిన మరియు నింపబడిన కుమారులు పలుకు వారి యొక్క మాటకు మద్దతు ఇవ్వబడిన .... దేవుడు తన సంఘమును స్థానములో ఉంచవలెనని అపేక్షించుచున్నాడు ..... దేవా, నా ప్రార్థన ఏదనగా నన్ను దానిని చూడనిమ్ము ..... దానిని చూడవలెనిని నేను ఆశిస్తున్నాను, ఆ వీధి గుండా నడుచునప్పుడు సమయం కొరకు ఎదురు చూస్తున్నాను; అచ్చట తన తల్లి గర్భము నుండి పుట్టిన కుంటి వాడు గలడు, "మా యొద్ద వెండి బంగారములు లేవు .... గాని ?" .... ఓ దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుట; దేవుడు తనను తాను తెలియ పర్చుకొన్నప్పుడు, రోగములను ఆపుచేయుదురు .... క్యాన్సర్ అనునది రాబోవుచున్న దానికి ముందు ఒక పంటినొప్పి మాత్రమే. అయితే గుర్తించు కొనండి, దేవుని ముద్రగల మనుష్యులను అట్టి భయంకరమైనది ఆ దినమున తాకుటకు నిషేధించబడెను. దానికొరకు ఇప్పుడు మనము శ్రమిస్తూయున్నాము అదేమనగా అట్టి భయంకరమైన తెగులు రాకముందే దేవుని రాజ్యములోనికి స్థానము పెట్టబడుట. (పుత్రస్వీకారము 60-0522 సా॥ ).

**పరిశుద్ధాత్మ- మనిషిలో దేవుడు గుడారము వేసుకొనుట, దేవుడు మాట్లాడిన రీతిగానే - క్రీస్తు సంఘము:**

⋆ **ప్రవక్త మాట**: 185, పరిశుద్ధాత్మ, దేవుని యొక్క నిజసాక్షి. అది ఏమిటి? మనుష్యులలో దైవత్వము ముసుగు వేసుకొని .... పరిశుద్ధాత్మ అనగా దైవమే, దేవుడే ప్రజలలో గుడారము ధరించుకొనుట .... ఇది మనుష్యులలో దేవుడు నివశించుట, దైవత్వము, దేవుడే తనకు తానుగా ఆ వ్యక్తిలోపలకి గుడారముగా రావటం; అప్పుడు ఆయన మాట్లాడిన రీతిగానే ఉండును; అదియే యేసు క్రీస్తు యొక్క సంఘము. (ఒక నిజసాక్షి యొక్క సాక్షము 61-1105).

**పరిశుద్ధాత్మ-గుడారము వేసుకొనుచున్న దైవము - ప్రజలు దానిని ఉన్నట్లు చెప్పుకొనుచున్నారు గాని దాని గూర్చి వారికి తెలియనే తెలియదు :**

⋆ **ప్రవక్త మాట** : 202, పరిశుద్ధాత్మ దానిని చేయగలదు. అయితే పరిశుద్ధాత్మ అనగా గుడారము వేసుకొనుచున్న దైవము. నేను నమ్ముచున్న దేమగా పెద్ద పెద్ద గుంపులకు సంబంధించిన ప్రజలు వారికి పరిశుద్ధాత్మ ఉన్నట్లుగా చెప్పుకొనుచున్నారు అయితే దానిని గూర్చి వారికేమియూ తెలియదు . (ఉపేక్షచేయబడిన ఆ నిజమయిన సూచన 61-1112 ).

**నిజ పరిశుద్ధాత్మ కొరకు ఎదురు చూడలేకపోతున్నారు మరియు బయలుపాటు , దేనినో ఒక దానిని తయారుచేయుట :**

⋆ **ప్రవక్త మాట** : 71-1, ఈనాడు ప్రజలలో వచ్చిన సమస్య అదే. సంఘము ఒక స్థానములో (In- position) ఉంచుటకు వారు నిజపరిశుద్ధాత్మను గూర్చి ఎదురుచూడలేకపోవచ్చు. వారు దేనినో ఒక దానిని తయారు చేయుచున్నారు, దేనికొరకో పనిచేయుచున్నారు .... క్రీస్తు యొక్క పునరుత్థాన నిజ ప్రత్యక్షత కొరకు ప్రభువు మీద వారు ఆధారపడుటకు బదులుగా (ఆయన ప్రజల మధ్య తనను తాను బయటపలుచుకొనే సమయం గూర్చి ), ఆమె ఎదురుచూడలేకపోతున్నది (పలుకబడినమాటయే మూలవిత్తనము 62-0318 సా॥ ).

**సంఘులోనికి వెళ్లుటకు పరిశుద్ధాత్మ కొరకు ఎదురుచూడలేరు - శక్తిని ఉన్నచో -ప్రపంచము ప్రభావితమగును :**

⋆ **ప్రవక్త మాట** : 78-1, వారు దేనినో ఒక దానిని తయారుచేయుచున్నారు, వారు సంఘములోనికి వెళ్లుటకు మరియు వచ్చుటకు పరిశుద్ధాత్మ కొరకు ఎదురు చూడలేకపోవుచున్నారు ... వారిలో దేవుని యొక్క శక్తి ఉన్నచో ప్రపంచము వారి యొక్క గొప్ప వాక్యపు ప్రభావము క్రింద కదిలిపోవును; మాట వెంబడి మాటను పలుకుట ద్వారా. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 సా॥ )

**కాలవాగ్దానము కొరకు వధువు ఎదురుచూచుచున్నది, వాక్యమును సజీవముగా ఉంచుటకు - మొదట దాని వలె బయటకు వచ్చును:**

⋆ **ప్రవక్త మాట** : 167, అయితే విధేయతతో ఈ చిన్న విశ్వాసము గల స్త్రీ, ఆమె విశ్వాసము ద్వారా జీవించును, ఆ వధువు ... దేవుని వాక్యమును నమ్మును, తన కాలములో గల వాగ్దాన నెరవేర్పుకొరకు ఆమె ప్రేమతో ఎదురు చూచెను. ఆమె దాని కొరకు ఎదురుచూచున్నది. ఆమె ఆ వాక్యములో భాగము మరియు ఆ వాక్యమును ప్రత్యక్షత పరుచుటకు ఆమె

గమనిస్తూ ఉన్నది. సహోదరులారా మీరు దానిని చూచుటలేదా? నేను నిరీక్షిస్తున్నదేమనగా అది మీ నుండి దాటి వీడిపోలేదు. శరీరము అనగా వాక్యమనే శరీరము ఎదురుచూచుచున్నది, జీవము కొరకు ఎదురుచూచుచున్నది, అది అత్మయైయున్నది, దానిని జీవము గల దానిని నిరూపించుటకు. దాని కొరకే ఆమె ఎదురుచూచుచున్నది. ఆమెలో మరే జీవము పని చేయదు. మరే మార్గములో కూడా ఆమె జీవమునకు రాలేదు. ఇప్పటికి ఆమె బయట అచ్చట దానిని భావిస్తున్నది మరియు అది జరుగునని ఆమెకు తెలియను, అప్పుడు ఇచ్చట అది సమీపిస్తున్నప్పుడు, ఆమె మేల్కొనలేదు. దేవుడు చేసెను, "అక్కడ ఉండునుగాక," మరియు మొదటది (అనగా అది సంఘము -తెలుగు సంపా ॥) ఎలా వచ్చెనో ఈమె కూడా అలాగే వచ్చును. (ఈ యుగసంబంధమైన దేవుడు 65-0801).

# అభిషేకము -కుమ్మరింపు

ప్రవక్తగారు ఒక లేఖనసంబంధమైన పదజాలమును వాడిరి అభిషేకము, పెంతుకోస్తు శక్తి యొక్క సంపూర్ణతను వివరించుటకు దానిని వాడిరి. అతడు దానిని కడవరి వర్షముగా కూడా వాడిరి మరియు అది వాక్యపు శక్తిని పలుకుట అలాగే వధువు యొక్క ఉజ్జీవములో కుడా ముడిపడి ఉన్నది. యేసు చెప్పెను.

లూకా4:18 <ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను>.

1 యోహాను 2:27 <అయితే ఆయనవలన మీరు పొందిన **అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు భోదింపనక్కర లేదు;** ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమేగాని అబద్ధము కాదు; అది అన్నింటిని గూర్చి మీకు బోధించుచున్న ప్రకారముగాను ఆయనలో మీరు నిలుచుచున్నారు>

### అభిషేకము సర్వ సంఘమును కొట్టును-సైన్యము -కడవరి వర్షము:

⋆ **ప్రవక్త మాట** : E -62 నేను నమ్ముచున్నదేమనగా ఇప్పుడు జీవము గల దేవుని సంఘము ఆకాశములోనికి లేక గాలిలోనికి కదులుచున్నది, అది సర్వప్రపంచమును కదిలించబోవుచున్నది... "మీరు దేనినైన అడిగినచో అది మీకు అనుగ్రహించబడును, మీరు కోరుకొను దేనినైన." ... ఆ అభిషేకము జీవముగల దేవుని యొక్క సర్వసంఘమును కుదిపివేయును మరియు ఆమె ఒక గొప్ప బలమైన సైన్యముగా లేచి నిలబడును. ఒక మాటద్వారానే రోగులుకు స్వస్థత వచ్చును, గుడ్డువారు చూచెదరు, చెవిటి వారు వింటారు , మృతులు లేపబడుదురు మరియు దేవుని శక్తి, జీవము గల దేవుని యొక్క క్రమములోనే మనము ఉన్నాము. అది ఖచ్చితముగా అలా ఉండునని నేను నమ్ముచున్నాను. త్వరలో దేవుని సంఘమును అది తాకునని నేను విశ్వసించుచున్నాను మరియు అది ప్రపంచమును కదిలించే ఒక ఉజ్జీవమును ఆరంభించును .... ఆ యొక్క వర్షము, కడవరి వర్షము, తొలకరి వర్షము మరియు ఆ రెండు కలిపి వచ్చును, అది మనము గతములో ఖచ్చితముగా కలిగి ఉన్న రీతిగానే. (ఈ పర్వముతో మాట్లాడుము 54-1123)

### గొప్ప అభిషేకము రాబోవుచున్నది -మరొకసారి సర్వ ప్రపంచము కదిలిపోవును:

⋆ **ప్రవక్త మాట** : E-73, నేను నమ్ముచున్నది ఏమనగా మరొకసారి ప్రపంచ వ్యాప్తముగా కదిలింపువచ్చును.... ఇది గొప్ప, పరిశుద్ధాత్మ యొక్క బలమైన అభిషేకము. (నూతన పరిచర్య 59-1115)

### శక్తి యొక్క సంపూర్ణత - పరిశుద్ధాత్మ ప్రజలను అభిషేకించుట - మాట మాత్రము సెలవువిచ్చుట:

⋆ **ప్రవక్త మాట** E -38 : సంఘములోనికి శక్తి పెట్టబడబోవుచున్నది, మరియు ఇప్పుడే అది లోనికి వచ్చుచున్నది, అనగా పరిశుద్ధాత్మ ప్రజలను ఎంతో ఎక్కువగా అభిషేకించును, అనగా వారు పలుకబడిన మాట ద్వారా అచ్చట ఒక సృష్టిని చేసెదరు. ఇప్పుడు సంఘములోనికి అటువంటి శక్తులు రావటం ఇంకా మనము చూడలేదు. ఆ పర్వతముతో మాట్లాడుము, అది అక్కడి నుండి కదిలి పోవును అనే ఆ సత్యమును నేను ఎరుగుదును. మీ హృదయములో సందేహించవద్దు గానీ మీరు దేనినైతే పలుకుదురో అది జరుగును, నీవు దేనినైతే చెప్పెదవో, దానినే కలిగియుందువు. సంఘము అది ఉండవలసిన స్థానములో అనగా సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క శక్తి సంపూర్ణముగా రాబోవుచున్నది. అప్పుడు విమర్శకుల నోళ్ళు మూయబడును. అది చాలా తక్కువ సమయముగా ఉండును... గమనించండి, అది ఎంతో కాలము కొనసాగదు కానీ అది

ఇక్కడ ఉండబోవుచున్నది. (ఆయన మాట వినుడి 60-0313 ).

**సంఘములో మరియొక ఆత్మ కదలిక కొరకు ఎదురు చూచుట: ఎత్తబడే విశ్వాసము**

⋆ **ప్రవక్త మాట 23 :** మనము ఇప్పుడు ఈ యొక్క చివరి దినములలో జీవిస్తున్నాము అయితే ఈ దినములలో దేవుని యొక్క ఆత్మ యొక్క బ్రద్దలు చేసే సమయం కొరకే నేను ఎదురుచూచుచున్నాను. దానికి ముందుగా, ఎత్తబడే విశ్వాసము కొరకు సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క శక్తి ఇంకొకసారి కదలిక రాబోవుచున్నది. (గురుతు 63-1128 సా॥).

**శక్తి కలిగిన సంఘము- సంఘములో దైవత్వము**

⋆ **ప్రవక్త మాట 183 :** అది తన మార్గ మధ్యలో ఉన్నదని నేను నమ్ముచున్నాను అనగా సంఘము క్రీస్తులోనికి ఎంతో ఎక్కువగా చుట్టబడినప్పుడు, పరిశుద్ధాత్మ, మానవజాతి చూచుకోలేరు...వారు ఆత్మలో కదిలెదరు, ఆత్మలో జీవించెదరు, ఆత్మలో చలించెదరు, ఆత్మలో నడిచెదరు, మరియు క్రీస్తు యొక్క ధర్మశాస్త్రమును నెరవేర్చెదరు. పిమ్మట మానవ హృదయంలో క్రీస్తు యొక్క ప్రేమ, పరిశుద్ధాత్మలో కదులుతూ ఆ యొక్క అద్భుతమైన సంఘము శక్తిలోను మరియు దైవత్వముతోనూ ముందుకు వెళ్లును; ఎందుకనగా దైవత్వము అనేది మానవులలో బయలుపరచబడును. పరిశుద్ధాత్మ ద్వారా వారి యొక్క మనసులలోని ఆలోచనలు నెరవేరబడును. వాక్యము శరీరధారియాయెను. (భారతదేశపు సమాచారము 54-1003 ఉ॥ ).

**పరిశుద్ధాత్మ సంఘము-ప్రకాశమానము-శక్తి**

⋆ **ప్రవక్త మాట 61 :** ఈ మహత్తరమైన పరిశుద్ధాత్మ యొక్క ప్రాచీన సంఘము, ఈ దినాలలో ఏదో ఒక దినమున మీరు ఇదివరకెన్నడూ చూడని రీతిగా ప్రకాశించబోతుంది. (సూచనల యొక్క ప్రకటన గ్రంథము 56-0617 ).

**దైవత్వము యొక్క సంపూర్ణత కుమ్మరించబడటం**

దైవత్వము యొక్క సంపూర్ణత అనేది, ఆత్మ యొక్క కుమ్మరింపునకు వాడే వేరే పదం. పెంతుకోస్తు యొక్క సంపూర్ణత. ప్రభువైన యేసులో దైవత్వము యొక్క సంపూర్ణత సర్వశరీరము మొత్తంలో జీవించినది.

***కొలస్సీ 2:9 < ఏలయనగా దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది >***

***యోహాను 3:34 < ఏలయనగా దేవుడు తాను పంపిన వానికి కొలత లేకుండ ఆత్మను అనుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును>***

ఇది యోర్ధాను నదీ తీరమున సంభవించినది. అనగా యేసు మీదికి ఆత్మ పావురమువలె వచ్చినప్పుడు. అనగా దీని అర్ధము అతనిని అప్పుడు దేవునిగా చేయటం కాదు గానీ ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారునిగా ఉండుటకు ఆయనకు శక్తి మరియు అధికారము ఇవ్వబడినది. ఎందుకనగా ఆయన ఇమ్మానుయేలుగా జన్మించాడు అనగా మనతోనున్న దేవుడు. ఆయన క్రీస్తుగా జన్మించాడు. ***ఆయన శరీరము ధరించిన వాక్యము మరియు వాక్యమే దేవుడైయున్నాడు. (యోహాను 1:14 ).***

ఆయన యొక్క మరణ, సమాధి మరియు పునరుత్థానముల ద్వారా సంఘములోనికి దైవత్వము యొక్క సంపూర్ణత దిగివచ్చినది. వారందరూ కొంత కొలత చొప్పున ఆత్మను పొందుకున్నారు. దైవత్వము యొక్క సంపూర్ణత పలానా ఒక ప్రత్యేకమైన వ్యక్తి పొందుకొనుట కాదు కానీ, సంఘమంతా. **సహో॥ బ్రానహాం గారు తన శరీరము నందు దైవత్వము యొక్క సంపూర్ణతను పొందుకున్నారు. అనే ఒక సిద్ధాంతమున్నది, అయితే అది అబద్ధము.**

**క్రీస్తులోనున్న సర్వ శక్తి సంఘములోనికి వచ్చును**

⋆ **ప్రవక్త మాట** E -37 : దేవుడు ఇక్కడ అనగా ఈ భూమి మీద ఏదో ఒక దినమున తన కుమారులతో అదే చేయబోవుచున్నాడు. ఆయన నిన్ను ప్రక్కకు పిలిచి, సంఘమును, నీవు ఆయనకు లోబడతావా, లేదా మరియు ఆయన వాక్యము మీద నిలబడి, నమ్ముతావా మరియు ఆయన యేసుక్రీస్తు యొక్క రాకడకు ముందు సంఘములోనికి పెట్టును... ఆయన సంఘములోనికి పెడతాడు... క్రీస్తులో తాను కలిగి ఉన్న శక్తులన్నీ సంఘములోని పెట్టబడబోవుచున్నవి. ( మీరు

ఆయనను వినండి 60-0313).

**క్రీస్తులోనున్న అదే శక్తి తన కుమారులలో కూడా పెట్టబడబోవుచున్నది :**

★ **ప్రవక్త మాట** : దేవుడు ఏమైయున్నాడో, ఆయన సర్వస్వము యేసులోనికి కుమ్మరించుకున్నాడు. యేసు ఏమైయున్నాడో, అదంతా ఆయన సంఘములోనికి కుమ్మరించుకొనును. దేవుడు తన యొక్క పనిని చేయవలెనని కోరుకుంటాడు. ఆయన దానిని తన కుమారునిలోనికి పంపించాడు, ఆయన దానిని తన సంఘములోనికి పంపించాడు. నేను నా తండ్రియందును, నా తండ్రి నా యందును, మరియు నేను మీలోను, మరియు మీరు నాలోను ఉందురని మీరు ఆ దినమున ఎరుగుదురు. ఆ దినమున, ఎందుచేతననగా దేవుని యొక్క అదే శక్తి యోహోవా దేవునిలోనున్న అదే శక్తి యేసుక్రీస్తులోనికి పెట్టబడినది. యేసుక్రీస్తులోనికి ఉంచబడిన అదేశక్తి క్రీస్తు యొక్క శరీరములోనున్న తన కుమారులలోనికి కూడా పెట్టబడుతుంది.

**సంఘములోనికి శక్తి పెట్టబడబోవుచున్నది పలుకబడిన మాట :**

★ **ప్రవక్త మాట** : ఒక కుమారుని స్థానములో పెట్టుట... ఆయనను ఒక స్థలములో నుండి పైకి తీసుకొని దేవదూతల ముందు ఒక కార్యక్రమముచేసి క్రీస్తులో ఆయన యొక్క స్థానమేమిటో దానిలో అతనిని పెట్టుట. పిమ్మట ఆ వ్యక్తి అధికారమును కలిగియుండును. మీరు నన్ను ఈ రాత్రి నుండి ఒక మూఢునిగా పిలిచినా సరే, నన్ను దీనిని మీకు చెప్పనివ్వండి. నేను మీతో మాట్లాడుచున్న అదే విషయము జరుగబోవును. సంఘములోనికి శక్తి పెట్టబడబోవుచున్నది మరియు అది ఇప్పుడే వచ్చుచున్నది అనగా పరిశుద్ధాత్మ ప్రజలను ఎంతో ఎక్కువగా అభిషేకించును మరియు వారు కేవలం మాట పలికిన వెంటనే అచ్చట ఒక సృష్టి జరుగబోవుచున్నది. (మీరు ఆయనను వినండి 60-0313).

**పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి విమర్శకుల నోళ్ళు మూయబడును**

★ **ప్రవక్త మాట** : ఇప్పుడు సంఘములోనికి శక్తులు వచ్చునట్లుగా నేను చూడలేదు. నేను దీనిని ఒక వాస్తవమని ఎరుగుదును అదేమనగా నీ హృదయములో సందేహింపక ఈ పర్వతంతో మాట్లాడినచో, ఇది కదిలి వెళ్లిపోవును. అయితే నీవేదైతే చెప్పియున్నావో దానిని అవిశ్వాస పడనిచో అప్పుడు అది జరుగుతుంది. సంఘము అది ఉండవలసిన స్థానము ప్రకారంగా, పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి ద్వారా అది ఉండబోతుంది. అప్పుడు విమర్శకులు నోళ్ళు మూయబడును. అది చాలా తక్కువ కాలముగా ఉంటుంది. యేసు పర్వతమునకు అవతలి నుండి నేరుగా కల్వరికి వెళ్ళాడు. గమనించండి, అది ఎక్కువ ఆలస్యము కాదు గానీ అది ఇచ్చటనే ఉన్నది. ( మీరు ఆయనను వినండి 60-0313 ).

**దేవుడు మనలోనికి శక్తిని పంపించునప్పుడు, సమాధులలో నుండి మృతులను పిలిచెదము-ఎత్తబాటు వచ్చెను**

★ **ప్రవక్త మాట 50 :** అది చాలా శక్తి వంతముగా ఉండును, ఆ శరీరము ఈ సంఘ గుంపులోనికి వచ్చును. పిమ్మట దీనికి చెందిన మిగతా వారిని సమాధులలో నుండి లాగును. అప్పుడు పునరుత్థానము జరుగును. ఆయన యొక్క శక్తి, ఆయన యొక్క పునరుత్థానము అనగా క్రీస్తు మన మధ్య కన్పించే వరకు సంఘము మరియు క్రీస్తు ఒకరికి ఒకరు చాలా దగ్గరగా కలుస్తారు పిమ్మట మృతులను లేపి ఎత్తబాటులోనికి వెళ్లెదము. (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది 59-1217).

**సంఘమునకు క్రీస్తుకలిగిన అదే ఆత్మ కలిగి ఉండాలి లేనిచో ఎత్తబాటులోనికి వెళ్ళలేదు.**

★ **ప్రవక్త మాట** : మరియు శరీరములోనున్న అదే ఆత్మను సంఘము కూడా కలిగి ఉండాలి. లేనిచో అది తన పునరుత్థానములో కలసికట్టుగా చేరలేదు. ఆ రెండు ముక్కలూ ఒకదానికొకటి పరిపూర్ణంగా అతుకబడాలి; మరియు ఈ సంఘము పరిపూర్ణము కానిచో అనగా క్రీస్తు కలిగిన సమానమైన ఆత్మను కలిగిలేనిచో మీరు ఎన్నడూ ఎత్తబాటులోనికి వెళ్లలేరు. (హెబ్రీయులకు 7వ అధ్యాయము భాగం 2, మరియు సంఘక్రమము 57-0922).

**దేవుని ఉద్దేశ్యము సంఘములోనికి దేవత్వము యొక్క సంపూర్ణతను తీసుకురావాలని**

★ **ప్రవక్త మాట 2-3-4 :** దీనిని గూర్చి నేను ఆలోచించినప్పుడు, సంఘశాఖలు రంగము మీద నుండి వెలుపలికి పోయినట్లు నేను చూచాను. ప్రతీదీ వెళ్లిపోవుచున్నది. చూచారా? దేవుని యొక్క మహా గొప్ప ఉద్దేశ్యమును నేను చూచినప్పుడు

అనగా తనకు తానుగా ప్రత్యక్షపరచబడ్డాడు... మొదటగా ఆయన క్రీస్తులోనికి బయలుపరచబడ్డాడు. దేవత్వము యొక్క సర్వసంపూర్ణత పిమ్మట దేవత్వము యొక్క సర్వ సంపూర్ణత శరీరముగా ఆయన ప్రజలలోనికి వచ్చును. అనగా ఆయన అధికృతలను, పరిశీలనను, నాయకత్వమును కలిగి... (మర్మమైయున్న క్రీస్తు 63-0728).

**మనిషిలోనున్న దేవుడు, మనుష్యులలోనున్న దేవుడు, దేవత్వము యొక్క సర్వసంపూర్ణత సమస్త సంఘములో నివశించుట:**

★ **ప్రవక్త మాట 20-1 :** ఇది క్రీస్తులోనున్న దేవుడు, మనిషిలోనున్న దేవుడు, దేవత్వము యొక్క సంపూర్ణత మనిషిలో ఉండుట. దేవుడు ఒక మనిషిలో ఉండుట, ఇప్పుడు, మనుష్యులలో ఉన్న దేవుడు (చూచారా?), దేవత్వము యొక్క సంపూర్ణత శరీరముగా తన యొక్క సమస్త సంఘములోనికి రావటం, తనను తాను బయలుపరచుకోవటం, ఆయన వాక్యాన్ని నెరవేర్చటం. (బలవంతుడగు దేవుడు బయలుపరచబడెను 64-0699).

★ **ప్రవక్త మాట 55-2 :** దేవుడు తన యొక్క సంపూర్ణతలో ప్రజల యొక్క పాపము కొరకు మరణించాడు, ఎందుకనగా తన యొక్క సంఘమునకు పరిశుద్ధ జీవితంను ఇవ్వాలని అనగా ఆయన ఈ చివరి దినాలకొరకు ఏదైతే వాగ్దానం చేసాడో, ఈ అంత్య దినాలలో వాగ్దానం చేసిన ప్రతీదానినీ తన యొక్క సంఘంలో ప్రదర్శించుటకు, సంపూర్ణ అధికృతను కలిగి ఉండబోవుచున్నాడు. ఇప్పుడు, మీరు కొద్దిగా పిండుకోండి. గమనించండి. యేసు దేనికొరకు ప్రదర్శింపబడ్డాడు? దేవునిని చూపించుట కొరకు. **ఆయన దేవుడైయున్నాడు** ఆయన ఉండవలసియున్నాడు. ఏ మనిషీ చనిపోకున్నా ఉండుటకు ఏ ప్రవక్తా చనిపోకున్నా ఉండుటకు. ఆ ఉద్దేశ్యము కొరకే ఆయన ప్రదర్శింపబడ్డాడు. మరియు ఈ  చివరి దినాలలో వాగ్దానం చేయబడిన ప్రతీ దేవుని వాక్యము, దేవుని యొక్క సంపూర్ణతను తీసుకువస్తుంది. ( మర్మమైయున్న క్రీస్తు 63-0728).

**ఆయన తన యొక్క సంఘములోనికి మరలా, సంపూర్ణతలో తనకు తానుగా ప్రదర్శింపబడవలెనని కోరుకొనుచున్నాడు**

★ **ప్రవక్త మాట: 141 ,** ఇప్పుడు, ఈ చివరి దినాలలో ఆయన మరలా తనకు తానే తన శరీరమందు అనగా ఆత్మలో బయలుపరచబడుదును అని వాగ్దానము చేసెను చూచారా? యేసుక్రీస్తు నేడు తన యొక్క సంఘము యొక్క రూపములు బయలుపరచబడును (చూచారా?), ఆయన అదే కార్యములను చేయును అవే విషయములు చేయును, గత కాలమంతా చేసిన వాటినే చేయును. ఆయన శాశ్వతమైన వాడు, ఎన్నడూ మారడు ( క్రీస్తు తన స్వంత వాక్యమందు ప్రత్యక్షమాయెను 65-0822 ఉ॥ ).

**విలియమ్ బ్రాన్‌హాం గారు కొంత కొలత చొప్పున ఆత్మను పొందుకున్నారు, అయితే దేవత్వము యొక్క సర్వ సంపూర్ణతను పొందుకొనలేదు**

★ **ప్రవక్త మాట: 116-61,** ఈ ముగ్గురు, ఆయన చెప్పెను, భూమి మీద సాక్షమిచ్చువారు ముగ్గురు, నీళ్ళు, రక్తము, ఆత్మ: మరియు ఈ ముగ్గురు ఏకీభవించుచున్నారు. చూచారా? వారంతా ఒకటి కాదు గాని ఒక్కటిగా ఏకీభవించుచున్నారు ఎందుచేతననగా అది కొంత కొలత చొప్పుననున్న అదే ఆత్మ దేవుడు మనకు కొంత కొలత ( పరిమాణం) చొప్పున ఆత్మను అనుగ్రహిస్తాడు. ( ప్రశ్నలు మరియు జవాబులు 54-0103 సా॥ ).

★ **ప్రవక్త మాట: E-58 ,** ఇప్పుడు, దేవుడు క్రీస్తునకు కొలత లేకుండా ఆత్మను అనుగ్రహించెను అది నిజమేనా? దేవుని యొక్క సర్వ సంపూర్ణత క్రీస్తులోనున్నవి. ఆయన ఇమ్మానుయేలు దేవుడు... క్రీస్తులో దేవుని యొక్క సర్వస్వమూ ఉన్నది. మనమైతే దానిని కొంత పరిమాణం చొప్పున కలిగియున్నానము ఆయన దానిని కొలత లేకుండా కలిగియున్నాడు. పరిశుద్ధ గ్రంథము అలా చెప్పుచున్నది చూచారా? కొలత లేకుండా, మరి ఏ విధంగానూ కాదు, ఆయన దానిని పరిమితులు లేకుండా కలిగియున్నాడు. (భారతదేశపు ప్రయాణ సమాచారము 57-0126 **B** ).

★ **ప్రవక్త మాట:** E-82, మీరు మాకు కొలత  చొప్పున ఆత్మను అనుగ్రహించారు అయితే అతనికి కొలత లేకుండా ఆత్మను అనుగ్రహించారు. ( అంతరంగ పురుషుడు 52-1212 ).

★ **ప్రవక్త మాట:** E-48, యేసు దేవుని కుమారుడు, సృష్టించబడిన దేవుని కుమారుడు దేవుడు మరియను కమ్ముకొనియున్నాడు పిమ్మట ఆమె లోపల ఒక రక్తమును సృష్టించియున్నారు. అదియే క్రీస్తు యేసు అను కుమారుని బయటకు తెచ్చినది. దేవుడు క్రిందకి దిగివచ్చి పిమ్మట ఆయనలో జీవించాడు: ఆయనలో దైవత్వము సర్వపరిపూర్ణ శరీరముగా నివసించెను. 1 తిమోతి 3:16 చెప్పుచున్నది, నిరక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది: దేవుడు శరీరమందు

ప్రత్యక్షమాయెను దేవదూతలకు కనబడెను మరియు పరమునకు ఆరోహణమాయెను.

ఓ, దేవా.... ఒక ప్రవక్త కాదు గానీ దేవుడే స్వయముగా శరీరముగా మారి మన మధ్య జీవించెను అచ్చట ఆయన ఇమ్మానుయేలుగానున్నాడు పరిశుద్ధాత్మ ఇతనిని ఇమ్మానుయేలుగా పిలిచినది అనగా దేవుడు మనకు తోడైయున్నాడు అని అర్థము. అయితే ఇప్పుడు అదే ఆత్మ దేవుడు మనలోనున్నాడు మనము దానిని కొంత పరిమాణపు కొలత చొప్పున పొందుకొనియున్నాము: ఆయనైతే దానిని కొలత (లేక) పరిమాణం లేకుండా పొందుకున్నాడు. ఆయనలో దేవత్వము యొక్క సంపూర్ణత నివసించుచున్నది. దేవునిలోనున్న సమస్తమూ ఆయన క్రీస్తులో కుమ్మరించెను మరియు క్రీస్తులోనున్న సర్వస్వమూ సంఘములోనికి కుమ్మరించబడెను. ఆమేన్ " ఆ దినమున నేను తండ్రి యందును, మరియు నా యందు తండ్రియునూ మరియు నేను మీ యందునూ, మీరు నా యందును ఉన్నామని తెలుసుకొందురు. ( సమావేశములను కలిగియుండుట 60-0608 ).

⋆ **ప్రవక్త మాట: E-8,** ఆయనలో దేవత్వము యొక్క సర్వసంపూర్ణత శరీరముగా నివసించెను. దేవుని యొక్క సర్వస్వము క్రీస్తులో ఉండెను. అయితే మీరు ఆ ఆత్మను కొంత మాత్రమే కలిగియున్నారు. ఆయనైతే దానిని కొలత లేకుండా కలిగియున్నాడు. (లోపలి తెర 56-0121).

2వ కొరింథి 1:21 -22 <మీతో కూడ క్రీస్తునందు నిలిచియుండినట్లుగా మనము స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే ఆయన మనకు ముద్ర వేసి, మన హృదయములో మనకు ఆత్మ అను సంచకరవును అనుగ్రహించియున్నాడు.>

కొలస్సి 1-19-21 <ఆయన యందు సర్వ సంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమునూ అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను. మరియు గతకాల మందు దేవునికి దూరస్థులను, మీ దుష్ క్రియలవలన మీ మనస్సులో విరోధభావముగలవారునై యుండిన మిమ్మును కూడ.....>

# తలరాయి - పరిపూర్ణ ప్రేమ - కుమ్మరింపు

నేడు వర్తమానములోనున్న అధిక సంఖ్యాకులైన సేవకులు మరి ముఖ్యముగా అబద్ధపు ఉరుములు బోధకులు బోధించుచున్నదేమనగా ఇదివరకే మనము మూకుడు రాయిని లేక తల రాయిని పొందుకున్నామని మరియు ఇది వరకే పరిపూర్ణ ప్రేమను కూడా పొందుకున్నామని. వారు అట్టి బోధనలను రెండు రకాలైన విషయాలను ఆధారం చేసుకొని ఊహించుచున్నారు : అవి ఏవనగా :

1. క్రీస్తే వాక్యము మరియు సంఘము యొక్క శిరస్సు అని.

2. దేవుని యొక్క పరిపూర్ణ వాక్యం మలాకీ 4:5,6 యొక్క ప్రవక్త ద్వారా పునరుద్ధరించబడినదని. ఆ రీతిగా వధువు వాక్యము ద్వారా మరియు తల రాయి ద్వారా మూత పెట్టబడినదని.

అయితే గమనించండి, క్రీస్తు నిశ్చయముగా వాక్యమైయున్నాడు. వాక్యము నిజముగా ప్రవక్త ద్వారా పునరుద్ధరించబడినది మరియు ప్రవక్త కూడా తనకు తానుగా వాక్యము ద్వారా పునరుద్ధరించబడియున్నాడు మరియు అతడు స్వయముగా చెప్పినదేమనగా తలరాయి అనగా పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి మరియు అది ఒక సహజాతీతమైన సంఘమును ఉత్పత్తి చేస్తుందని.

#### తలరాయి అనగా పరిశుద్ధాత్మయే

⋆ **ప్రవక్త మాట:** 140, మనము ఆ యొక్క తల రాయికి అతుకుకొనవలసియున్నాము. **ఆ తలరాయియే పరిశుద్ధాత్మ అయి ఉండవలసియున్నది** క్రీస్తు : మరియు మనలో ప్రతీ ఒక్కరమూ ఆ యొక్క పరిశుద్ధాత్మ యొక్క అయస్కాంతమును పొందుకొనవలసియున్నాము. ఆ రాయి ఆ స్వరూపమును కొట్టినప్పుడు, ఆ సంఘము దానివద్దకు పరుగెత్తును. ఆమె మరలా తనయొక్క మహిమలోనికి అనగా పరిశుద్ధుల యొక్క ఎత్తబాటులోనికి ఆ దినముగుండా వెళ్లును. (దానియేలు యొక్క డెబ్బది వారములు 61-0806 ).

### తలరాయి యొక్క చలింపచేయు యంత్రములు - పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి

★ **ప్రవక్త మాట:** 116, ఆ సంఘము యొక్క చలింపచేయు సామాగ్రి పరిశుద్ధాత్మ యొక్క మరలా నింపుటయైయున్నది అనగా మనము ఆ యొక్క తలరాయి వధువును ఐక్యము చేయుటకు వచ్చుచుండగా మనము కూడా కొంత కొలత చొప్పున పని చేశాము. అయితే ఆ యొక్క శిరస్సు మరియు శరీరము కలసికట్టుగా ఉన్నప్పుడు ఆమెను అదే విధముగా పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తితో లేపును... అప్పుడు మృతులు కూడా అనగా వందల సంవత్సరాల క్రితము క్రీస్తునందు చనిపోయిన వారు కూడా ఆయన యొక్క పరిశుద్ధత సౌందర్యములో లేచి ఆకాశములు గుండా ప్రయాణించుదురు. చలింపచేయు లేక కదిలింపచేయు యంత్రము పరిశుద్ధాత్మయే (యేసుతో నేను ఏమి చేసెదను 63-1124 ఉ॥ ).

### ప్రత్యక్ష పరచబడిన దేవుని కుమారులు - తలరాయి - పరిశుద్ధాత్మ

★ **ప్రవక్త మాట:** 19, నా సహోదరుడా నాకు చెప్పుము, నా సహోదరి నాకు చెప్పుము ఇప్పుడున్న ఈ సమయము గాక ఇంకా ఏ సమయములో దేవుని కుమారులు ప్రత్యక్ష పరచబడుదురు? చరిత్రలో ఈ సమస్త ప్రకృతి విమోచింపబడి, బయలుపరచబడే ఈ సమయము ఎప్పుడు జరిగినది? ... ఎందుకు, ఆ యొక్క ప్రాయశ్చిత్తమునకు ముందుగా, పరిశుద్ధాత్మ కుమ్మరింపబడే ముందుగా... బయలుపాటు ఉండజాలదు. అది ఈ సమయము వరకు వేచి ఉండవలసియున్నది ఇప్పుడు, సమస్త విషయాలు తేబడినవి, వచ్చుచున్నవి, తలరాయి కొరకు మలచబడుచున్నది, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు మలచబడుచున్నవి, దేవుని యొక్క ఆత్మ ఈ మనుషులలోనికి వచ్చుచున్నది, చాలా పరిపూర్ణముగా, వారి యొక్క పరిచర్య క్రీస్తువలె దగ్గరగా ఉండును అనగా అది ఆయనతో కలిసి మరియు సంఘముతో కలిసేంత వరకు. ( పుత్ర స్వీకారము 60-0522 సా॥ ).

### తలరాయి - వధువు యొక్క పరిచర్య - యేసు.

★ **ప్రవక్త మాట:** 192, మనకు తెలిసినదేమనగా యేసు క్రీస్తుతో తోడుగా ఉండి, అగ్ని స్తంభము ద్వారా ఆయనను అభిషేకించిన అదే పరిచర్య ఈనాడు సంఘముతో కూడా ఉన్నది... తలరాయి మరలా వచ్చుటకు యేసు క్రీస్తు యొక్క పరిచర్య మనకు అవసరం. అనగా యేసు చేసి, విడిచి వెళ్ళిన అదే పరిచర్యలోనికి సంఘము మరలా ప్రవేశిస్తుంది. ( నెరవేరుటకు ఇది మనకు వచ్చెను 61-1001 ఉ॥ ).

### తలరాయి - అతీతమై సంఘము లేక ఉన్నతమైన సంఘము.

★ **ప్రవక్త మాట:** 119-4, ఈ కడవరి దినాలలో నిజ సంఘ వధువు తల రాయి వద్దకు వచ్చును, ఆమె ఒక మహోన్నతమైన సంఘముగా, ఒక మహోన్నతమైన జనముగా ఆవిర్భవించును, వారు ఆ యొక్క గొప్ప తలరాయిని సమీపించుచుండగా, వారు ఆయన వలె ఉందురు ఆయనతో ఏకమయ్యే క్రమములో వారు ఆయన యొక్క స్వంత స్వరూపములో ఉందురు. వారు ఒకటిగా ఉందురు, వారు జీవము గల దేవుని వాక్యము యొక్క ఖచ్చితమైన బయలుపాటుగా ఉందురు. ( పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 సా॥ ).

### క్రీస్తు - మూల రాయి ద్వారా లేదా తలరాయి - ఏడవ సంఘకాల దూత - ఆత్మ యొక్క శక్తి.

★ **ప్రవక్త మాట:** 50, లేఖనము చెప్పుచున్నదేమనగా యేసే ఆ యొక్క ముఖ్య మూల రాయి మరియు తల రాయి అని... ఏడవ సంఘకాల దూత పిల్లల యొక్క విశ్వాసమును తండ్రుల వైపు తిప్పును. అనగా దీనిని మరో మాటలో చెప్పాలంటే సంఘమును మరలా ఆత్మ యొక్క శక్తితో పునర్నిర్మించటం. “ శక్తి చేత కాదు, బలము చేత కాదు, అయితే నా యొక్క ఆత్మ ద్వారానే,” అని ప్రభువు చెప్పుచున్నాడు సంఘశాఖ ద్వారా కాదు, సంస్థ ద్వారా కాదు, అయితే పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు, సంఘమును ఈ కడవరి దినాలలో బయటకు తెచ్చును. (కృపా వర్తమానము 61-0827 ).

### తలరాయి - పరిశుద్ధాత్మ సంఘమును మూత పెట్టును - ప్రేమ, ఏడు సద్గుణాలు తర్వాత ప్రేమ ద్వారా ముద్రించబడును

★ **ప్రవక్త మాట:** 47-1, ఏడు ఉరుముల ద్వారా ఆ పిరమిడ్‌కు మూత పెట్టబడినది ఆ పిరమిడ్ యొక్క వర్తమానము మీకు గుర్తున్నదా? అదియే తలరాయి అది ఏమి చేయును? పరిశుద్ధాత్మ ప్రతీ వ్యక్తి మీదకు వచ్చి, మూత పెట్టి ముద్రించబడును


అనగా మన విశ్వాసమునకు నీతి, మరియు దైవభక్తి మరియు విశ్వాసము మొ॥ అతుకబడవలెను. మనము ఏడు విషయములను పొందుకొనే వరకు అవి ఒక్కొక్కటి అతుకబడవలసినదే మరియు ఆ యొక్క ఏడవది ప్రేమ అనగా దేవుడే. ఆ రీతిగా ఆయన ప్రతీ ఒక్కరిని నిర్మించును. ఆయన అతనిని మూతపెట్టి మరియు పరిశుద్ధాత్మ ద్వారా అతనిని ముద్రించాడు. (అయ్యా, అంతమునకు సూచన ఇదేనా? 62-1230, సా॥ ).

**ఐక్యత, దైవిక ప్రేమ-గొప్ప కార్యములు**

⋆ **ప్రవక్త మాట**: E-5, నేను ఆ యొక్క మాటలు పలుకుటకు ప్రేరేపించబడ్డాను మరియు దానిని చెప్పాను అనగా ఏదో ఒక మహిమకరమైన దినమున, సంఘములోనున్న ఆ యొక్క అన్ని వరములు ఆ యొక్క దుప్పటిలో ఉన్నట్లుగా అమర్చబడును. మరియు పరిశుద్ధాత్మ తనకు తానుగా దైవిక ప్రేమ యొక్క నియంత్రణలోనికి తీసుకొనెను అనగా ఇప్పుడు రోగులు స్వస్థపడెదరు, గుడ్డివారు చూచెదరు, కుంటివారు నడిచెదరు, మరియు వారి మీద చేతులుంచి ప్రార్థన చేయకుండానే బాగుపడెదరు. ఇదంతా ఒక గొప్ప ఐక్యముగా ఉంటుంది. (పిమ్మట యేసు వచ్చెను 57-0407 సా॥ ).

**పిరమిడ్ - తలరాయి**

**సహో॥ విలియం బ్రాన్‌హాం గారు గీచిన తలరాయి - పిరమిడ్ రేఖా చిత్రము**




దేవుని ప్రవక్త యొక్క పిరమిడ్ యొక్క ప్రసంగం అనేది కడవరి దినాలలో, పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపును గూర్చి దేవుని యొక్క ప్రణాళికను మనకు తెలియజేస్తుంది. మరియు ఆయన యొక్క ఈ ప్రసంగము రాబోవుచున్న “మూత

రాయి లేదా తలరాయి"కు మాదిరిగానున్నది గమనించండి, క్రీస్తులోనున్న పై ఏడు సద్గుణాలు ( చిత్రములో చూపించిన రీతిగా ) ఆయన యొక్క దైవ సంబంధమైన స్వభావము అనేది వ్యక్తిగతంగా ప్రతీ ఒక్కరిలోనూ ఉండాలి (ఆ తలరాయి మన మీదకు వచ్చే ముందుగా వ్యక్తి గతముగా ప్రతీ ఒక్కరిలోనూ ఆ ఏడు సద్గుణాలు కలిగియుండవలెను.

ఒక పరిపూర్ణ మనవుని స్వరూపము అనే వర్తమానములో ప్రవక్త బోధించినదేమనగా సమస్త సంఘము మరియు ప్రతీ వ్యక్తి ఆ రాబోవుచున్న తల రాయి అయిన పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపులోనికి ఎలా ప్రవేశించవలెనో బోధించియున్నారు.

**దయ- ప్రేమ - తలరాయి వచ్చుచున్నది**

★ **ప్రవక్త మాట:** 45-5, పిమ్మట... ఇప్పుడు, మీరు వచ్చుచున్నారు తరువాత చేర్చబడబోవునది ప్రేమ లేక దయ. అదియే మూత రాయి ఈ దినాలలో ఏదో ఒక దినమున సంఘములోనికి... (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014, ఉ॥ ).

**తలరాయి కొరకు ఏడు సద్గుణాలు ఎదురుచూస్తున్నవి-తలరాయి**

★ **ప్రవక్త మాట: 47-1,** ఇప్పుడు, ఆ భవనములో సద్గుణం అనేది, ఈ యొక్క కట్టడమును కట్టుచున్నది, ఈ యొక్క నిర్మాణమును కట్టుచున్నది (చూచారా?), ఆ నిర్మాణము ప్రారంభమైనది మరియు దాని పునాది విశ్వాసము మీద, సద్గుణం, జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, దైవభక్తి, సహోదర ప్రేమ. ఇప్పుడు అవి ఏమి చేయును? పిమ్మట వారు ప్రేమ అనే తలరాయి కొరకు ఎదురుచూచుచున్నారు; ఎందుకనగా దేవుడు ప్రేమయైయున్నాడు మరియు అతడు నియంత్రిస్తాడు మరియు ఈ విషయాలలో ప్రతీ ఒక్క దానికి ఆయనే బలమైయున్నాడు అవునండి. ఖచ్చితముగా ఇచ్చట. ఖచ్చితముగా ఇచ్చట. చూచారా? ఇచ్చట అన్నీ క్రియల మధ్యన నేను పొందుకున్నాను మరియు ఇచ్చట చిన్న తరంగాలు వచ్చుచున్నవి అది ఏమిటి? పరిశుద్ధాత్మ క్రీస్తు ద్వారా రావడం (చూచారా?), పరిశుద్ధాత్మ ఈ అన్నింటికి పైగా పరిశుద్ధాత్మ కలిసికట్టుగా కొట్టి నేర్పుచూ అతికించుచున్నది. దీనిని నిర్మించుచున్నది? తలరాయిని మూత పెట్టుట కొరకు అది మరలా ఏమి చేయును? అది ఏడు సంఘకాలముల గుండా మరియు ఏడు సంఘ వర్తమానికుల గుండా ప్రదర్శించును లేక బయలుపడును (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥ ).

**దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ బాప్తిస్మ ముద్ర, సద్గుణాలు, సజీవమైన గుడారము**

★ **ప్రవక్త మాట: 48,** పిమ్మట ఇచ్చట పేతురు చెప్పుచున్నదేమనగా ఈ ఏడు విషయాలలో మొదటిది విశ్వాసము, సద్గుణము (అవి వచ్చుచున్నవి, చూచారా?), జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, దైవభక్తి, సహోదర ప్రేమ మరియు సహోదర దయ మరియు పిమ్మట దేవుని ప్రేమ అనగా పరిశుద్ధాత్మయే ఒక వ్యక్తిలో క్రీస్తు పరిశుద్ధాత్మ రూపముగా నీలోనికి రావటం అనగా నిజ పరిశుద్ధాత్మ బాప్తిస్మములోనికి మరియు నీలోనికి ఈ సద్గుణాలను ముద్రించటం పిమ్మట గుడారముగా పిలువబడే భవనములోనికి దేవుడు వచ్చి నివశించుట. సజీవమైన దేవుని యొక్క సజీవమైన గుడారపు స్థలము. (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014, ఉ॥ ).

**సద్గుణాలు, పరిశుద్ధాత్మ నీ మీదకు రావటం-సజీవశిల్పం**

★ **ప్రవక్త మాట: 48-2,** ఈ విషయాలను ఒక మనిషి పొందుకున్నప్పుడు అప్పుడు ఆయన మీదకు పరిశుద్ధాత్మ వచ్చినట్లు అర్థం. అప్పుడు నీవు భాషలతో మాట్లాడతావు. మరియు దేవుడు కలిగియున్న ప్రతీ వరమును నీవు కూడా ప్రయోగించగలవు నీవు దానిని చూడలవు అయితే నీలోనికి ఈ సద్గుణాలన్నియు వెళ్లువరకు, నీవు ఈ నిజమైన విశ్వాస పునాదికి అవతలనున్నావు అయితే ఈ సద్గుణాలు లోపటన పెరుగుతూ ఉన్నచో దానికి నీవు అతుకబడుతూ ఉండగా అప్పుడు నీవు సజీవ శిల్పముగా ఉందువు. నీవు ఒక సజీవమైన, కదిలే బొమ్మగా ( విగ్రహం ) ఉందువు. (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥ ).

**దేవుడు లోపట నివసించే ఒక గృహము**

★ **ప్రవక్త మాట: 49 -3**, ఇప్పుడు, అదియే దేవుడు లోపట నివశించే గృహము అయితే ఒక గోపురము మీద పెద్ద

వ్రేలాడతీయబడిన గంటతో ఆ భవనము మీద (చూచారా?), " నీవు నాకు ఒక శరీరమును అమర్చితివి" దేవుడు లోపట నివశించే ఒక శరీరము, దేవుడు లోపట నడవగలిగే, దేవుడు లోపట చూడగలిగే దేవుడు లోపట మాట్లాడగలిగే, దేవుడు లోపట పనిచేయగలిగే శరీరము (ఆమేన్ ), దేవుని యొక్క సజీవమైన పరికరం. దేవుడు నీ లోపటికి రెండు అడుగులు నడుచుట మహిమ. " నీతిమంతుని యొక్క అడుగుజాడలు దేవుని ద్వారా ముందుగానే క్రమపర్చబడినవి." దేవుడు నీ లోపట నడుచుచుండుట. మీరు మనుష్యులందరి చేత చదవబడే సజీవ పత్రికలవలె ఉందురు. మరియు క్రీస్తులోనున్న అదే జీవము మీలోనున్నచో, క్రీస్తు కలిగియున్న అదే జీవితమును మీరు కూడా జీవించెదరు ( ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥ ).

**ఏడు సద్గుణాలను పొందుకొనుటఅదే ఎత్తబాటులోనికి వెళ్లే సంఘము.**

★ **ప్రవక్త మాట: 50-4,** ఇప్పుడు, పాదములు, మీరు చేతులుగానున్నారు చెవులు, మీరు కళ్ళుగా ఉన్నారు చూచారా? అయితే ప్రతీ కాలములోనూ ఈ విషయములను దేవుడు తన సంఘములోనికి పెట్టియున్నాడు మరియు దీనిని క్రమములో పెట్టుట ద్వారా ప్రతీ వ్యక్తి ఈ లక్షణాలను కలిగియున్నాడని చూపించుచున్నాడు. మరియు ఇది పూర్తియైనప్పుడు దేవుని యొక్క సంఘము ఎత్తబాటులోనికి వెళ్లును. మహిమ. నా భావము గ్రహించారా మీరు అచ్చటనున్నారు అచ్చట ఆ సంపూర్ణ విషయమున్నది. ( ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥ ).

**పరిశుద్ధాత్మ రాజ్యములోనికి తలరాయి వారిని ముద్రించును.**

★ **ప్రవక్త మాట: 51-5,** మీరు ముద్రించబడియున్నారు. ముద్ర అనగా ఇరు వైపులా చూపించును మీరు వెళ్లుచున్న లేక వచ్చుచున్న వారు అదే ముద్రను చూచెదరు మీరు అచ్చటనున్నారు, చూచారా? ఒక స్త్రీ లేక పురుషుడు దీనిని పొందుకున్నప్పుడు ఆ తలరాయి క్రిందికి దిగి వచ్చి పిమ్మట వారిని పరిశుద్ధాత్మ యొక్క రాజ్యములోనికి ముద్రించును. ( ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ఉ॥ ).

**దేవుని యొక్క గుడారము : జన్మించిన సద్గుణాలు సజీవ స్వరూపము.**

★ **ప్రవక్త మాట:** పిమ్మట ఆ వాక్యము ఇచ్చటకు వచ్చి, ఇచ్చటనున్న ప్రతీ వ్యక్తి ద్వారా తనకు తానుగా బయలుపడును (చూచారా?), మరియు జీవము గల దేవుని యొక్క ఒక సజీవ, సంపూర్ణ గుడారముగా తయారుచేయును, క్రైస్తవ్యము యొక్క ఒక నడిచే, సజీవమైనట్టిది. క్రీస్తు ఏమైయున్నాడో, ఈ ప్రజలు కూడా అదే అయియున్నారు ఎందుచేతననగా ఆయన యొక్క జీవము ఇచ్చటనున్నది; వారు క్రీస్తులోనున్నారు మరియు వారి యొక్క జీవము మృతి చెంది, దేవుని ద్వారా క్రీస్తులో మరియు పరిశుద్ధాత్మ ద్వారా దాచబడియున్నారు. 1 కొరింథి 12. అది నిజము. చూచారా? నీకు నీవుగా చనిపోయినట్లుగా లెక్కించుకొందువు పిమ్మట సద్గుణము మరియు ఈ మిగతా విషయాలు నీకు అమర్చబడును అనగా నీవు దేవుని యొక్క సజీవ, సంపూర్ణ స్వరూపముగా తయారయ్యే వరకు (ఒక పరిపూర్ణ మానవుని స్వరూపము 62-1014 ).

**ముద్రించుటకు ముందుగానే క్రైస్తవులలో ఏడు సద్గుణాలు.**

★ **ప్రవక్త మాట: 16-1,** ఇప్పుడు పరిశుద్ధాత్మ వారిని ముద్రించుటకు ముందుగానే ఈ విషయాలను ఇచ్చట సంపూర్ణముగా క్రైస్తవునిలో ఉండవలెను, అనగా ఈ పై కప్పు మీదకు అది దిగి వచ్చుటకు ముందుగా మరియు ఒక సంపూర్ణ అంశముగా తయారయ్యేంత వరకు ( దేవదూషణకరమైన నామములు 62-1104 ఉ॥ ).

**పరిశుద్ధాత్మ ముద్రించే సంఘము- అటు పిమ్మట ఎత్తబాటు.**

★ **ప్రవక్త మాట: 20-30,** పరిశుద్ధులు నిద్రిస్తున్నారు, ఎదురుచూస్తున్నారు, ఎదురు చూస్తున్నారు, ఎదురుచూస్తున్నారు, ఎదురుచూస్తున్నారు, (చూచారా?) ఈ కాలము వరకు, అయితే పరిశుద్ధాత్మ అతి వేగముగా క్రీస్తు నుండి కుమ్మరింపబడి వచ్చును సంఘమును ఎత్తబాటులోనికి వెళ్లును. అది దేవుని యొక్క సంపూర్ణ పరిమాణముగా ఉండును, క్రీస్తు కొరకు ఒక వధువుగా, అన్ని విషయములకు ఒక శిరస్సుగా మీరు ఇప్పుడు నన్ను వెంబడించుచున్నారా? (దేవదూషణకరమైన నామములు 62-1100, ఉ॥ ).

**సద్గుణాలు అమర్చబడిన పిమ్మట పరిశుద్ధాత్మ తలరాయి వచ్చును**

⋆ **ప్రవక్త మాట: 22-3,** మరియు ఇప్పుడు, వ్యక్తులలో ఉన్నట్లుగా ఈ సద్గుణాలు మరియు విషయాలు అనగా (జ్ఞానము మరియు ఆశానిగ్రహము)-- మన విశ్వాసమునకు అమర్చబడును పిమ్మట ఆ తలరాయి వచ్చునపుడు, పరిశుద్ధాత్మ దీనిని కలిసికట్టుగా అతికించును అచ్చటే ఆ పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఉన్నది. అందుచేతనే ఇది ఈ దినమున ఎంతో తక్కువగానున్నది. (దేవదూషణకరమైన నామములు 62-1104, ఉ॥ ).

# కడవరి వర్షం - కుమ్మరింపు

1974వ సంవత్సరములో అబద్ధపు ఉరుముల వారితో ప్రారంభమైన తప్పుడు, భిన్నమైన సిద్ధాంతం ఏమనగా కడవరి వర్షం ఇది వరకే వచ్చియున్నదని. వారి భావార్థమేమనగా ప్రవక్త బ్రతికియుండగానే అది వచ్చియున్నదని. అయితే దానిని గూర్చి ఆయన వర్తమానము మాత్రమే చెప్పాడు మరియు దానిని గూర్చి వ్రాయబడిన దేవుని సజీవ వాక్యమును ఎత్తి చూపాడు అయితే కడవరి వర్షము ఇది వరకే వచ్చినదని ఆవిర్భవించిన ఈ భిన్నమైన బోధ ప్రవక్త చెప్పిన ఒక ఈ క్రింది కొటేషన్ మీద ఆధారపడి తయారుచేశారు:

⋆ **ప్రవక్త మాట:** 109-3, ఆ వర్షము అది శీఘ్రముగా రాబోవుచున్నది; నా భావమేమనగా ఆ నిజ వర్షము...అది వచ్చువరకు నేను జీవించి దానిని చూచెదనని నేను నిరీక్షిస్తున్నాను...అది ఆదిలో ఆరీతిగానే ఒక సజీవ వాక్యముగా ఉండగలదు. దేవుని యొక్క పలుకబడిన మాట శక్తిని కలిగిఉంటుంది. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318, సా॥ ).

పై ప్రవక్త మాటను బాగా పరిశీలించినచో వారి యొక్క భిన్నమైన బోధను పై మాటయే బయలుపరుస్తున్నది ప్రవక్త చాలా స్పష్టముగా చెప్పుచున్నదేమనగా: "ఆ వర్షము అతి శీగ్రముగా రాబోవుచున్నది" అని. కావున ఇప్పుడు వారు అనుకొనుచున్నట్లుగా అది కేవలం ఒక వర్తమానమైనచో దానిని అతడు పై మాట చెప్పినదానికి కొన్ని సంవత్సరాలు ముందుగానే అనగా 1933లోనే ఆ "కడవరి వర్షము" అను వర్తమానమును బోధించేసాడు కదా అని!

"అది ఆదిలో ఏలాగున్నదో, ఆలాగే సజీవ దేవుని వాక్యముగా ఉండగలదు" దీని యొక్క సాధారణ అర్థమేమనగా సంఘము పెంతుకోస్తు వద్ద ఆదిలో ఏలాగున్నదో ఆలాగే మరలా పరిశుద్ధాత్మ యొక్క శక్తితో సువార్తను ప్రదర్శించుట అని అర్థము ఒక వేళ ఇది ఇలా కానిచో అప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు తనకు తానుగానే, అదే వర్తమానముకు పరస్పర వైరుధ్యముగా మాటలాడినట్లుగా అర్థము, అదేమనగా పలుకబడిన మాటయే మూలవిత్తనము అను వర్తమానములో ఆయన దానిని గూర్చి చెప్పిన మాటకు విరుద్ధమని అర్థము.

**కడవరి వర్షము కుమ్మరింపబడుట**

⋆ **ప్రవక్త మాట:** E-42, ఆ దినమున తొలకరి వర్షము మరియు కడవరి వర్షమును కుమ్మరించెదనని నీవు వాగ్దానము చేశావు మరియు సూచనలు మరియు అద్భుతాలు నీ ప్రజల మద్య మరలా జరుగునని నీవు చెప్పావు తండ్రి, నీవు దీనిని వాగ్దానము చేశావు మరియు మీ యొక్క మాటలు సత్యమని మాకు తెలుసు. (వారి నేత్రములు తెరువబడిన పిమ్మట 50-0420).

**కుమ్మరింపు-కడవరి వర్షము-యూదులు, అన్యులు**

⋆ **ప్రవక్త మాట:** E-35, దేవుడు తాను వాగ్దానము చేసిన అనగా అన్యజనుల సంఘం మీదకు తన యొక్క ఆత్మను కుమ్మరించెదనని నెరవేరబోవు ఆ దినములోనే మనము జీవిస్తున్నాము. ఆయన ఆ యొక్క పెంతుకోస్తు ప్రారంభదినాన ఆయొక్క హెబ్రీ సంఘం మీదకు తన యొక్క ఆత్మను కుమ్మరించాడు. ఆయన చెప్పెను, "తొలకరి వర్షము మరియు కడవరి వర్షము ఉండునని ". రెండు రకాలైన ప్రజలు, యూదులు మరియు అన్యులు మరియు ఈ చివరి దినాలలో ఆయన యొక్క ఆత్మను అన్యజనుల సంఘం మీదకు కుమ్మరించబోవుచున్నాడు. (గోడమీద చే వ్రాత 56-0902).

★ కడవరి వర్షము ద్వారా విశ్వవ్యాప్తముగానున్న సంఘము తుడిచిపెట్టబడబోవుచున్నది

★ **ప్రవక్త మాట:** E-36, ఆ ప్రవక్త చెప్పినదేమనగా తొలకరి వర్షము మరియు కడవరి వర్షము ఉండునని; అయితే ఆ కడవరి వర్షములో మరలా తొలకరి వర్షము కడవరి వర్షము కలసికట్టుగా వచ్చును--విశ్వవ్యాప్తముగానున్న ఆ మహా గొప్ప సంఘము ప్రపంచం యొక్క ఈ చివరి నుండి ఆ చివరి వరకు తుడిచివేయును మహాగొప్ప వర్తమానము, మహాగొప్ప సూచనలు మరియు అద్భుతములు సంఘము ద్వారా జరుగును. దానియేలు చెప్పినదేమనగా దేవునిని ఎరిగిన ప్రజలు బలముకలిగి గొప్ప కార్యములు చేయుదురు మనము ఖచ్చితముగా అటువంటి దినములలోనే ఇప్పుడు జీవిస్తున్నాము. (మరియ యొక్క విశ్వాసము 61-0121).

**మనము ఇప్పుడే కడవరి వర్షములోనున్నాము-అది బుద్ధిహీనత**

★ **ప్రవక్త మాట: 45-1,** ఇప్పుడు, మనము అధికముగా వినుచున్నదేమనగా, చాలా సంఘశాఖలు మరియు వారంతా మాటలాడుచున్నదేమనగా మనము ఇప్పుడే కడవరి వర్షములోనున్నామని అయితే అది బుద్ధిహీనత. **అటువంటిది ఇంకా లేదు**. ఇప్పుడు, ఓ, ఏదో ఒకటి జరగబోవుచున్నది అది నా ముందు జరగబోవుచున్నట్లు నేను చూడగలను. చూచారా? ఆమేన్. ఇది సత్యమని నాకు తెలుసు; ఇది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318 ఉ॥ ).

**కడవరి వర్షము-కుమ్మరింపు-నిలకడ.**

★ **ప్రవక్త మాట:** E-14, పిమ్మట, ఈ చివరి దినాలలో, ఆయన తన యొక్క సార్వభౌమ కృపలో, ఆయన అంత్య దినాలలో వాగ్దానము చేసిన రీతిగా...నేను నా యొక్క ఆత్మను కుమ్మరించెదను...” తొలకరి వర్షము మరియు కడవరి వర్షము ఉండబోవును; మరియు ఈ కడవరి దినాలలో, ఆయన తన ప్రజల కొరకు ఒక మహా గొప్ప ఆశీర్వాదమును పంపును. శత్రువు వరదవలె వచ్చునప్పుడు, నేను నా యొక్క నిలకడను దానికి విరుద్ధముగా లేపెదను. చూచారా? (ప్రభువు యొక్క దూత 51-0718).

**పెంతుకోస్తు పునరాగమనము-కడవరి వర్షము**

★ **ప్రవక్త మాట: 100, ...**ఆయన ఈ కడవరి దినములలో అనగా దేవుని యొక్క కడవరి వర్షములలో వచ్చునపుడు, తొలకరి వర్షము మరియు కడవరి వర్షము మరలా బయటకు కుమ్మరించబడును. ఆయనను గూర్చి ఏ రీతిగానైతే ప్రవచించబడినదో ఖచ్చితముగా ఆయన ఆ రీతిగానే వస్తాడు:“సాయంకాలమందు వెలుగు కలుగును” ఏమి జరగబోవుచున్నది? ఇమ్మానుయేలు అదే కుమారుడు, అదే వెలుగు, అదే దేవుడు అనగా ఆ పెంతుకోస్తు దినమున తన స్వంత శరీరముతో నివశించుటకు తన ప్రజలలోనికి వచ్చిన దేవుడు, అదే రీతిగా ఈ కడవరి దినములలో వచ్చును ఎందుచేతననగా సాయంకాలమందు వెలుగుకలుగును అది ఏమిటి? ఒక సూచన, ఒక శాశ్వతమైన సూచన: దేవుడు మనతోనుండుట, దేవుడు మనలోనుండుట, దేవుడు మన ద్వారా, మనిషి మరియు దేవుడు కలిసి ఒకటిగా మారిపోవుట. (అతీతమైన సూచన 59-1227, ఉ॥ ).

**కడవరి వర్షము కొరకు సిద్ధపాటు కలిగియుండుడి**

★ **ప్రవక్త మాట: 62-1,** తండ్రియైన దేవా, ఇప్పుడు కనికరము చూపించండి మరియు మేమందరమూ ఆ యొక్క గొప్ప రక్షణ క్రిందకు వెళ్లుదుముగాక ఆ యొక్క ఓడలోనికి మరియు ఆ యొక్క కడవరి వర్షము కొరకు సిద్ధపడుదుముగాక, దానిని మేము యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ॥ ).

★ **ప్రవక్త మాట: 64-3,** మురే, అనగా ఉపదేశం. మరోమాటలో చెప్పాలంటే అది ఉపదేశపు వాన మరియు కోత వర్షము ఇప్పుడు మనము ఉపదేశపు వర్షమును కలిగియున్నాము మరియు ఇప్పుడు కోత వర్షమునకు సిద్ధమగుచున్నాము. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318 ఉ॥ ).

**కడవరి వర్షము కొరకు ఎదురుచూచుట**

★ **ప్రవక్త మాట: 61-3;** విత్తబడిన ఈ విత్తనములు కడవరి వర్షము పడుటకొరకు ఎదురుచూచుచున్నవి, తండ్రీ ఇప్పుడు మేము ప్రార్థించుచున్నాము, ఎదురుచూచుచున్నాము... యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలమును పొందుదురు. దేవా, వాక్యమునకు ముందుగా మేము పరుగెత్తలేము; వాక్యముతోనే నిలిచియుండెదము. దీనిని ప్రసాదించండి ప్రభువా (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318 ఉ॥ ).

**వర్షము సమీపించియున్నది**

★ **ప్రవక్త మాట:** 50-1, చూచారా? ఆ కడవరి వర్షము వచ్చుటకు సమీపించియున్నది. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ॥ ).

**కడవరి వర్షము పడుటకు సిద్ధముగానున్నది-నిజ సంఘము**

★ **ప్రవక్త మాట: 48-1,** కడవరి వర్షము పడుటకు సిద్ధముగానున్నది. మీరు ఇప్పుడు అచ్చట చాలా కాలముగా ఆ యొక్క విత్తనాన్ని పట్టుకొనియున్నారు మరియు దానిని నమ్ముచున్నారు మరియు రాబోవుచున్న కుమారుని కొరకు మీరు ఎదురుచూచుచున్నారు మరియు ఆయన వచ్చుచున్నాడు. ఆమేన్. అదియే నేడు వాస్తవమైన సంఘము, ఎన్నిక చేయబడిన విత్తనము. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ॥ ).

**సంఘము కడవరి వర్షము కొరకు ఎదురుచూచుచున్నది.**

★ **ప్రవక్త మాట:** 46-1, ఇప్పుడు గమనించండి. ఇప్పుడు, మురే (M-O-U-R-E-H) అనే పదమును గమనించండి దీని అర్థమేమనగా బోధన, తొలకరి వర్షము. ఇది చెప్పుచున్నదేమనగా, మూరే వర్షము అనగా బోధన వర్షము. బోధన వర్షము బయటకు వెళ్లినది. బిల్లీగ్రాహం గారు ప్రపంచమంతా చుట్టియున్నారు. పెంతుకోస్తు వారు ప్రపంచమంతా చుట్టియున్నారు మరియు ప్రపంచం ప్రపంచమును చుట్టియున్నది. ఇప్పుడు అసలు సంగతేంటి? ఆమె ఇప్పుడు కడవరి వర్షము కొరకు ఎదురుచూచుచున్నది అప్పుడు ఆమె తన యొక్క ఫలాలను ఫలిస్తుంది. ఓ, వారు దానిని గ్రహించారని నేను అనుకుంటున్నాను... గమనించండి, రావలసిన ఆ మహాగొప్ప కడవరి వర్షము కొరకు చూడండి, వారు ఏ రీతిగా ఆ యొక్క గోడల మీద నుండి పరుగెత్తుచున్నారు, దూకుచున్నారు మరియు వారు ఒక మహా సైన్యమువలె ఎలా వచ్చుచున్నారో గమనించండి ఒక్క నిమిషం ఆగండి. ఉహ్-ఉహ్. నీవు నీ యొక్క పొలములో ఏ రకమైన విత్తనము విత్తుతావో అదే రకమైన పంటను కోస్తావు. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ॥ ).

**కడవరి వర్షము-సీయోను పర్వతములాంటి బల ప్రదర్శన**

★ **ప్రవక్త మాట: 123-5,** పిమ్మట కడవరి వర్షములో, కర్మెలు పర్వతపు బల ప్రదర్శన రాబోవుచున్నది; పరిశుద్ధ గ్రంథము అక్షరముతో సహా నెరవేరుతుంది. (పలుకబడిన మాటయే మూలవిత్తనము 62-0318 సా॥ ).

**కడవరి వర్షము వచ్చుటకు నిర్ణయింపబడినది-ఎవరు వధువు అనేది తెలియబడును**

★ **ప్రవక్త మాట: 125-4,** మనము అంత్యకాలములోనున్నాము. విత్తనములు ఇప్పుడు విత్తబడినవి; కడవరి వర్షము వచ్చుటకు నిర్ణయింపబడినది. గుర్తించండి, సంఘశాఖలన్నియూ కలిసికట్టుగా అతి త్వరలో ఏకమవ్వబోవుచున్నవి; ఇది చాలా భయంకరమైన విషయము. మరియు వారంతా కలిసి సంఘముల యొక్క సమైఖ్యాన్ని ఏర్పరచబోవుదురు, మరియు పిమ్మట ఇట్టి రకమైన సంఘమును వారు వారికి తెలిసినంతమట్టుకు బయటకు నెట్టివేయుదురు. మరియు అది యేసు వచ్చుసమయముగానుండును అయితే ఎవరు వధువు, ఎవరు వధువు కాదు అనే విషయము ఆయన చూపించును. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 సా॥ ).

**అది కడవరి వర్షమైనచో-ప్రపంచమును కొట్టును (తాకును)**

★ **ప్రవక్త మాట:** E-55, కడవరి వర్షము గూర్చి వారు ఎంతో ఎక్కవగా మాట్లాడుచున్నారు. సహోదరులారా, కడవరి వర్షమును గూర్చి ఎంతో విభేదిస్తున్నాను అనుకోవద్దుగానీ, అది కడవరి వర్షము కాదు ఒకవేల కడవరి వర్షము ఇప్పుడు ఇచ్చట

ఉన్నచో, దేవుని యొక్క శక్తి దానిని కొట్టును. మరియు ఆమె సమస్త ప్రపంచమును తుడిచివేయును. కడవరి వర్షము రావడానికి నిర్ణయించబడినది. విషయమేమిటి? సంఘము తనకు తానుగానే హవ్వ చేయుటకు ప్రయత్నించునట్టుగానే తయారగుచున్నది. మరి ఎక్కువ ఏదో ఒక వెలుగును తయారుచేయుటకు ఆమె ప్రయత్నించుచున్నది. మనము కూడా దానినే చేశాము. మనకు మనముగా ఏదో చేయుటకు ప్రయత్నించాము మీ యొక్క చేతిని వాని నుండి బయటకు పెట్టండి. దేవుడు దానిని చేయనివ్వండి. ఆయన వాక్యమును తీసుకొని దానిని నమ్మండి మీ యొక్క హృదయములో భద్రపరచుకోండి. మరియు ఆ వర్షము పడుట మొదలవ్వగానే, జీవము ప్రారంభమగును మరియు వాక్యము తనకు తానుగా ప్రదర్శించబడును. (అంత్యకాలపు సూచన విత్తనము 62-0319).

★ **ప్రవక్త మాట:** E-16 ఆ యొక్క కడవరి వర్షము పడుట ప్రారంభమైనప్పుడు, అది పరిపక్వమైన సువార్త విత్తనాలను తీసుకువచ్చును. (ఆయన రాకడ యొక్క సూచన 62-0407).

**పరిశుద్ధాత్మ-కడవరి వర్షము**

★ **ప్రవక్త మాట:** E-115, అయితే ఆయన చెప్పెను, "సాయంకాలమందు వెలుగుకలుగును". అది ఏమిటి? సువార్త వెలుగు. అది ఏమి చేయును? పరిశుద్ధాత్మ. అది ఏమి చేయును? పంటను పండించును. కడవరి దినాలలో పరిశుద్ధాత్మ ఆ కాలములో కుమ్మరింపబడును. ఈ చివరి దినాలలో, ఆ కడవరి వర్షము అనగా వాస్తవమైన వర్షము వచ్చును. (ఆయన రాకడ యొక్క సూచన 62-0407).

**కడవరి వర్షము-ఆత్మ**

★ **ప్రవక్త మాట:** 54; యోవేలు చెప్పినదేమనగా మనకు ఉజ్జీవము ఉండబోవుచున్నదని...కడవరి వర్షము అని పిలువబడే కొన్ని ఉజ్జీవముల గూర్చి మనము గొడవ పడుచున్నాము. కడవరి వర్షము, తొలకరి వర్షము, లోపల వర్షము అనగా ఏమిటో తెలుసా? నేను దానిని ఇప్పుడు పిలువలేను; దానిని నేను ఎన్నడూ వ్రాయలేదు అది నా మనసు నుండి దాటి వెళ్లినది అయితే తొలకరి వర్షము అనగా మొదటి వర్షము దాని అర్థమేమనగా "ఉపదేశము యొక్క వర్షము" రెండవ వర్షము ఏమనగా ముందుగా ఏదైతే బోధించబడినదో ఆ బోధన మీదకు రాబోవు మరియు పంటను పండించబోవు కడవరి వర్షము.(యెహోవా యీరే-I, 62-0705).

**కెనోస్-కడవరి వర్షము-పెంతుకోస్తు**

★ **ప్రవక్త మాట: 15-1,** యోవేలు 2:28లో ఈ కడవరి దినములలో ప్రజల మీదకు కడవరి వర్షము కుమ్మరింపబడును ఆయన వాగ్దానము చేసెను నేను అనుకొనుచున్నదేమనగా గ్రీకు భాషలో "కెనోస్" అనే మాటకు అర్థమేమనగా "ఆయన తనకు తానుగా ఖాళీ చేసుకొనుట" మనము ఏదో మార్గములో చెప్పుచున్నరీతిగా దీనిలోనికి ఏదో ఒకటి ఖాళీ చేయబటటం కాదు గానీ ఆయన తనకు తానుగానే బయటకు కుమ్మరించబడ్డాడు. ఆయన తన యొక్క ఎన్‌మార్ఫి (Enmarfi) ఆయన గతములో ఏమైయున్నాడో అనే దానినుండి ఇప్పుడు ఏమైయున్నాడో అనే దానికి మారియున్నాడు ఆయన తన స్వభావాన్ని ఎన్నడూ మార్చుకోడు అయితే ఆ పెంతుకోస్తను దినాన ఆయన మనుష్యకుమారునిగా మారాడు. ఆయన ప్రజలతో రాలేదు గానీ యుగముగుండా తన యొక్క పరిచర్యను కొనసాగిస్తున్నాడు. (బలవంతుడగు దేవుడు ప్రత్యక్షమాయెను 64-0629).

**కడవరి వర్షము-ఆత్మ కుమ్మరింపు**

★ **ప్రవక్త మాట:** 46 ఇప్పుడు, అచ్చట, ఈ ఘడియలో నన్ను ఇబ్బందిపరుస్తున్నదేమనగా దీనిలోనికి ఈ యొక్క సంఘశాఖలన్నీ వెళ్లుట మనము తెలుసుకొనుచున్నాము. కడవరి వర్షము లేక ఆత్మ యొక్క కుమ్మరింపు. అది జరుగుట మీరు చూడగానే కాలము అంతమగునని యేసు దానిని గూర్చి చెప్పినది మీకు గుర్తున్నదా? (విత్తనము వారసురాలు కాదు 65-0429 B ).

★ **ప్రవక్త మాట: 36,** ఇప్పుడు, కాబట్టి వర్షము భూమి మీదనున్న సమస్త వృక్ష కోటికీ జీవమైయున్నది అయితే ఇది సంఘము మీదకు పడబోవుచున్న ఆత్మసంబంధమైన నిత్యజీవపు వర్షానికి మాదిరిగానున్నది. అయితే మనము దానిని తొలకరి వర్షముగా కడవరి వర్షముగా పిలుస్తున్నాము. మరియు ఆయన యొక్క సంఘం మీదకు దేవుని యొక్క ఆత్మ వర్షముగా

రాబోవునది ఇదే. (అంత్యకాలమందు అభిషక్తులు 65-0725 ఉ॥ ).

**అధికమైన అద్భుతాలు మరియు సూచనలు ఉత్పత్తి చేయుటకు ఆత్మ యొక్క కుమ్మరింపుయైన తొలకరి మరియు కడవరి వర్షము**

★ **ప్రవక్త మాట:** E-23, మరియు గుర్తుంచుకొనండి, తొలకరి వర్షము మరియు కడవరి వర్షము ఉండబోవునని ఆయన చెప్పెను. మరియు కడవరి వర్షములో మరలా తొలకరి వర్షము మరియు కడవరి వర్షము కలిసికట్టుగా వచ్చును. అనగా రెండింతలుగా వచ్చును. హల్లెలూయ. తొలకరి వర్షము గతములో ఉత్పత్తి చేసిన వాటిని మనము చూసినచో కడవరి వర్షము మరిఎంత ఎక్కువగా ఉత్పత్తి చేయును? దేవుడు తన యొక్క ఆత్మను కుమ్మరించుకొనుచున్నప్పుడు సూచనలు మరియు అద్భుతములు జరుగును. మీ యొక్క ప్రియమైన కాపరి దానిని గూర్చి ప్రచురించిన రీతిగా,"సర్వశక్తులు మాట్లాడునప్పుడు అద్భుతములు జరుగును అనే దానిని గూర్చి నేను గతములో చదివాను. అది జరగవలసియున్నది. (యేసు లేచెను 56-0405).

**కడవరి వర్షము ప్రపంచమును ఊడ్చివేయును సంఘమును బహిష్కరించుట**

★ **ప్రవక్తమాట: 55-4,**ఇప్పుడు, వారు ఏమి చేయుటకు ప్రయత్నించుచున్నారు. కడవరి వర్షమును తయారుచేయుటకు ప్రయత్నించుచున్నారు. అది బుద్ధిహీనత. సహోదరుడా ఆ కడవరి వర్షము సర్వ ప్రపంచమును ఎందుకు ఊడ్చివేయును...ఇప్పుడు, కడవరి వర్షము దేనిని ఉత్పత్తి చేయునో మీరు చూచెదరు. సమాఖ్య రావటం మీరు చూచెదరు, పెంతుకోస్తు మరియు మిగతా గుంపులు వారంతా కలిసి, వారి మాట వినని వారందరి ద్వారములను మూసివేయుదురు అప్పుడు మీ నోరు విప్పుటకు కూడా అనుమతి ఉండదు అది నిజము. అది ఆయన వచ్చునపుడు జరుగును అది ఆయన చూపించునప్పుడు మీరు ఒక వర్షమును చూచెదరు ఓ, మై, అలాగే ఉండండి; నిశ్శబ్దముగా ఉండండి దానిని వెళ్లనివ్వండి చూచారా? (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318 ఉ॥ ).

**సంఘము మునుపుట కలిగి ఉన్న దానికంటే మరి అధికమైనది కడవరి వర్షము**

★ **ప్రవక్త మాట:** E-58, సహోదరుడా, మనము గట్టు అంచున నిలబడియున్నాము. ఎవరో ఒకరు కనాను వెనుక భాగం నుండి వచ్చుచున్నారు; ఆ ద్రాక్షలు చాలా మంచివి. ఇది వాని యొక్క దేశము దేవుడు దానిని మనకు ఇస్తాడు. మనము దానిని తీసుకొనగలము, దేవుడు దానిని మనకు ఇస్తాడు. మనము దానిని తీసుకొనగలము, దేవుడు అలా చెప్పాడు, ఆయన చెప్పలేదా? మనము దానిని కలిగియుండెదమని దేవుడు చెప్పెను; అది మనది. మరియు మనము చివరి దినములలో జీవిస్తున్నాము; దానిని మీరు నమ్ముటలేదా? ఆయన చెప్పెను, కడవరి దినాలలో నేను సమృద్ధిగా వర్షమును పంపించెదను ఈ దినమున తొలకరి వర్షము మరియు కడవరి వర్షము రాబోవుచున్నది. మరియు గతములో వారు కలిగియున్న దానికంటే దేవుడు మనకు ఈ దినమున రెండింతలుగా ఇవ్వబోవుచున్నాడు మరియు అది సమీపించియున్నది. ఆమేన్. (విశ్వాసము యొక్క సమృద్ధి 53-12 B సా॥ ).

**రెండింతల స్థానము వాగ్దానము చేయబడెను, తొలకరి మరియు కడవరి వర్షము ఏలియా మాదిరిగానున్నది**

★ **ప్రవక్తమాట:** E-29, ఇప్పుడు, తొలకరి వర్షమును మరియు కడవరి వర్షమును పంపించెదనని దేవుడు వాగ్దానము చేసెను మరియు రాబోవుచున్న ఈ కడవరి వర్షములోనే తొలకరి వర్షము మరియు కడవరి వర్షము రాబోవునని ఆయన వాగ్దానము చేసెను. మరో మాటలో చెప్పాలంటే అది రెండితల శక్తిగానుండును అనగా ఎలీషా పైకి దుప్పటి వలె ఏలియా ఆ దుప్పటిని విడిచిపెట్టినప్పుడు ఎలీషా దానిని పొందుకొని, రెండింతల శక్తిని పొందుకొనగలిగాడు. ఆయన సంఘమునకు మరియు క్రీస్తుకు మాదిరిగానున్నారు. ( దేవుని యొక్క దూత 48-0304 ).

**పరిశుద్ధాత్మ యొక్క రెండింతల శక్తిని పొందుకొనుటకు ఇప్పుడు కడవరి వర్షము కుమ్మరించబడెను**

★ **ప్రవక్త మాట:** E-50, ఆ యొక్క మహిమ గల సంఘము అనగా యేసు భూమి మీదకి వచ్చినప్పుడు ఆ మహిమ గల సంఘమును ఆయన స్వీకరించవలెను... పరిశుద్ధాత్మ యొక్క రెండింతల శక్తిని అనగా కడవరి వర్షమును మనము పొందుకొనబోవుచున్నాము మరయు అది భూమి మీదకి వచ్చి ప్రతీ దేశమును తుడిచివేయును మరియు ఉజ్జీవ జ్వాలలు

ప్రతీ కొండమీద మండును. (మార్గమును తయారుచేయుట 56-0304).

**కుమ్మరింపు- కడవరి వర్షములో అద్భుతములు మరియు సూచనలు రావలసియున్నవి**

★ **ప్రవక్త మాట: 14,** మరియు ఆ దినమున దేవుడు పై నుండి తన ఆత్మను కుమ్మరించునప్పుడు, గొప్ప సూచనలు మరియు అద్భుతములు ఈ దినపు పరిచర్యకు తోడుగా ఉండవలసియున్నవి. ఇది మరలా తొలకరి మరియు కడవరి వర్షము కలసికట్టుగా పడినప్పుడు జరుగును మరియు మహా గొప్ప సూచనలు మరియు మహా అద్భుతములు దానిలో ఉండునని మనము ఎరిగియున్నాము ( జరుగనైయున్న సంగతులు 65-1205).

# గురుతు (ఆనవాలు) - కుమ్మరింపు

ప్రియమైన దేవుని పిల్లలారా, కడవరి పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనే పదమునకు ప్రవక్త వాడిన ఇంకొక పదజాలము గురుతు లేక ఆనవాలు. గురుతు అనే వర్తమానము ప్రవక్త యొక్క పరిచర్య అంతటిలోనూ అత్యంత ఉన్నతమైన వర్తమానము గురుతు అనగా పెంతుకోస్తు యొక్క సర్వసంపూర్ణత అని అర్థం అయితే దీనిని లూథరన్‌లు గానీ మెథడిస్టులు గానీ మరియు 1906 యొక్క పెంతుకోస్తులు గానీ పొందుకొనలేదు. గమనించండి ఈ వర్తమానములో ప్రత్యేకమైన ప్రత్యక్షత దాగియున్నది అయితే దానిని సహో॥ బ్రాన్‌హాంగారు బయటకు వివరించలేదు అయితే తరువాత దినాలలో దానిని వివరించెదనని చెప్పినప్పటికీ ఆయన అలా చేయలేదు గమనించండి, సంఘకాపరి నెవిల్ గారు మరియు పెద్దలను ప్రవక్త హెచ్చరించినదేమనగా మీరంతా గురుతును పొందుకోండి లేదా నశిస్తారని.

**గురుతు లేక ఆనవాలు-నా పరిచర్య అంతటిలోనూ అత్యంత ఉన్నతమైన వర్తమానము అదియే**

★ **ప్రవక్త మాట: 9,** ఈ ఉదయకాల సమయములో ఈ వర్తమానము నాకు అనగా నా సేవా పరిచర్య అంతటిలోనూ అత్యంత ఉన్నతమైన వర్తమానము... అది ఎలా వచ్చునో నేను మీకు ఏదో ఒక దినమున చెప్పెదను. మరియు ప్రతీది నెలలు నెలలుగా మరియు ఆ వర్తమానము కొరకు, ఆ స్థలము వద్దకు సమస్తమును ఎలా కదిలివచ్చియున్నవో నేను ఎరుగుదును. అది ఆ సమయము కొరకు బయట మూత పెట్టబైయున్నది...ఆ గురుతు మనము మార్గమంతటి గుండా ఆ గురుతు కొరకు మాట్లాడాము. అయితే ఇప్పుడు గురుతు యొక్క ప్రదర్శన రాబోవుచున్నది చూచారా?...లూథరన్‌లైతే వాక్యమును అంగీకరించుట, క్రీస్తుని స్వరక్షకునిగా అంగీకరించుటయే గురుతు అంటున్నారు. నీవు సంతోషముతో గట్టిగా అరచి శబ్దము చేసినచో అదే గురుతు అని మెథడిస్టులు అంటున్నారు. భాషలతో మాట్లాడితే అదే గురుతు అని పెంతుకోస్తులు అంటున్నారు. అయితే అవన్నియూ తప్పు అనియు మనము ఎరిగియున్నాము చూచారా? గురుతు అంటే గురుతే. అది నీవు మరియు క్రీస్తు కలిసి ఏకమగుట. చూచారా? ఇదియే పరిశుద్ధాత్మ, ఆయన యొక్క జీవము నీలో ఉండుట. ఆయన యొక్క జీవము నీ యొక్క స్వంత జీవము ద్వారా పనిచేయుట. (నిరాశ63-0901 సా॥ ).

**గురుతు-ముద్రల వర్తమానమును వెంబడించుటకు అది అవసరం**

★ **ప్రవక్త మాట:** 29, ఆ ప్రాత:కాలమున... నేను ఇంత వరకు బోధించిన వర్తమానాలన్నింటిలోనూ ఇది దేవుని యొక్క ప్రత్యేకమైన, సంపూర్ణ అభిషేకముతో వచ్చినదని నేను నమ్ముచున్నాను. దానికి అవతల నుండి, అనుదిన విధిగా అనగా ఏడు ముద్రలు మరియు ఆ విషయాలు--అవన్నియూ ప్రత్యక్షముగా దేవుని వాక్యమైయున్నవి...ఒక వర్తమానము బోధించుట గురించి నేను మాట్లాడుచున్నాను అది ఇదేనని నేను నమ్ముచున్నాను (చూచారా?), ఆ ఏడు ముద్రలను అనుసరించుటకు ఇది అవసరమైయున్నది (నిరాశ 63-0901 సా॥ ).

**సాయంకాల సమయము వరకు గురుతు ఉనికిలోనికి ఇంకా రాలేదు.**

★ **ప్రవక్త మాట: 9-3,** ఆ పద్నాలుగు దినములు గడిచిన తర్వాత, ఆ సాయంకాల వేళలో ఆ గొర్రెపిల్ల వధించబడి ఉంది. మరియు పిమ్మట ఆ గొర్రెపిల్ల వధించబడియున్నది మరియు ఆ రక్తము సాయంకాల సమయమున ప్రయోగించడమైనది మీకు అర్థమైనదా సాయంకాల సమయము వరకు గురుతు ఇంకా ఉనికిలోనికి రాలేదు. మరియు మనము నివశిస్తున్న ఈ యుగమే ఆ సాయంకాల సమయము. ఇది సంఘమునకు ఒక సాయంకాల యుగము. ఇది నా వర్తమానమునకు ఒక

సాయంకాల యుగము; నేను చనిపోవుచున్నాను; నేను వెళ్లిపోవుచున్నాను; సువార్త యొక్క సాయంకాల సమయములో నేను బయటకు కదలి వెళ్లిపోవుచున్నాను. (గురుతు 63-0901 ఉ॥ ).

**పరిశుద్ధాత్మ యొక్క గురుతుకు బయటనున్న ప్రతీదీ నశించిపోవును**

★ **ప్రవక్త మాట:** 30-2, ఆ రక్తపు గురుతును అవతలనున్న సమస్తమును నశించిపోవును, ప్రతీ ఒకటియూ. మరియు పరిశుద్ధాత్మ యొక్క గురుతుకు బయటనున్న ప్రతీది నశించిపోవును. (గురుతు 63-0901 ఉ॥ ).

**ఒకే ఆత్మ సంబంధమైన బాప్తిస్మము ద్వారా గురుతు**

★ **ప్రవక్త మాట: 35-3,** గమనించండి, వర్తమానమును గూర్చి మాట్లాడుటకు వారు ఇంకా కలిసికట్టుగా రాలేదు. రక్తమును ఉపయోగించుటకు, గురుతును ఉపయోగించుటకు వారు వచ్చుచున్నారు. వారు కూడా అదియే చేయవలసియున్నారు. ఓ నెవిల్ కాపరి గారూ, ఓ ఈ సంఘమా, ధర్మకర్తలారా, పరిచారకులారా మరియు సహోదరీలారా ఈ ప్రపంచము యొక్క బుద్ధిహీనతనంతటినీ ప్రక్కన పెట్టవలసిన సమయము ఆసన్నమయ్యింది మనము చాలినంత అనుకూలముగా ఇప్పుడు ఉన్నట్లుగా చూచాము కావున గురుతు ఖచ్చితముగా ప్రయోగింపబడాలి. **ఇది లేనిచో మీరంతా నశిస్తారు; మీరు నశించవలసియున్నది** ఆ ఒక్క విషయము అదియే. ఓ, నేను దానిని నమ్ముచున్నాను అని మాత్రమే చెప్తూ కలిసికట్టుగా రావద్దు. దానిలోనికి వెళ్లండి దానిని లోపట పొందుకొనండి. దానిని ఎలా పొందుకొనగలరు? యేసుక్రీస్తు యొక్క ఒకే శరీరము ద్వారా మనమంతా దానిలోనికి బాప్తిస్మము పొందియున్నాము ప్రతీ ఒక్కరూ మీ హృదయమంతటితో నమ్ముచున్నారా. చూచారా? **దానిలోపట లేని ఎవరి గూర్చి కూడా ఆయనకు బాధ్యత లేదు సుమా.**(గురుతు లేక ఆనవాలు 63-0901 ఉ॥ ).

**క్రీస్తుకు బయటనున్న వారంతా నశించిపోయెదరు**

★ **ప్రవక్త మాట: 36-3,** నా మాటవినండి; నా మాటవినండి; ప్రభువు యొక్క నామములో నా మాట వినండి. చూచారా? రక్తము క్రిందకు రావలసియున్నారు. రక్తము క్రింద లేని ఏ వ్యక్తిని గూర్చి కూడా ఆయనకు బాధ్యత లేదు దేవుడు దీనిని స్పష్టము చేశాడు అదేమనగా రక్తముకు ఆవలినున్న వారంతా నశిస్తారు, నేను ఆయన యొక్క మాటలను ఉపయోగించవచ్చా? "క్రీస్తుకు అవతలనున్న వారంతా నశిస్తారు". (గురుతు 63-0901 ఉ॥ ).

**గురుతు ప్రదర్శింపబడకన్నా, పునరుత్థానము జరుగదు**

★ **ప్రవక్త మాట:** 38-5, నేను కూడా పిల్లలను కలిగియున్నాను వారు కూడా రక్షించబడవలెనని నేను కోరుచున్నాను...గురుతు ప్రదర్శింపబడకన్నా వారు నశిస్తారు వారికి పునరుత్థానము జరుగదు అది నిజము. వారు వెళ్లిపోయారు కేవలం ఆ గురుతు ప్రదర్శించబడినప్పుడు వారు వెళ్లిపోయారు కేవలం ఆ గురుతు ప్రదర్శించబడినప్పుడు మాత్రమే .( గురుతు 63-0901 ఉ॥ ).

★ **ప్రవక్త మాట:** 155... ఆ గురుతు ప్రదర్శింపబడుట. పరిశుద్ధ గ్రంథము చదవండి ప్రతీ దాని వద్దకు రండి. నీ యొక్క ఆత్మ నీలో ఉన్నచో దానికి ఆమేన్ అని చెప్పనిచో, పిమ్మట నీవు వెనుకకు వెళ్లి మార్పుచెంది గురుతును పొందుకో. నీవు దానిని ఇంకా పొందుకొనలేదు. (గురుతు 64-0308).

**గురుతును స్వీకరించండి లేనిచో నశిస్తారు**

★ **ప్రవక్త మాట:** E-**29,** ఇప్పుడు, గురుతు అనగా రక్తము కాదు; అది రక్తములోనున్న జీవము అదియే పరిశుద్ధాత్మ...నీవెంత భక్తిగా ఉన్నా నాకు అనవసరం గానీ **నీవు ఆ గురుతును పొందుకొనలేకపోయినచో నీవు నశిస్తావు.** అది ఒక్కటే మార్గము చేయుటకు మరియొక లేఖనము ఏదియూ లేదు. అది మాత్రమే ఉన్నది. అదేమనగా, "దేవుని యొక్క పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి ఎందుకనగా మీరు మీ విమోచనా దినము వరకు ఆయనయందు ముద్రించబడియున్నారు". ఎఫెస్సీ 4:30 (యెహోవా యీరే 64-0403).

# దేవుని యొక్క రాజ్యము-కుమ్మరింపు

ప్రియమైన దేవుని పిల్లలారా, పరిశుద్ధాత్మ కుమ్మరింపు మరియు కడవరి వర్షము కొరకు దేవుని ప్రవక్త వాడిన మరియొక పదజాలమేమనగా, “దేవుని యొక్క రాజ్యము” దీనిని ఆయన ఎత్తబడే శక్తి కొరకు కడవరి పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనే అంశమును గట్టిగా చెప్పుటకు వాడిరి. దేవుని యొక్క రాజ్యము లేక మెస్సయ్యా యొక్క సామ్రాజ్యము అనేది క్రీస్తు యొక్క మర్మయుక్తమైన శరీరము లేక సంఘము. ఇది పెంతుకోస్తు యొక్క సర్వసంపుర్ణతలో దాగియున్నది మరియు ఎత్తబాటుకొరకు ఇది చిట్టచివరి కదిలింపచేయు శక్తియైయున్నది. కొంతమందైతే దేవుని రాజ్యము అనగా వెయ్యేండ్ల పరిపాలన అని మరియు నూతన ప్రపంచము అని వీటికే దీనిని పరిమితము చేయుచున్నారు.

భౌతికమైన రాజ్యము అనేది ఇశ్రాయేలు కొరకు ప్రసంగించబడియున్నదని మరియు ఆత్మసంబంధమైన రాజ్యము అనేది ప్రభువైన యేసు ద్వారా బోధించబడినదని తేడాను గమనించుటలో వాళ్ళు విఫలమయ్యారు. అదే విధముగా అపొస్తలుల రాజ్య పునరుద్ధరణ గూర్చి ఆయనను అడిగినప్పుడు, పెంతుకోస్తు దినమున రాబోవుచున్న పునరుద్ధరణ గూర్చి యేసు వారికి సమాధానమిచ్చారు.

### దేవుని రాజ్యము-మెస్సయ్యా యొక్క సామ్రాజ్యము

★ **ప్రవక్త మాట:** 15, ఇప్పుడు, పాత నిబంధనలో తెలియబడిన సంఘము దేవుని రాజ్యముగా పిలువబడినది. దేవుని యొక్క రాజ్యము...మిగతా మాటలలో చెప్పాలంటే దేవుడు ఒక రాజైయున్నాడు మరియు సంఘము ఆయన యొక్క స్వాస్థ్యమైయున్నది: దేవుని యొక్క రాజ్యము, పాత నిబంధన. నూతన నిబంధనలోనైతే మెస్సయ్యా యొక్క సామ్రాజ్యముగా ఇది పిలువబడినది. ఓ, నేను దానిని ఇష్టపడతాను: ఇంకో విధంగా చెప్పాలంటే మెస్సయ్యా యొక్క రాజ్యము అనగా దానిలో మెస్సయ్యా పరిపాలించి ప్రభుత్వం చేస్తాడు. ఏ విధమైన సంస్థాగతమైన అడ్డులు ఉండజాలవు గానీ మెస్సయ్యా మాత్రమే ఆయన సామ్రాజ్యములో పరిపాలిస్తాడు అది ఒక అద్భుతమైన ఆలోచన కాదా? మెస్సయ్యా యొక్క సామ్రాజ్యము కావున సంఘము అనేది ఒక సంస్థ కాదు, సంఘము అనేది ప్రజలు యొక్క కూడిక కాదు. సంఘము అనగా ఆయన యొక్క వేరే రాజ్యములో సేవించుట కొరకు లోకములోనుండి బయటకు పిలువబడిన దేవుని పిల్లలు (ఐదు గురుతులు 60-0911 సా॥ ).

### సంఘము అనేది ఒక మర్మయుక్తమైన రాజ్యము-ఒక అదృశ్య శరీరము

★ **ప్రవక్త మాట:** 64, నీవు ఒక క్రైస్తవునివైనచో నీవు తిరిగి జన్మించిన ఒక సృష్టివి నీవు దేవుని యొక్క ఒక మర్మయుక్త రాజ్యములోనున్నావు... మరియు అదియే నీవు సంఘములోనున్నావు అదియే సంఘము అది ఒక వ్యవస్థకాదు; అది ఎన్నడూ ఒక శాఖ కానేరదు. నా మాటలు లెక్కించండి. జీవము గల దేవుని సంఘము ఒక గుంపుగా ఎన్నడూ ఉండజాలదు. అది ఒక సంస్థగా ఉండజాలదు. అది ఒక అదృశ్యమైన శరీరము, పరిశుద్ధాత్మ. ఇంకా ముందుకు మనకు సమయము ఉన్నచో దానిలోనికి మనము వెళ్లెదము. (ఐదు గురుతులు 60-0911 సా॥ ).

### ఒకే ఆత్మ ద్వారా-దేవుని యొక్క అదృశ్య రాజ్యములోనికి బాప్తిస్మము పొందాము

★ **ప్రవక్త మాట:** 708-88, ఇప్పుడు మనము ఏమైయున్నామో క్రీస్తుయేసులో పరలోక స్థలములోనున్నాము దీనిలోనికి మనము ఎలా వెళ్లగలము? ఒకే “ఆత్మ ద్వారా” 1వ కొరింథీ 12వ అధ్యాయము. పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసుల యొక్క ఒకే శరీరములోనికి, ఒకే ఆత్మ ద్వారా మనమంతా బాప్తిస్మము పొందాము అదియే దేవుని అదృశ్య రాజ్యము. ( ప్రశ్నలు మరియు జవాబులు 62-0527).

### యోవేలు-పెంతుకోస్తు వద్దనున్న ఆది సంఘమును నేను మరలా పునరుద్ధరించెదను

★ **ప్రవక్త మాట:** E-55, నేను పునరుద్ధరించెదనని ప్రభువు చెప్పుచున్నాడు. దీనిని పునరుద్ధరించుట ఆమె గతములో కలిగియున్న సమస్త సౌందర్యాన్ని పెంతుకోస్తు వద్ద నేను కలిగియున్న అదే సంఘమును, నేను పునరుద్ధరించెదను. ఆత్మ యొక్క వరములను నేను పునరుద్ధరించెదను భాషలతో మాట్లాడుట నేను పునరుద్ధరించెదను సమస్తమును పునరుద్ధరించెదనని

యెహోవా చెప్పుచున్నాడు. మరియు ఇప్పుడు ఆమె ఖచ్చితముగా ఒక చిన్న వృక్షము వలె జీవము గల దేవుని యొక్క రాజ్యములోనికి ఎదుగుచున్నది. (నేను పునరుద్ధరించెదను 54-0809 సా॥ ).

**రాజ్యము - పరిశుద్ధాత్మ బాప్తిస్మము పెంతుకోస్తు పద్ద శక్తితో వచ్చినది.**

★ **ప్రవక్త మాట: 187-239,** ఆయన చెప్పెను, " నీవు సీమోనువు, మరియు నేను నీకు పరలోక రాజ్యపు తాళపుచెవులు నీకిచ్చెదను... పరలోక రాజ్యముగా అనగా ఏమిటి? పరిశుద్ధాత్మ. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది... "దేవుని రాజ్యము మీలోనున్నది" నా భావమేమనగా, దేవుని యొక్క రాజ్యము... ఇప్పుడు, ఆయన చెప్పెను, " ఇచ్చట నిల్చున్న మీలో కొంత మంది దేవుని రాజ్యము శక్తితో వచ్చువరకు మరణించెదరు." అనగా పెంతుకోస్తు వచ్చిన కొన్ని రోజుల తర్వాత. చూచారా?... చెప్పెను, దేవుని రాజ్యము శక్తితో వచ్చువరకు మీరు మరణము చూడరు అని... ఇప్పుడు ఆయన చెప్పెను, పేతురు నేను నీకు రాజ్యను తాళపుచెవులను ఇచ్చెదను. ఇంకో విధంగా చెప్పాలంటే పరిశుద్ధాత్మను ఇచ్చెదనని అర్థం. భూమి మీద నీవు దేనిని బంధించెదవో, పరలోకములో నేనునూ బంధించెదను."

"... ఆయన సిలువ వేయబడెను, మృతి చెందెను మరియు మూడవ దినమున లేచెను మనుషుల మధ్య నలువది దినాలు భూమి మీద ఉండెను." పరమునకు ఆరోహణమాయెను, దేవుని రాజ్యము వారి పైకి వచ్చువరకు వేచియుండమని ఆయన చెప్పెను. ఈ కాలములో తండ్రి వారికి రాజ్యమును ఆత్మ సంబంధముగా పునరుద్ధరించెను. వారు యెరూషలేము పట్టణమునకు వెళ్లి పది రాత్రులు మరియు పగళ్లు వేచియున్నారు. మరియు అకస్మాత్తుగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము (దేవుని రాజ్యము) వారి మీదకు శక్తితో వచ్చెను. అది నిజమేనా? (మృగము యొక్క ప్రతిమ మీద ప్రశ్నలు& జవాబులు 54-0515).

**పరిశుద్ధాత్మయే దేవుని రాజ్యమైయున్నది**

★ **ప్రవక్త మాట: 366-462**, మంచిది, మీరు ఇక్కడ ఉన్నారు, ఆయన దేనిని పొందుకున్నాడు రాజ్యమునకు తాళపు చెవిని. రాజ్యము ఎక్కడ ఉన్నది? అది మీలోనే. పరిశుద్ధాత్మయే దేవుని రాజ్యమైయున్నది. అది మనకు తెలుసు. ఆ రాజ్యములోనికి మనము పాలితులుగా మరియు ప్రతినిధిలుగా జన్మించియున్నాము. చూడండి ఆయన తన వైపునకు ఆ తాళపుచెవులను పొందుకున్నాడు. వాటితో మీరు ఏమి చేయుదురు? ఆ ద్వారము మొట్టమొదటిగా ఇంత వరకు విప్పబడిన సమయము ఇది? (హెబ్రీయులు 7వ అధ్యా॥ -II, సంఘుక్రమము 57-0922).

**రాజ్యము అనగా నీలోనున్న పరిశుద్ధాత్మయే**

★ **ప్రవక్త మాట: 67,** యేసు చెప్పెను, " ఒక మనిషి క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని." మరో మాటలో చెప్పాలంటే దేవుని రాజ్యము అర్థము చేసుకోవడమే ఎందుచేతననగా రాజ్యము అనగా మీలో నున్న పరిశుద్ధాత్మయే. **కావున నీలో ఏమి ఉన్నదో నీవు దానిని అర్థముచేసుకొనుటయే**. (ఆయన వాక్యమును రుజువు చేయుట 64-0816 ).

**దేవుని రాజ్యము అనగా పెంతుకోస్తు యొక్క ఆశీర్వాదమే**

★ **ప్రవక్త మాట:** E-51, ఓ, మహిమ తరంగాల వలె రావటం, ఓ, కృపా బిందువులు వ్రాలటం ఓ, దేవునికి స్తుతికలుగును గాక. మా యొక్క ఆత్మలు సిద్ధపడునుగాక. మీరు దానిని నమ్ముచున్నారా? దీనిని నమ్ముచున్నారా? అదియే రాబోవుచున్న పరిశుద్ధాత్మ ఇదియే మనలను దేవుని రాజ్యములోనికి నడిపించే అదృశ్య శక్తి, పెంతుకోస్తు యొక్క ఆశీర్వాదము గృహమునకు తిరిగి వెళ్లుట. ( నీవు దీనిని నమ్ముము 60-0402).

**రాజ్యము సంపూర్ణ శక్తితో పెంతుకోస్తు దినమున వచ్చును**

★ **ప్రవక్త మాట:** E-**96**, నేను నమ్ముచున్నదేమనగా, మత్తయి సువార్త, 16వ అధ్యాయంలో యేసుక్రీస్తు పేతురుతో చెప్పెను, నేను నీకు పరలోక రాజ్యపు తాళపు చెవులను, ఇచ్చెదను... పెంతుకోస్తు దినమున దేవుని రాజ్యము సంపూర్ణ శక్తితో వచ్చును... నీవు దానిని నమ్ముచున్నావా? ( ఆయన స్వరమును వినండి 58-1005 ఉ॥ ).

**రాజ్యము పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా హృదయములోనికి వచ్చును**

★ **ప్రవక్త మాట:** E-27, ఒకప్పుడు మెస్సయ్యా యొక్క అనుచరులు మెస్సయ్యా యొక్క ప్రాతనిధ్యము కోసము వేచి చూచారు. యేసు ఎన్నడూ విఫలము కానేరడు. ఆయన దేనినైతే చేయవలసియున్నాడో ఖచ్చితముగా దానినే చేశాడు. మరియు ఆయన ఒక రాజ్యమును స్థాపించుటకు వచ్చాడు. పిమ్మట దానిని స్థాపించాడు. రాజ్యము పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా హృదయములోనికి వచ్చును అది దేవుని యొక్క ఆత్మను అద్భుతములు మరియు సూచనలు అభిషేకించబడిన సంఘము మీదకి వస్తుంది అది ఆయన చేసినట్టుగానే అనగా ఆ మెస్సయ్యా ఆయన యొక్క రాజ్యమునకు ఆయనే రాజని నిరూపించబడును. ( మెస్సయ్యా 61-0117 ).

**మీరు పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందినప్పుడు వారు ఆ రాజ్యములోనున్నారు**

★ **ప్రవక్త మాట: 1121-274,** మీరు వాస్తముగా పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందినప్పుడు, మీరు రాజ్యములో ఉన్నట్లే ఇప్పుడు, సహో॥ బ్రాన్‌హాం గారు, ఇది నిజమేనా అని మీరు అడగవచ్చు? ( ప్రశ్నలు&జవాబులు 64-0830 ఉ॥ ).

**పరిశుద్ధాత్మ రాజ్యము పెంతుకోస్తు దినమున స్థాపితమైనది**

★ **ప్రవక్త మాట: 113,** ఇప్పుడు, దేవుని యొక్క రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు మరియు క్రీస్తు ఇక్కడ ఉన్నప్పుడు, ఆయన మనకు ఇచ్చాడు... దేవుని యొక్క రాజ్య కార్యక్రమము, మరియు దేవుని యొక్క రాజ్యమనేది ఆయన యొక్క వాక్యమే. నీవు మరి ఏ ఇతర ద్వారము వద్దకు వచ్చినచో... మిగతా వారంతా ఏ ద్వారముగుండానైతే వచ్చారో నీవు కూడా అదే ద్వారము గుండా రావలసియున్నావు. నీవు వేరే ఇతర ప్రవేశము గుండా వెళ్ళుటకు ప్రయత్నించినచో, ఎందుకు, అప్పుడు నీవు ఒక దొంగ లేక దోచుకొన్నవాడివైయున్నావు... పెంతుకోస్తు దినమున పేతురు రాజ్యమునకు ద్వారమును తెరిచాడు... ఆయన తెరిచాడు. రాజ్యము యెరూషలేములో స్థాపితమైనది... సంఘము యెరూషలేములో స్థాపితమైనది. రాజ్యము పెంతుకోస్తు దినమున స్థాపితమైనది. ఈ రాజ్యములోనికి ప్రవేశించుటకు మేము ఏమి చేయవలెనని వారు అడిగినప్పుడు, పేతురు చెప్పెను, మీలో ప్రతీ ఒక్కరూ మారు మనస్సు పొంది మీ పాప క్షమాపణ నిమిత్తం యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు. ఎందుచేతననగా అదియే వారిని ఆ రాజ్యములోనికి ప్రవేశింపచేయును. ( ప్రపంచము చిందరగా పడిపోవుట 62-1216).

**పరిశుద్ధాత్మ అనేది మనిషిలో కదిలేటటువంటి దేవుని యొక్క ఆత్మ సంబంధమైన రాజ్యము**

★ **ప్రవక్త మాట: 45,** దేవుని యొక్క రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు దేవుని యొక్క రాజ్యము మన హృదయములోనున్నది. ఇది ఒక ఆత్మ సంబంధమైన రాజ్యము, దీనిలోనికి మనము జన్మించియున్నాము. యేసు చెప్పెను, దేవుని యొక్క రాజ్యము వచ్చుచున్నది అయితే అది హింసతో మాత్రము కాదు మరియు దేవుని రాజ్యము మీలోనే ఉన్నది. పరిశుద్ధాత్మ యొక్క దేవుని రాజ్యము మనిషిలో కదులుచున్నది, ఆయనను పరిపాలిస్తూ నియంత్రించుచున్నది, అదియే రాజ్యము. (ఒకే సంఘములో ఒకే దేవుని యొక్క ఐక్యత 58-1221 సా॥ ).

**దేవుని యొక్క రాజ్యములోనికి ఉండవలసిన రీతిగా స్థానములో జన్మించుట-పరిశుద్ధాత్మ**

★ **ప్రవక్త మాట: 50,** అయితే వారు జన్మించినపుడు, దేవుని రాజ్యములోనికి వారి స్థానము ప్రకారముగా జన్మించారు, పిమ్మట పరిశుద్ధాత్మ వారిని సంఘములో ఉంచినది అనగా కొంత మందిని అపొస్తలులుగానూ, కొంతమందిని ప్రవక్తలుగానూ, కొంతమందిని ఉపదేశకులుగా గానూ, కొంతమందిని కాపరులగానూ మరికొంత మందిని సువార్తికులుగాను. పిమ్మట ఆయన అక్కడి వారికి భాషలతో మాట్లాడుట, భాషలకు అర్ధం చెప్పుట, జ్ఞానబలము, వివేచనా వరము, స్వస్థపరచు వరము, మరియు అన్ని రకాలైన అద్భుతములను అనుగ్రహించును. (యెహోషువాకు సమాంతరముగానున్న ఎఫెస్సీ పత్రిక 60-0515 సా॥ ).

**పరిశుద్ధాత్మ యొక్క వాగ్దాన రాజ్యములోనికి వారిని ముద్రించుట**

★ **ప్రవక్త మాట:** E-95, ఇప్పుడు, ప్రభువా వారిని పరిశుద్ధాత్మ యొక్క వాగ్దాన రాజ్యములోనికి ముద్రించుము. ప్రభువా దీనిని ప్రసాదించండి. వారి మీదకు మీ యొక్క ఆత్మను కుమ్మరించండి మరియు జీవముగల దేవుని యొక్క

రాజ్యమునకు వారి జీవితమంతటిలో సజీవ సాక్షులుగా ఉండగలరు. (బూర ధ్వని స్పష్టముకాని శబ్దమునిచ్చుట 63-0114).

**పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొక్క రాజ్యములోనికి ముద్రించబడుట-నూతన జన్మ**

★ **ప్రవక్త మాట:** 153, పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన ప్రతీ వాగ్దానము నీది. ఆ గురుతు నీ మీద ఉన్నప్పుడు మరియు దేవుడు నిన్ను ముద్రించినపుడు అది నీకు సంబంధించినది...దేవుడు నీకు నిజ పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇచ్చినపుడు యేసుక్రీస్తు యొక్క జీవము నీలో ఉన్నట్లే ఇదియే నూతన జన్మ. నీవు పరిశుద్ధాత్మ యొక్క ఒక నూతన వ్యక్తిగా జన్మించావు మరియు దేవుడు దీనిని చూశాడు మరియు నీలో ఏ మంచీ లేదని తెలుసు అయితే దేవుడు ఏమి చేశాడో దానిని నీవు అంగీకరించావు పిమ్మట ఆయన రాజ్యములోనికి పరిశుద్ధాత్మ ద్వారా నిన్ను ముద్రించాడు...ఆయన కొనిన సమస్తమును గురుతును కలిగియున్న ఆ మనిషికి సంబంధించినది అవుతుంది. (గురుతు 63-1128 సా॥ ).

**పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము నిన్ను రాజ్యములోనికి ముద్రిస్తుంది**

★ **ప్రవక్త మాట:** E-18, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమును పొందుకొనుటకు ఆయన కోరుచున్నాడు... అది ఆయనను దేవుని యొక్క రాజ్యములోనికి ముద్రిస్తుంది, పిమ్మట...కావున దేవుని ముద్ర అనగా పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మమే. ఎఫెసీ 4:30. అది సరియేనా? దేవుని యొక్క ముద్ర...(నీ వాక్యము వద్ద 21-0506 సా॥ ).

**రాజ్యములోనికి (శరీరములోనికి) ముద్రించబడుట-తలరాయి**

★ **ప్రవక్త మాట: 2,** మరియు ఎఫెసీ 4:30 చెప్పుచున్నదేమనగా దేవుని యొక్క పరిశుద్ధాత్మను దు:ఖపరచుకుడి ఎందుకనగా మీ విమోచనా దినము వరకు దానియందు మీరు ముద్రించబడి యున్నారు. దేవుని యొక్క రాజ్యములోనికి ముద్రించబడుట, ఇప్పుడు, దానిని మరిచిపోవద్దు. ఇప్పుడు దానిని మీ మనసులో ఉంచుకొనండి, ఈ విషయాలను ముందుగా తీసుకొనండి, పిమ్మట ముద్రించుట అనగా పరిశుద్ధాత్మ శరీరములోనికి మనలను ఆ కప్పు (లేక) మూత ముద్రిస్తుంది. (ఒక మార్గదర్శి 62-1014 సా॥ ).

**దేవుని యొక్క రాజ్యము పరిశుద్ధాత్మ మీలో ఉండుట**

★ **ప్రవక్త మాట:** 491-99, "నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నదేమనగా ఒకడు కొత్తగా జన్మించితేనే గానీ అతడు దేవుని రాజ్యము చూడలేడు". ఇప్పుడు, దేవుని రాజ్యమును చూడలేరు ఎందుకనగా దేవుని రాజ్యము అనగా పరిశుద్ధాత్మ గనుక...దేవుని రాజ్యము, పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమగా, అది మీలోనేయున్నది. అది పరిశుద్ధాత్మ మరియు దీనిని మీరు మీ కళ్లతో చూడలేరు. కావున చూచుట అనగా అర్థంచేసుకొనుట, (ప్రశ్నలు & జవాబులు 59-1223).

# పుత్ర స్వీకారము (దత్తత)-కుమ్మరింపు

ప్రియ విశ్వాసులారా, గమనించండి కుమ్మరింపు లేక పెంతుకోస్తు యొక్క సంపూర్ణతను ప్రసంగించుటకు ప్రవక్త వాడిన ఇంకొక పదజాలము "పుత్ర స్వీకారము లేక ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారుడు" ఇది ఇలా ఉంటుండగా అనేకమైన వర్తమానపు బోధకులు వారు ఇప్పుడే దత్తత కుమారులుగా ఉన్నామని లేక ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులుగా ఉన్నామని ఎరుగకయే బోధించుచున్నారు.

అట్టిరీతిగా వారు దీనిని ఇప్పుడే కలిగియున్నామని చెప్పుకోవడం అనేది పెంతుకోస్తు యొక్క సంపూర్ణతను మరియు ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపును ఇప్పుడే వారు కలిగియున్నామని చెప్పుకొనుటయైయున్నది. అయితే దీనికి విరుద్ధముగా ప్రవక్త చెప్పినదేమనగా అది ఇంకా రావలసియున్నదని పుత్రస్వీకారమే పరిశుద్ధాత్మ అని నిరూపించుటకు ప్రవక్త వివిధ రకాలైన పదాలను వాడారు మరియు ఇది వధువును చివరగా కదలింపచేయు శక్తిగా ఉంటుంది.

★ ***రోమా 8:19-23 "దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగులు ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి నాశనముకు లోనయిన దాస్యములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల***

*స్వాతంత్ర్యము పొందునను నిరీక్షణకలదై, స్వేచ్ఛగాకాక దానిని లోపరిచిన వాని మూలముగా వ్యర్ధపరచబడెను. సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదన పడుచున్నదని యెరుగుదుము. అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలములనొందిన మనముకూడా దత్త పుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచన కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము".*

పై లేఖనము మాట్లాడుచున్నదేమనగా సర్వశరీరమును విమోచించుటకు అంత్య కాలపు పుత్ర స్వీకారము లేక కడవరి కుమ్మరింపు అవసరమని అది మొదటి పునరుత్థానమును తీసుకువచ్చును మరియు ఎత్తబాటుకు ముందుగా జీవించియున్న పరిశుద్ధుల శరీరమును మార్పుచేయుటకు అవసరం.

***రోమా 8:11 మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివశించిన యెడల, మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడా మీలో నివశించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును.***

అది సంఘము కేవలము ఆత్మ యొక్క ప్రథమ ఫలాలనే కలిగియున్నది మరియు వారు సంపూర్ణ విమోచన కొరకు ఎదురుచూచారు.

***గలతీ 4:1-6 లో నుండి ప్రవక్త వివరించినదేమనగా అట్టి రకమైన దత్తత అనేది పాత నిబంధనలో ఒక తండ్రి తన కుమారునికి శిక్షణ ఇచ్చిన తరువాత తండ్రి యొక్క స్థానములోనికి మరియు అధికారములోనికి తీసుకొనుటగా చెప్పిరి. అనగా ఆ తండ్రి ఆ కుమారునిలోనికి అట్టిరకమైన శక్తిని పెట్టినప్పుడు మాత్రమే అప్పుడు అతడు ఒక ప్రత్యక్షపరచబడిన లేక ప్రదర్శింపబడిన కుమారుడు అవుతాడు.***

**< 1వ యోహాను 3:8 ఇందు నిమిత్తమే కదా దేవుని కుమారుడు ప్రత్యక్షపరచబడియున్నాడు >.**

యేసు పరిశుద్ధాత్మ ద్వారా శిక్షణ పొందాడు. తండ్రి దైవత్వము యొక్క సర్వ సంపూర్ణత, శక్తిని మరియు అధికారమును ఆయనలో పెట్టాడు; అదియే ఆయన యొక్క పుత్ర స్వీకారము (దత్తత). ఆయన ఆ యొక్క శక్తిని ప్రదర్శించినపుడు, అతడు ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారుడాయెను. పిమ్మట ఆయన అనగా ఆ కుమారుడు తండ్రి నుండి పొందుకొనిన ఆ శక్తిని తన యొక్క పునరుత్థానములోను ఎత్తబాటులోనూ ప్రదర్శించాడు. అయితే గమనించండి, కొంతమంది యేసు యొక్క పుత్ర స్వీకారము అనే కార్యక్రమాన్ని ఆయన రూపాంతరపు కొండ మీద పొందినదే అని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు.

కుమారునిలోనున్న అదే శక్తి ఆయన యొక్క సంఘములో పెట్టబడినది:

< అపొ॥ 1:8 పరిశుద్ధాత్మ మీ మీదకు వచ్చినపుడు మీరు శక్తినొందెదరు >. కేవలం అప్పుడు మాత్రమే వారు దత్తత కుమారులు (Adopted Sons)గా మారెదరు.

**దత్తత-దేవుడు తన యొక్క శక్తిని మరియు తన యొక్క సంపూర్ణతను మనలోనికి కుమ్మరిస్తాడు**

★ **ప్రవక్త మాట:** 51, దేవుడు నా గూర్చి మరియు నీ గూర్చి ఎదురుచూస్తున్నాడు సంఘము నీ కొరకు మరియు నా కొరకు ఎదురుచూస్తుంది: దత్తత సమయము దేవుడు మనలోనికి తన సంపూర్ణతను, తన శక్తిని, తన పునరుత్థానమును అనగా సంఘము మరియు క్రీస్తు కలసికట్టుగా, ఎంతో దగ్గరగా క్రీస్తు మన మధ్య దృశ్యమయ్యేవరకు... మృతులను లేపుట, మరియు మనము ఎత్తబాటులోనికి వెళ్లెదము. ఇప్పుడు పరిశుద్ధాత్మను కలిగి ఎవరు ఎత్తబాటులోనికి వెళ్లెదరు వారిని మనము చూడబోవుచున్నాము. ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమ మృతులు బ్రతుకలేరు. అది నిజము. కేవలం పరిశుద్ధాత్మతో నింపబడిన ప్రజలు మాత్రమే ఎత్తబాటులోనికి వెళ్లిరి. (ఎందుకొరకు పరిశుద్ధాత్మ ఇవ్వబడినది 59-1217).

**దత్తతకు మరియు ఎత్తబడే కృప కొరకు పరిశుద్ధాత్మ**

★ **ప్రవక్త మాట: 155**, పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? అది నీలో ఉన్న దేవుడే. అది ఎందుకొరకు? ఆయన తన ప్రజల మధ్య ఆయన యొక్క పనిని కొనసాగించుటకు; ఆయన యొక్క సంఘమును కలిసికట్టుగా తీసుకువచ్చుటకు; ఆయన యొక్క దినములో లూథరన్‌లకు, మెథడిస్టులకు, మరియు పెంతుకోస్తులకు అతీతముగా తీసుకువచ్చి ఆ సంఘమును

దత్తతకు మరియు ఎత్తబడే కృప కొరకు తీసుకువచ్చును. అనగా సంఘములో ఈ భాగము, ఈ సంఘములో ఆత్మ ఇక్కడ కదులునప్పుడు అది పైకి లేస్తుంది. మరియు అది ఆత్మను కలిగి విమోచింపబడిన ప్రజలందరినీ. (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది 59-1217).

**నేడు పరిశుద్ధాత్మ యొక్క క్రియ-సంఘమును స్థానములో ఉంచుట-ఐదు విధములైన వాస్తవమైన దత్తత సమీపించియున్నది**

✶ **ప్రవక్త మాట:** E-22, ఇప్పుడు, ఒక కుటుంబములో జన్మించిన అదే కుమారుడు మరలా అదే కుటుంబములోనికి ఒక దత్తత కుమారునిగా స్వీకరించబడవలసియున్నాడు. లేదా అదే కుటుంబంలోనికి అతనికి ఒక స్థానమును ఇవ్వాలి. మరియు నేను నమ్ముచున్నదేమనగా సంఘము మధ్య నేడు అది పరిశుద్ధాత్మ యొక్క పనియైయున్నది అనగా సంఘములోనికి ఒక ప్రత్యేకమైన స్థానములో అపొస్తలులను, ఉపదేశకులను, ప్రవక్తలను మరియు మొ॥ వారిని... మూడు మరియు మనము అనేకమైన అబద్ధపు హెచ్చరికలను చూచాము. మరియు ప్రజల మధ్య అట్టివి కదులుచున్నవి. అయితే ఒక నిజమైన దత్తత ఇప్పుడు సమీపించియున్నది. నేను దానిని నమ్ముచున్నాను. దేవుడు సంఘములోనికి పెట్టబడవలసియున్నాడు అది దేవుని యొక్క పని మనిషి పనికాదు. (దాగియున్న జీవము 55-1006 మ॥ ).

**దత్తత సమయము కొరకు ఎదురుచూచుట-పరిశుద్ధాత్మలోనికి కదులుట**

✶ **ప్రవక్త మాట:** E-51, ఓ దేవా, మా తండ్రీ...మేము మూలుగుచున్నాము, ఆ దత్తత సమయము కొరకు ఎదురుచూచుచున్నాము. మరియు మేము నమ్ముచున్నదేమనగా, ఈ దినాలలో ఏదో ఒక దినమున పరిశుద్ధాత్మలోనికి కదిలిపోవచ్చును, ఒక నూతన జన్మతో కాదు ఎందుకనగా దానిని మనము క్రీస్తు ద్వారా పొందుకొనియున్నాము అయితే అప్పుడు మీరు మీ సంఘమును దత్తత చేస్తారు. పిమ్మట ఆమె ప్రభువు యొక్క పునరుత్థాన శక్తిలో వస్త్రము ధరిస్తుంది. మరియు తండ్రీ మేము ప్రార్థించుచున్నాము, మీరు దీనిని త్వరగా చేసెదరని ఎందుకనగా దినాలు చాలా చీకటిగానూ చెడ్డగానూ ముందు ఉన్నవి. ప్రభువా, నీవు నీ యొక్క కుటుంబములోనికి మమ్ములను దత్తత తీసుకుంటావని ప్రార్థించుచున్నాము. మాకు అవసరమైన అధికారమును ప్రసాదించండి దానిని కాదనే వాడిని మేము గెలిచేటట్లుగా చేయండి. (క్రీస్తులో విశ్వాసుల యొక్క స్థానము 55-0116 మ॥ ).

**తన కుమారులను దత్తత చేయుట దేవుడు ప్రారంభించారు**

✶ **ప్రవక్త మాట:** E-47, ఇప్పుడు, దేవుడు దేనినైతే చేసియున్నాడో, మనము ఈ విషయాలు చూచుటకు గల కారణము మరియు మనము ఎరిగినది ఏమనగా స్నేహితుడా, ఎక్కడో ఏదో తప్పు ఉన్నది. దేవుని వాగ్దానములను మనము చూస్తున్నాము; వాటిని మనము దేవుని వాక్యములో చూస్తున్నాము అయితే నా దీనమైన అభిప్రాయమేమనగా దేవుడు తన యొక్క కుమారుని దత్తత చేయుట ప్రారంభించాడు ఒక వైపు నుండి ఆయనను స్థాయి ప్రకారముగా పిలుచుచున్నాడు, అతనికి ఒక పరిచర్యను అప్పగిస్తున్నాడు. ఆ ఉద్దేశ్యము కొరకు వారిని అభిషేకిస్తున్నారు మరియు వారిని బయటకు పంపిస్తున్నాడు. ఆయన చేయునప్పుడు ఏమి జరుగునో గమనించండి.

ఆయన అతనికి ఇవ్వబోవు ప్రతీ ఆస్తి రాబోవుచున్నది. దేవుడు తన స్వంత కుమారుని కూడా అలాగే చేశాడు...''పరలోకములోనూ మరియు మీదనున్న సమస్త అధికారములు నా చేతికివ్వబడినవని యేసు చెప్పినదానిలో ఆశ్చర్యము లేదు''. ఆయన దేవుని యొక్క మహిమయుక్తమైన రాజ్యములోనికి తన తండ్రి ద్వారా దత్తత చేయబడ్డాడు...ఇప్పుడు, ఆయన సంఘములోనికి ఏదో ఒక దినమున పరిశుద్ధాత్మ నీతో మాట్లాడుతుంది, ఒక వైపు నుండి నిన్ను ఒక చిన్న బండమీదకు పిలుస్తుంది లేక స్థానపు గది నుండి గాని మరిఎక్కడ నుండైనా గానీ అప్పుడు నిన్ను ప్రత్యేకమైన సేవకొరకు.

ఒక పెద్ద గానీ లేక ఒక ప్రెస్బిటేరియన్ నీ మీద చేతులుంచి అభిషేకించనవసరం లేదు. నీ లోపలికి ఒక నూతన పరిచర్య ఉంచుట కొరకు సర్వశక్తి గల దేవుడే నిన్ను తన చేతులతో అభిషేకిస్తాడు మరియు నీకు ఒక నూతన వస్త్రమునిచ్చి నిన్ను ఒక మాదిరిగా ఉంచుతాడు పిమ్మట వేధించే దయ్యపు సమూహాలు ఏమియూ నిన్ను కలవరపరచలేవు. దేవా, ఇటువంటి ఆశీర్వాదమును మాలో ప్రతీ ఒక్కరమూ పొందుకొనేటట్లుగా మా సహోదరులకు ప్రసాదించండి. (క్రీస్తులోని స్థానము 55-0116 మ॥ ).

**దత్తత సమీపముగానున్నది-తర్వాత రాబోవుగొప్ప కదలిక-ఐదు విధములైన పరిచర్య**

★ **ప్రవక్త మాట:** E-23, ఇప్పుడు, నేను నమ్ముచున్నదేమనగా, ఈ దినాన సంఘము దానికి చేరియున్నది అనగా సంఘములో దేవుని కొరకు తర్వాత రాబోవు గొప్ప కదలిక ఏమనగా...మనము ఈ యొక్క అసత్య హెచ్చరికలను చూచిన పిమ్మట...అయితే ఇప్పుడు, దేవుడు తన సంఘములో సరిగ్గా స్థాపిస్తాడు. అపొస్తలులను, ప్రవక్తలను, ఉపదేశకులను, సువార్తికులను...మానవులు తయారుచేసిన పాఠశాలలు కావుగానీ దేవుడు సంఘములోనికి ఉంచుతాడు. ఒకే రాత్రిన స్థాపించబడిన వేదాంతం కాదుగానీ దేవుడు తాను ఎన్నిక ప్రకారముగా సంఘములో ఉంచుతాడు, పరిశుద్ధాత్మ ఈ సంఘమును శిక్షణ ఇచ్చిపైకి లేపునట్లుగా మరియు అక్కడ దేవుడు ఉండవలసిన స్థానములోనికి స్వీకరిస్తాడు. వారు ఇదివరకే ఆయన కుమారులైనప్పటికీ ఆయన వారికొరకు ఉంచిన స్థానము కొరకు వారు యోగ్యులా కాదా అని తెలుసుకొనుటకు ఆ దత్తత సమీపించియున్నది మరియు సంఘము యొక్క ఉపమానము అదే దానికొరకు సమయం ఆసన్నమైంది. ఇప్పుడు, దాగియున్న జీవము వెనుకకు వెళ్లెదము మరియు ఈ దత్తత స్థానమును పొందుకొనుటకు ఏది మనకు అవసరమో దానిని పొందుకొనెదము. (దాచియుంచిన జీవము 55-1006 మ॥ ).

**దత్తత తర్వాత సమస్త ప్రపంచం తెలుసుకుంటుంది**

★ **ప్రవక్త మాట:** E-66, దేవుడు ఆయన నిన్ను చూచిన విధముగా, నిన్ను తన సంఘములో పెడతాడు, నిన్ను ఆయన యొక్క కుటుంబములోనికి స్వీకరించిన తర్వాత...నీపై ఆ వస్త్రము ఉంచి పిమ్మట ఇలా చెప్తాడు,"**ఇప్పుడు, నా కుమారుడా, సువార్త ప్రకటించుటకు నేను నిన్ను పంపుచున్నాను**.దానిని గూర్చి అప్పుడు సర్వప్రపంచమూ తెలుసుకుంటుంది. కుమారుడా, రోగులకొరకు ప్రార్థించుటకు నేను నిన్ను పంపియున్నాను...అయితే దానిని నీవు తీయజాలవు. దానిని నీవు మానసికముగా చేయలేవు. **దేవుడు తన వరములను నిరూపిస్తాడు**. దేవుడు ఆయన యొక్క వరాలను రుజువు చేస్తాడు. అయితే వరములు ఇచ్చువాడు లేకుండా వరములు ఎందుకు?...వీటి పరిస్థితి అలాగే ఉన్నది. (పెంతుకోస్తు విఫలమైనదని నేను తలంచుచున్నాను 55-1111).

**పరిశుద్ధాత్మ ద్వారా శరీరములోనికి స్వీకరించబడుట**

★ **ప్రవక్త మాట:** E-70, ఓ, ఆయన నిజమైనవాడు. తండ్రి ద్వారా సహవాసములోనికి స్వీకరించబడుట మరియు పరిశుద్ధాత్మ ద్వారా విశ్వాసుల శరీరములోనికి పెట్టబడుట మరియు నిరూపించబడిన ఒక పరిచర్య, రుజువు చేయుట...దానిని గూర్చి వారు ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం లేదు దేవుడు తన పిల్లలు గూర్చి మాట్లాడతాడు దేవుడు తన వరముల గూర్చి సాక్షమిస్తారు...ఆయన ప్రజలను ఆయన యొక్క స్వంత ప్రియమైన సంఘము శరీరములోనికి స్వీకరిస్తాడు, అటు పిమ్మట ఎత్తబాటు వచ్చును. మీరు అప్పుడు నిందారహితముగా కనబడుదురు ఎందుచేతననగా మీరు రాజు యొక్క సన్నిధిలో జీవిస్తున్నారు. స్నేహితుడా, అచ్చట ఒక రహస్యం ఉన్నది.(పెంతుకోస్తు విఫలమైనదని నేను భావిస్తున్నాను 55-1111).

**పుత్ర స్వీకార సమయము సమీపించియున్నది**

★ **ప్రవక్త మాట:** E-34, ఆయన ముందుగానే తన యొక్క కుటుంబములో జన్మించి, కుమారుడైనప్పటికీ మరలా ఆయన అదే కుటుంబములో స్వీకరింపబడవలసి (దత్తత) ఉన్నాడు. ఆయన దత్తత చేయబడ్డాడు, బయటకు పిలువబడి వస్త్రముతో ధరించబడ్డాడు మరియు ఆయన ఇది వరకే జన్మించిన అదే కుటుంబములోనికి మరలా దత్తత చేయబడ్డాడు...దేవుడు తన యొక్క సంఘములోనికి తన పిల్లలను పెట్టుచున్నాడు...దేవుడు ఇంకా తన పిల్లలను పెట్టుచున్నాడు...దేవుడు ఇంకా తన పిల్లలను తన సంఘములోనికి పెట్టుచున్నాడు. ఆ దత్తత సమయము సమీపించియున్నది. (యెహోవా యీరే 56-0224).

**దత్తత చేయబడుట-నేడు సంఘం ఎక్కడ ఉండాలో అక్కడకు**

★ **ప్రవక్త మాట:** E-39, ఆ కార్యక్రమము జరిగిన పిమ్మట, ఆ కుమారునికి ఒక హక్కు వస్తుంది అప్పుడు ఆ కుమారుని యొక్క పేరు ఆ చెక్ మీద తన తండ్రి యొక్క పేరు ఎలా ఉంటుందో, అతను పేరునూ అలాగే ఉంటుంది. నేడునూ సంఘము కూడా అచ్చటే ఉండవలసి ఉంది."మరియు నేను నీ తండ్రి వద్దకు వెళ్లుచున్నాను కావున నేను చేయు క్రియలు మీరూనూ చేయుదురు మరి వాటికంటే గొప్పవి చేయుదురు. (ఆయన మాట వినుడి 56-1215).

**ఐదు విధములుగా శరీరములోనికి పెట్టబడబోవుట**

★ **ప్రవక్త మాట:** E-28, దేవుడు ఒక దినాన, దేవుని యొక్క ఆత్మతో ప్రజలు తిరిగి జన్మించినచో మరియు బోధకుడు ఒక దినమున తండ్రి వద్దకు వర్తమానమును తీసుకొని వస్తాడు, ఒక ప్రక్కకు పిలుస్తాడు, దేవుని ద్వారా దర్శించండి పిమ్మట క్రీస్తు యొక్క శరీరములోనికి ఉపదేశకుడు, ప్రవక్త, సువార్తికుడు, బోధకుడు, కాపరి వలె స్థానములో పెట్టబడతారు. నీవు ఏ రకమైన విధేయతను కలిగియున్నప్పటికీ నీవు పుట్టియున్నావు గనుక దేవుడు ఆ వ్యక్తిని ఉంచుతాడు. దీనిని మీరు చూచారా? (మీరు ఆయనను వినండి 57-0125).

**దేవుడు తన సంఘమును ఒక స్థానములో ఉంచుటకు ప్రయత్నించుచున్నాడు**

★ **ప్రవక్త మాట:** E-38, ఆ తండ్రి, ఆ కుమారుని, ఆయన యొక్క సొంత కుటుంబములోనికి దత్తత (Adopting) చేస్తున్నాడు, ఆయన జన్మించిన అదే కుటుంబములోనికి...ఇప్పుడు చూచారా? నీవు జన్మించావు, దేవుని ఆత్మ ద్వారా నీవు మరలా జన్మించినప్పుడు నీవు దేవుడు ఆయన యొక్క సంఘమును అలాగే ఉంచుతూ అనగా వారిని వారి యొక్క స్థానములోనికి పెడతాడు అయితే బోధకులైన మనుషులు దానిని తయారుచేస్తున్నారు, ఓ, హల్లెలూయ మనమంతా ఇదే అయిఉన్నాము మనమంతా అదే అయిఉన్నాము. ఓ, నా, ఎంత మిశ్రణము జరిగియున్నది. ఇది ఒక స్థానములో పెట్టబడుట. (ఆయన మాట వినుడి 57-0519 మ॥ ).

**దత్తత-పరిశుద్ధాత్మ ద్వారా బాప్తిస్మము పొందుట - యోహాను సువార్త 14:12-14 నేడు సంఘము ఎక్కడ ఉండవలసినది అనగా...**

★ **ప్రవక్త మాట:** E-24, ఇప్పుడు, సంఘము నేడు అక్కడే ఉండవలసియున్నది. యేసు చెప్పెను, “నేను చేయు ఈ నా క్రియలు వారునూ చేయుదురు. నా నామములో దేనినైనా అడిగినచో నేను దానిని ఇచ్చెదను”. దానిని గూర్చి ఎందుకు మనము భయపడుచున్నాము? విషయమేమిటి? క్రీస్తు పరిశుద్ధాత్మతో వస్త్రము ధరించుకొనినచో మరియు తిరిగి జన్మించి మరలా ఆ యొక్క పరిశుద్ధాత్మ ద్వారా ఆ శరీరములోనికి బాప్తిస్మము పొందినచో, ఆయన ఒక నిజ దేవుని సాక్షి అయినచో అప్పుడు మీరు దేనినైనా అడగండి అవి మీకు అనుగ్రహింపబడును. (ఆయన మాట వినుడి 58-0126).

**క్రీస్తులోనున్న సమస్త శక్తిని దేవుడు ఏదో ఒక దినాన తన కుమారులలో పెట్టును**

★ **ప్రవక్త మాట:** E-37, ఇప్పుడు, మీరు చూడండి, యేసు ఒక వాస్తవమైన కుమారుడు అని దేవునికి రుజువుచేయబడ్డాడు. మరియు దేవుడు ఆయనను ఆ పర్వతము పైకి తీసుకొని వెళ్లియున్నాడు...దేవుడు ఆయనకు అమర్త్యత అనే వస్త్రమును ధరింపచేశాడు, దాని అర్ధమేమనగా ఆయన కుమారునిగా స్వీకరించాడు. అదే విషయమును దేవుడు ఈ భూమి మీద ఏదో ఒక దినమున తన కుమారుడుకి కూడా చేస్తాడు, నిన్ను ఆయన ఒక ప్రక్కకు పిలిచి సంఘమునకు, నీవు ఆయనకు విధేయత చూపినచో దేవుని వాక్యము రాకడకు ముందుగా సంఘములోనికి పెడతాడు...క్రీస్తులో ఉన్న సమస్త అధికారాలు సంఘములోనికి ఆయన ఉంచుతాడు. దేవునిలో ఉన్న సమస్తము యేసులోనికి కుమ్మరించబడినది; యేసులో ఉన్న సమస్తము సంఘములోనికి ఆయన కుమ్మరిస్తాడు, దేవుడు తన పనిని నెరవేర్చబడవలెనని కోరుచున్నాడు, ఆయన దానిని తన కుమారునిలోనికి పంపాడు. కుమారుడు తన పనిని చేయబడవలెనని కోరుచున్నాడు, దానిని సంఘములోనికి పంపాడు. “నేను తండ్రియందును, తండ్రి నాయందును మరియు నేను మీయందును మరియు మీరు నాయందునూ ఉన్నామని ఆ దినమున మీరు తెలుసుకొందురు”. ఆ దినమున, ఎందుచేతననగా దేవుని యొక్క అదే శక్తి అనగా యెహోవా దేవునిలోనున్న అదే శక్తి యేసుక్రీస్తులోనికి వచ్చియున్నది. క్రీస్తులో ఉన్న అదే శక్తి యేసుక్రీస్తులోనికి వచ్చియున్నది. క్రీస్తులో ఉన్న అదే శక్తి క్రీస్తు యొక్క శరీరమైన కుమారులలో ఉంచబడును. (ఆయనను వినండి 60-0313).

**జన్మించుట-పిమ్మట శరీరములోనికి పెట్టబడుట-ఐదు వరములు**

★ **ప్రవక్త మాట: 193,** అయితే మనందరమూ పరిశుద్ధాత్మ ద్వారా జన్మించియున్నాము అది నిజమేనా?...మనము జన్మించిన పిమ్మట పుత్ర స్వీకారమునకు నిర్ణయింపబడ్డాము అనగా క్రీస్తు యొక్క శరీరములోనికి పెట్టబడుటకు. నాభావం

మీరు గ్రహించారా? క్రీస్తు యొక్క శరీరము అనగా ఏమిటి? కొంతమంది అపొస్తలులు; కొంతమంది సువార్తికులు మరియు కొంతమంది కాపరులు. అది నిజమేనా? మనము పిలువబడ్డాము. మిగతావారు భాషలు మాట్లాడే వరమును, భాషలకు అర్థం చెప్పే వరమును, జ్ఞాన వరము, వివేచనా వరము, అద్భుతాలు మరియు ఆశ్చర్యకార్యాలు ఇవన్నియూ వివిధ రకాలైన వరములు. (ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు 60-0518).

**పుత్ర స్వీకారము-గొప్ప శక్తిలోనున్న సంఘము-అననీయా సప్పీరాలు బయలుపరచబడుట**

⋆ **ప్రవక్త మాట:** 201, పిమ్మట దేవుని యొక్క సంఘమును మీరు చూడబోవుదురు అనగా అది తన స్థానమును పొందుకొనెను. అప్పుడు ఫిలిష్తీయులు దానివెనుకకు వెళ్లెదరు. వారి పొట్టి వస్త్రములు వెళ్లిపోవును జుత్తు తిరిగిపోవును, ముఖములు కడగబడును, సిగరెట్టులు మాయమైపోవును అది నిజము. సంఘము దాని యొక్క అధిక శక్తిలోకి వచ్చినప్పుడు వారిలో అననీయ మరియు సప్పీరాలు బయటపడెదరు. అవునండి. ఆ యొక్క పరిశుద్ధ సంఘము దాని యొక్క శక్తితో దేవుని కుమారులుగా దేవుని యొక్క కుటుంబములో ఉంచబడినప్పుడు ఒక శక్తివంతమైన సంఘము మహిమలో అచ్చట నిలువబడుట మీరు అక్కడ చూచెదరు. ఓ, దానికొరకే ఆయన వచ్చుచున్నాడు. (ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు 60-0518).

**దేవుడు తన యొక్క ప్రజలను క్రీస్తుతో ఒక స్థానములోనికి పెట్టుటకు ప్రయత్నించుచున్నాడు**

⋆ **ప్రవక్త మాట:** 32...ఆ దత్తత, లేక ప్రజలను స్థానములోనికి పెట్టుట,దేవుడు ఎలా ఆయన యొక్క ప్రజలను ఒక స్థితిలో ఉంచుటకు ప్రయత్నించుచున్నాడు...మీరు ఒకటి చెప్పండి వింటాను. స్థితిలో ఉండుట. (స్థానములో ఉంచుట అని సంఘము చెప్పుచున్నది-సంపా॥ ). ఒక శరీరము (ఒక శరీరము-సంపా॥ ) యేసుక్రీస్తు యొక్క (యేసుక్రీస్తు యొక్క -సంపా॥) క్రీస్తులో (క్రీస్తులో-సంపా॥) పరిశుద్ధాత్మ ఎక్కడైతే నడిపిస్తుందో అక్కడ మీరు ఉన్నారు. చూచారా? మనలను ఒక స్థితిలోనికి పెట్టుట ఎఫెస్సీ పత్రిక దానినే చూపించుచున్నది. (క్రీస్తులోని స్థానము 60-0522 ఉ॥ ).

**ప్రదర్శింపబడిన కుమారులు-ఆయన యొక్క సంఘమును ఒక స్థితిలోనికి పెట్టుట-క్రీస్తుని ప్రదర్శించుట**

⋆ **ప్రవక్త మాట:** 158; దేనికొరకు సమస్తమును ఎదురుచూచుచున్నది. సర్వసృష్టి దేని కొరకు ఎదురుచూచుచున్నది! దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు. ఇది సంఘము దాని యొక్క స్థితిలోనికి రావడం గూర్చి ఎదురుచూచుచున్నది...అది నిజమేనా? ఎదురుచూచుట, దేవుడు తనకు తానుగానే తన సంఘమును ఒక స్థితిలో ఉంచుటకు ప్రయత్నించుచున్నాడు, దానిని పొందుకొని దాని ద్వారా దాని వలె పనిచేయుటకు చెప్పుచున్నాడు, అచ్చట నా యొక్క ఆత్మ ఉచితముగా ప్రవహించుచున్నది. అది అచ్చటనున్నది. నేను ఇక్కడ పనిచేయగలను. ఇక్కడ వేరొక వ్యక్తిని పొందుకొని ఆయనను ఆ యొక్క స్థానములో ఉంచుట. నేను ఆయనను స్థానములో పెట్టగలను. దత్తత, స్థితిలో ఉంచుట, ప్రదర్శించుట, ఆయనను ఇచ్చట నుండి బయటకు తీసి ఆయన కొరకు ఒక స్వీకార కార్యక్రమమును చేయుట, ఒక దూతతో ఆయనను దర్శించుట ఆయనకు ఏదో ఒకటి చెప్పుట... ఇప్పుడు, ఆయన ఏదో ఒకటి తయారుచేసినచో, అది పనిచేయదు... మనము దానిని చాలా ఎక్కువగా కలిగియున్నాము. అయితే నా భావమేమనగా దేవుని కుమారుల యొక్క ప్రత్యక్షత, దేవుడు తనకు తానుగా ప్రత్యక్ష పరచబడినప్పుడు ఆయన బయటకు అతనిని పంపిస్తాడు. పిమ్మట ఆయన కూడా వెళ్తాడు మరియు ఆయన ఏమి చెప్పినా సత్యము. ఆయన ఏమి చేసినా అది సత్యము. ఆయన చేయునది ఏమిటనగా, క్రీస్తును ప్రదర్శించుటయే. (క్రీస్తులోని స్థానము 60-0522 ఉ॥ ).

**దత్తత కొరకు నిరాశ - కాలము యొక్క సంపూర్ణతతో కుమారులు ప్రత్యక్షపరచబడుట**

⋆ **ప్రవక్త మాట: 163,** మీరు కాలము యొక్క నిర్వాహము (విభజన) గూర్చి నమ్ముచున్నారా? బైబిల్ అలా చెప్పుచున్నది, కాలము యొక్క సంపూర్ణ విభజనలో... కాలము యొక్క సంపూర్ణత అంటే ఏమిటి? మోషే ధర్మ శాస్త్రము యొక్క కాల నిర్వాహము ఉన్నది. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క కాల నిర్వాహము ఉన్నది. క్రీస్తు యొక్క కాల నిర్వాహము ఉన్నది. సంఘశాఖల కాల నిర్వాహము (విభజనే) ఉన్నది. పరిశుద్ధాత్మ యొక్క కాల నిర్వాహము (మార్పు) ఇప్పుడు పుత్రస్వీకారము యొక్క కాలము దాని కొరకే ఈ ప్రపంచం ఎదురుచూచుచూ మూలుగుచూ ఉన్నది. మరియు కాలము యొక్క సంపూర్ణత

పంచబడినప్పుడు... ఆ కాలము యొక్క సంపూర్ణత అనగా? మృతులులేచుట, రోగములు ఆగిపోవుట సమస్త భూమి మూలుగుట ఆగిపోవుట, కాలము యొక్క సంపూర్ణ మార్పు...

ఈ యొక్క కాలము యొక్క సంపూర్ణత విభజనలో క్రీస్తులో ఆయన సమస్తము ఐక్యముచేయును....ఆయన దానిని ఎలా చేస్తాడు?...క్రీస్తులోనికి నీవు ఎలా వెళ్లెదవు? ఒకే ఆత్మ ద్వారా మనమందరమూ ఒకే శరీరములోనికి మరియు ఆ శరీరము ఎవరి యొక్క శరీరము? (క్రీస్తు యొక్క-సంపా॥ ) అది కలిసికట్టుగా ఈ కాల అంతములోనికి వచ్చినపుడు అది ఈ కాలములో దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురుచూచును. అనగా ఆయన అందరినీ పోగుచేసి క్రీస్తులోనికి అందరినీ తెచ్చును. ఆయనలోనికి వారు ఎలా వెళ్లెదరు? 1వ కొరింథీ 12, ఒకే ఆత్మ ద్వారా మనమందరమూ ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందాము. అదియే క్రీస్తు యొక్క శరీరము మరియు ఆయన కలిగియున్న ప్రతీ మంచిని, ప్రతీ వరములో పాలిభాగస్తులమైయున్నాము. అది సరియేనా? క్రీస్తు మరియు ఆయన యొక్క సంఘము ఐక్యత కొరకు సమస్త భూమి మొర్ర పెట్టుచూ, ఎదురుచూచుచూ, ప్రత్యక్షత కొరకు మూలుగుచున్నది. అది...కాలము యొక్క సంపూర్ణ విభాగము...అవన్నియూ ఒక దానిలోనికి కలియుట...క్రీస్తునందు పరలోకములో ఉన్నవే గానీ, మరియు భూమి మీదనున్నవేగానీ ఆయనలోనున్నవి. (క్రీస్తులోని స్థానము 60-0522 ఉ॥ ).

**దేవదూత మీకు ప్రత్యక్షమవుతుంది మరియు ఆయన కొరకు పనిచేయుటకు నీకు శక్తినిస్తుంది**

⋆ **ప్రవక్త మాట:** E-76, ఓ, ఆయన నిన్ను అప్పుడప్పుడు బయటకు తీసుకువెళ్తాడు, ఒక దేవదూత నీకు కన్పిస్తుంది. నీ మీదకు ఆయన యొక్క శక్తి వస్త్రము ఉంచుతాడు మరియు దత్తత ద్వారా ఆయన నిన్ను స్వీకరిస్తాడు పిమ్మట ఆయన కొరకు పనిచేయుటకు ఆయన నీకు శక్తినిస్తాడు. (ఆయనను వినండి 60-0806).

**పరిశుద్ధాత్మ ఆ యొక్క స్వీకరించబడిన లేక దత్తత చేయబడిన కుమారుల పైకి వచ్చునపుడు అదే కార్యములను చేయును**

⋆ **ప్రవక్త మాట:** E-61, ఇప్పుడు, ఇది పరిశుద్ధాత్మనే? మంచిది, అది యేసుక్రీస్తు యొక్క క్రియలను చేసినచో అనగా ఆయనలోనున్న అదే ఆత్మ...అప్పుడు దేవునియందు విశ్వసించు మీరు కూడా దానియందు నిశ్చయత కలిగియుండగలరు మరియు పరిశుద్ధాత్మను నీవు కలిగియున్నావని నీవు నమ్మెదవు. అది అదే పరిశుద్ధాత్మ ఎందుకనగా అది అదే విషయములను చేయుచున్నది. అది దేవుని యొక్క నిజ కుమారుని మీదకు వచ్చునప్పుడు కూడా అదే చేయును. అది దత్తత యొక్క కుమారులు మరియు కుమార్తెలు మీదకు వచ్చునపుడు, అది అచ్చట చేసినవే మరలా చేయును. అది దేవుని నుండి వచ్చుచున్నదని అప్పుడు సర్వ ప్రపంచ సంఘము తెలుసుకొనును. ఎందుచేతననగా అది (పరిశుద్ధాత్మ-సంపా॥ )మన ప్రభువైన యేసులో చేసిన అవే కార్యములను మరలా చేయును. మరియు ఆయన ద్వారా మనము దత్తత ద్వారా దేవుని యొక్క కుమారులము మరియు కుమార్తెలము అయ్యాము. మరియు ఆయనలోనున్న అదే ఆత్మ మనలోనున్నది. నేను చేయు క్రియలు మీరు కూడా చేయుదురు. ప్రతీ ఒక్కరూ స్పష్టముగా అర్థం చేసుకుంటున్నారా? (అబ్రహాము పునరుద్ధరింపబడెను 61-0211).

**దత్తత-కుమారుని శక్తి మరియు వరము ఇవ్వబడినది**

⋆ **ప్రవక్త మాట:** E-53, మరియు ఇప్పుడు, ఈ కుమారుడు తన యొక్క స్వంత కుటుంబములోనికి పుత్రునిగా స్వీకరించబడినపుడు, అప్పటినుండి, ఆ కుమారునికి శక్తి ఇవ్వబడుతుంది. ఆయనకు వరము ఇవ్వబడుతుంది పిమ్మట ఈయన యొక్క తండ్రి పేరు ఎలాగైతే చెక్ మీద ఉంటుందో ఆలాగే ఇతని పేరు ఉంటుంది. ఎందుచేతననగా అతడు ఇప్పుడు యజమాని అయ్యాడు. (అబ్రహాము మరియు ఆయన తర్వాత ఆయన యొక్క విత్తనము 61-0423).

**నూతన జన్మ, సద్గుణాలు పిమ్మట పుత్ర స్వీకారము-పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడుట**

⋆ **ప్రవక్త మాట:** 25-4. ఇప్పుడు, దేవునికి యేసు విధేయతగా ఉన్నప్పుడు దేవుడు ఆయనను ఒక స్థానములో పెట్టాడు: ఇప్పుడు, దేవుని యొక్క కుటుంబములోనికి పరిశుద్ధాత్మ ద్వారా ఒక సభ్యుడు జన్మించినప్పుడు ఆయనలో ఈ సద్గుణాలు ఉన్నట్లు నిరూపింపబడాలి, అనగా విశ్వాసము, సద్గుణము, జ్ఞానము, ఆశానిగ్రహము, సహనము, సహోదర ప్రేమ మరియు దైవభక్తి ఆయనలో దేవుడు చూడవలసియున్నాడు. పిమ్మట దేవుడు ఆయనను ముద్రించును లేక స్థానములో

పెట్టును. మరియు అచ్చట మీరు దేవుని యొక్క కుమారులను మరియు కుమార్తెలను చూచెదరు. ఎఫెసీ 4:30 చెప్పుచున్నదేమనగా దేవుని యొక్క పరిశుద్ధాత్మను దు:ఖపరచకుడి ఎందుకనగా మీరు మీ యొక్క విమోచనా దినము వరకు ఆయనయందు ముద్రించబడియున్నారు. ఇప్పుడు, బాప్తిస్టులైన మీలో కొంతమంది నిత్య భద్రతలోనికి వెళ్లవలెనని కోరుచున్నారు...అయితే దానిని మీరు పొందుకొనలేదని మీ స్వంత జీవితమే నిరూపించుచున్నది. ఇది దాని వరకు మరియు ఆయన రాజ్యములోనికి దేవుడు నిన్ను ఆయన ద్వారా ముద్రించాడు...పిమ్మట దానిలోనుండి బయటకు వెళ్లిపోవుట లేదు. (దేవదూషణకరమగు నామములు 62-1104 ఉ॥ ).

# ముగింపు

ప్రియులారా గమనించండి, దేవుని ప్రవక్త "ఎత్తబడే శక్తి కొరకు కడవరి పరిశుద్ధాత్మ కుమ్మరింపు" అనే అంశము మీద అనేక బోధనలు స్థాపించాడు. అయితే మేము ఇచ్చిన ప్రవక్త యొక్క ఈ అన్ని కొటేషన్లతో కూడిన వర్తమానానికి అందరూ అనుకూలంగా ప్రతిస్పందిస్తారని మేము ఆశించుటలేదు ఎందుచేతననగా ప్రతీ చోటనూ మూడు రకముల విశ్వాసులు ఉంటారు గనుక.

మరి కొంతమందైతే ఐగుప్తు దేశమే పాలుతేనెలు ప్రవహించు వాగ్దాన దేశమని కూడా నమ్మవచ్చు, ఆ భూమిని స్వతంత్రించుకొనలేమని మరికొంత మంది నమ్మవచ్చు అయితే యెహోషువా మరియు కాలేబు వలే ఎన్నిక చేయబడిన వారు మాత్రము ఆ భూమిని స్వతంత్రించుకుంటామని విశ్వాసము కలిగియుండెదరు. అది పరిశుద్ధాత్మ కుమ్మరింపుకు మాదిరిగానున్నది. అయితే చూడండి, మోషే వర్తమానము క్రింద వారంతా అరణ్యములో చనిపోయారు.

***హెబ్రీ 4:1-6 < ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదమను వాగ్దానము ఇంకా నిలచియుండగా, మీలో ఎవడైననూ ఒకవేళ ఆ వాగ్దానము పొందకుండా తప్పిపోవునేమోనని భయము కలిగియుందము. కాగా ఎవరో కొందరు విశ్రాంతిలో ప్రవేశించుదురు అను మాట నిశ్చయమగును, ముందు సువార్త వినిన వారు అవిధేయత చేత ప్రవేశించలేదు >.***

**గమనించండి, ఎన్నిక చేయబడినవారు మాత్రము యెహోషువా క్రింద ఆ దేశమును స్వతంత్రించుకొన్నారు**

**యెహోషువా వాగ్దానము చేయబడిన అంత్యకాలపు నాయకుడిగా ఉండును – కాలేబు సంఘానికి మాదిరి**

⋆ **ప్రవక్త మాట:** 120-5, ఇప్పుడు ఆ యొక్క వాగ్దాన భూమి సమీపించుచుండగా మనము యెహోషువా మరియు కాలేబుల వలె నిలువబడెదము. ఇవ్వబడుటకు ఆ సమయము ఆసన్నమైనది. హెబ్రీ భాషలో యెహోషువా అనగా రక్షకుడు అని అర్థం. మరియు అతడు సంఘమును అంత్యకాలములో వాగ్దానమునకు నడిపించే ప్రతినిధిగా ఉంటాడు. యెహోషువాతో ఉన్న నమ్మకస్తుడైన విశ్వాసికి కాలేబు మాదిరిగానున్నాడు. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318).

⋆ ప్రియ విశ్వాసులారా, గమనించండి, కోరహు, అభిరామ్ మరియు దాతాను యొక్క ఆత్మలు మోషే కాలము నుండి ఇప్పటి కాలమైన విలియం బ్రాన్‌హాం గారి కాలం వరకు వర్తమానములోనే దాగియున్నారు. వాగ్దానము చేయబడిన ఆత్మ యొక్క కుమ్మరింపు విషయములో ఎంతమందైతే అవిశ్వాసమును కలిగియుంటారో లేదా భావిస్తారో దాని ద్వారా వారి లోపటనున్న అవిశ్వాసపు ఆత్మ బయటపడుతుంది. "సమస్తమును అయిపోయింది". అని వారు బోధిస్తారు. ప్రవక్త నిద్రించిన నుండి ఇంకా ఏమీ లేదు అని బోధించేవీరు ఆయన యొక్క స్వంత లేఖనపరమైన బోధనలను తృణీకరించినట్లే. ఏది ఏమైనప్పటికీ ప్రవక్త మనకు చెప్పినదేమనగా నిజ సంఘము ఎల్లప్పుడూ ఆదిలోనున్న పెంతుకోస్తు సంఘము వలె ఉంటుంది ఎందుకనగా పెంతుకోస్తు ఒక ప్రమాణం (Standard) అయి ఉన్నది. E.O.D.H మరియు దీని యొక్క సేవకులు ఆ ప్రమాణం (నిలకడ) ను స్థాపించుచున్నారు. మరియు పెంతుకోస్తు ప్రమాణముకు వ్యతిరేకముగా, ఉద్దేశ్యపూర్వముగా పనిచేయుచున్న ఆత్మలను మేము క్రీస్తు విరోధిగానూ మరియు సాతాను సంబంధమైనవిగానూ మేము బయలుపరుస్తున్నాము.

**మేము బహిరంగముగా అవిశ్వాసులందరినీ మరియు భిన్న బోధకులందరినీ సవాలు చేస్తున్నాము** అయితే మీరు మీ సవాలును దేవుని వాక్యము ద్వారా మరియు ప్రవక్త విలియం బ్రాన్‌హాంగారి వర్తమానము ద్వారా మాత్రమే నిరూపించాలి (మీ స్వంత అభిప్రాయములను మేము పరిగణలోనికి తీసుకోలేము). ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క

కడవరి కుమ్మరింపు అనే ఈ సిద్ధాంతమును బోధించి, స్థాపించుటలో దేవుని ప్రవక్త ఎక్కడ తప్పుచేశాడో మీరు మీ సవాలుతో నిరూపించవలసియున్నారు.

**పెంతుకోస్తుయే ఒక ప్రమాణం (నిలకడ)**

★ **ప్రవక్త మాట: 66-4,** ఆ రీతిగా, పెంతుకోస్తు వద్ద ఏదైతే సంఘం ఉన్నదో అదియే ప్రమాణం (నిలకడ)గాగల సంఘం. అది ఒక మాదిరి దానికి తప్ప వేరే ఇతర మాదిరి లేదు. (ఎఫెసు సంఘ కాలం 3వ అధ్యా॥ ).

**మారదగని హక్కు: ఆత్మ యొక్క శక్తి**

★ **ప్రవక్త మాట:** 64-4, పెంతుకోస్తు వద్ద ఏదైతే శక్తి ఉన్నదో ఆమె తన యొక్క మార్చదగని (పరాధీనము చేయ వీలుకాని) హక్కును కలిగియున్నది. ప్రారంభములో ఆమె దేవుని యొక్క స్వచ్ఛమైన వాక్యమును కలిగి ఉండేది. వివిధ రకములైన సూచనలు మరియు అద్భుతములు మరియు పరిశుద్ధాత్మ వరములను ఆమె ఆత్మ యొక్క శక్తితో ప్రదర్శించగలిగినది. (ఎఫెసు సంఘకాలం 3వ అధ్యా॥ ).

**నిజ సంఘము పెంతుకోస్తుకు అతి దగ్గరగా ఉండవలసినది**

★ **ప్రవక్త మాట:** 68-1, నిజ సంఘము ఎల్లప్పుడూ ఆది పెంతుకోస్తు వద్దనున్న ప్రారంభ సంఘమువలె ఉండవలసియున్నది. నేటి నిజ సంఘము మొట్టమొదటి ఆది సంఘమునకు దగ్గరగా ఉండవలసియున్నది. (ఎఫెసు సంఘకాలం 3వ అధ్యా॥ ).

**నిజ సంఘం మరియు నిజ సేవకులు, పౌలుగారి వలె ఉండవలసియున్నారు**

★ **ప్రవక్త మాట:** నిజ సంఘము ఎల్లప్పుడూ పెంతుకోస్తు వద్దగల దాని స్థాపకుల వలె ఉండి వారి యొక్క అడుగు జాడలను వెంబడించవలసియున్నది మరియు ఆమె యొక్క వర్తమానికుడు మొదటి సంఘకాల వర్తమానికుడైన అపొస్తలుడైన పౌలుగారిని వెంబడించవలసియున్నారు. ఇదియే దాని యొక్క సామాన్యత అద్భుతము. (ఎఫెసు సంఘకాలము 3వ అధ్యా॥).

**దేవుడు మీ అందరినీ దీవించును గాక**

**-క్రీస్తునందు ఆయన యొక్క దీన దాసుడు**

# బ్రదర్: డాల్టన్ బ్రూస్

★ <u>మా ఇతర E.O.D.H ప్రచురణలు (ఇంగ్లీషులో)</u>

**1) అనువాదపు అడ్డుగజాలు (1వ పుస్తకం)**

**2) యొర్దాను వద్దనున్న మాంబా సర్పము (2వ పుస్తకం)**

**3) అబద్ధపు అభిషక్తులు-మత్తయి 24:24 (3వ పుస్తకం)**

**4) వర్తమానపు అనుచరుల మధ్యనున్న ఐదు పెద్ద సిద్ధాంత విభేదాలు (4వ పుస్తకం)**

**5) ఏడవ ముద్ర, ఏడు ఉరుములు-రెండురకాలైన బోధనలు (5వ పుస్తకం)**

**6) పరిశుద్ధ వర్తమాన ప్రమాణములు-విఫలమైన అబద్ధపు ఉరుములు (6వ పుస్తకం)**

**7) 21వ శతాబ్ధపు ఆత్మల పంట X అవిశ్వాసము (7వ పుస్తకం)**

**8) ఎనిమిది గురుతులు-ఏడు ఉరుముల పరిచర్య X వంకర చేయువారు (8వ పుస్తకం)**

**9) ప్రశ్నలు మరియు జవాబులు ఏడు ఉరుములు, దైవత్వము మీద భిన్నమైన బోధనలు (9వ పుస్తకం)**

**10) కాపరులు, దొంగ కాపరులు, తోడేళ్లు, మేకలు మరియు గొర్రెలు-వీటిమీద ప్రశ్నలు**

మరియు జవాబులు (10వ పుస్తకం)

11) ఏడు ముద్రలకు సంబంధించిన తప్పుడు బోధనలు: ఏమిటి, ఎవరు, ఎందుకు & ఎప్పుడు? X నిజ ప్రత్యక్షత, ప్రశ్నలు & జవాబులు (11వ పుస్తకం)

12) ఏడు ఉరుముల మీద భిన్న బోధనలు Vs దేవుని యొక్క నిజ కార్యక్రమము (12వ పుస్తకం)

13) ఏడు ఉరుముల మీద ప్రశ్నలు & జవాబులు & మొ॥ -E.O.D.H. యొక్క సవాలు (13వ పుస్తకం)

14) ఎత్తబడే శక్తి కొరకు కడవరి పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు (14వ పుస్తకం)

15) వంద సంవత్సరాల పెంతుకోస్తు వాదం Vs నిజ పెంతుకోస్తు - పరిశుద్ధాత్మ యొక్క చివరి కుమ్మరింపు (15వ పుస్తకం)

16) వర్తమానములోనున్న పెంతుకోస్తు వాదం Vs యోహాషువా యొక్క తరం (16వ పుస్తకం)

17) కడవరి కుమ్మరింపు మరియు ఎత్తబాటు కొరకు కడవరి సిద్ధపాటు (17వ పుస్తకం)

18) ఏడు సంఘకాలముల గ్రంథములోనికి చొప్పించబడిన భిన్నమైన సిద్ధాంతములు-డా॥ లీవైల్ & కొసారక్ యొక్క భిన్న బోధనల వివరణ (18వ పుస్తకం)

19) స్వార్థము మరియు సాతాను యొక్క భ్రమలు-గర్వము, అధికవాంచ & దెయ్యపు వశీకరణ, (బేతేలు సంఘము & G.C.C యొక్క అనుభవాలు ) (19వ పుస్తకం).

20) ఏడు ఉరుములే ఏడుగురు మనుష్యులు-రిచార్డ్ గాన్ మరియు జూనియర్ జాక్సన్ యొక్క భిన్నమైన బోధనలు (E.O.D.H. BOOK LET-2007)

21) మలాకీ 4:5-6 వర్తమానము కొరకు మొట్టమొదటి హతసాక్షి (సహో॥ , పాస్టర్: రాబర్ట్ లీ లాంబర్ట్ గారి జీవిత చరిత్ర)

22) మరియు ఇతర అనేకమైన Booklets & కరపత్రాలు

✶ *These Books Are Printed, Published and distributed on free of cost by The Author,*

***Pastor: Dalton Bruce***
Bethel (The house of God)
Calcutta Road No.2, P.O.Box: 238.
**Freeport, Trinidad, West Indies.**
Fax: 18686360454/ Tel: +18686793281.
E-mail: mountainspring_@hotmail.com
website: www.bethelthehouseofgod.net

*****************************************************************************************************

✶ తెలుగులోనికి అనువదించి పంపిణీ చేయువారు:-

## -బ్రదర్: డి. జె. ఎబినేజర్

ప్రభువైన యేసుక్రీస్తు సంఘం. **పాతబొబ్బిలి** (PO),
**విజయనగరం ( జిల్లా)**, Pin: 535 573
Cell : 9848229505 / 9494238357